VISALAANDHRA Phone 5301 ఉదయం Regd No. H. 201

విశాలాంధ్ర

702858

సంపుటి 18 సంచిక 204] విజయవాడ 25—10—1968 శుక్రవారం [6 పేజీలు 12 పై.

ఫోన్ నెం 4134 5943

"విశాలాంధ్ర"
చందా వివరాలు
దినపత్రిక 12 పైసలు, ఆదివారం సంచిక 15 పైసలు

	ఏజంటుద్వారా		పోస్టుద్వారా
సంవత్సరానికి	రు. 44-00	....	రు. 58-00
6 నెలలకు	రు. 22-00	....	రు. 29-00
3 నెలలకు	రు. 11-25	....	రు. 14-50
నెలకు	రు. 3-75	....	రు. 5-00

రాష్ట్రవ్యాపితంగా ఎన్.జి.ఓ.ల దళాలవారీ నిరశన దీక్ష

రిట్రెంచిమెంటు, పగసాధింపు చర్యలకు అసమ్మతి: ధరల కంట్రోలుకు డిమాండ్

ఉద్యోగుల ఉద్యమంపట్ల వివిధ రాజకీయ పార్టీల, ట్రేడ్ యూనియన్ల సంఘీభావం

విజయవాడ, అక్టోబరు 24

రిట్రెంచిమెంటు, యూనియన్ కార్యకర్తల పట్ల పగసాధింపు వైఖరి, యూనియన్ నాయకుల బదిలీలకు అసమ్మతిగా రాష్ట్ర మంతటా నేడు యన్. జి. ఓ. నాయకులు, కార్యకర్తలు దళాలవారీ నిరాహార దీక్షలు ప్రారంభించారు.

హైద్రాబాద్, విజయవాడ, ఏలూరు, నెల్లూరు, కర్నూలు, గుంటూరు తదితర కేంద్రాల్లో నిరాహారదీక్షలు ప్రారంభం అయినట్లు విశాలాంధ్ర కార్యాలయానికి వార్తలందాయి. నిరాహారదీక్షల కార్యక్రమం 26 వ తేదీవరకు కొనసాగుతుంది.

నేటి ఉదయం యిక్కడ సబ్ కలెక్టరు కార్యాలయం ఎదుట దళాలవారీ నిరాహారదీక్ష ప్రత్యేకంగా నిర్మించిన శిబిరంలో ప్రారంభమైంది. నిరాహార దీక్షలో 12 మంది పాల్గొన్నారు.

ఈ దళానికి రాష్ట్ర ఎన్.జి.ఓ. అసోసియేషన్ ఉపాధ్యక్షులు శ్రీ బి. వి. కృష్ణారావు నాయకత్వం వహించారు. ఈ దళంలో జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు, కార్యదర్శులు శ్రీయుతులు పి. రామస్వామి. జి. వి. రమణయ్య ఉన్నారు.

ఈ నిరాహారదీక్ష దళంలో నూజివీడు నుంచి వచ్చిన తాలూకా ప్రతినిధులు కూడా ఉన్నారు.

నిరాహారదీక్ష కార్యక్రమానికి మాజీ శాసనమండలి సభ్యులు శ్రీ ఏ. శ్రీరామమూర్తి ప్రారంభోత్సవం చేశారు.

అనేకమంది ఉద్యోగుల సంఘాల నాయకులు, ట్రేడ్‌యూనియన్ నాయకులు నిరశన వ్రతులకు అభినందనలు తెలిపారు.

ఏలూరు

రాష్ట్ర వ్యాపిత నిరాహారదీక్ష కార్యక్రమం భాగంగా ఏలూరు జిల్లా కలెక్టరు కార్యాలయం ముందు ప్రత్యేకంగా నిర్మించబడిన నిరాహార శిబిరంలో 11 మంది యన్. జి. ఓలు ప్రథమ జట్టుగా ఈ రోజు నిరాహారదీక్ష ప్రారంభించారు. నిరాహార జట్టులో జిల్లా సంఘ కార్యదర్శితోబాటుగా సర్పాపురం కొవ్వూరు, తణుకునుండివచ్చిన ప్రతినిధులు తీసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించింది కేంద్ర ప్రభుత్వోద్యోగుల కాన్ ఫెడరేషన్ అధ్యక్షులు, అడ్వకేటు శ్రీ ఏ. రామతోగేశ్వరరావు ఆ సందర్భంలో శ్రీ జి. గోపాలశర్మ అధ్యక్షత వహించారు. శ్రీ కె. కొండయ్య. ఉపాధ్యాయ సంఘ ప్రతినిధి శ్రీ శాస్త్రి నిరాహార వ్రతులను ఉద్దేశించి మాట్లాడుతూ ఉద్యమం జయప్రదం కావాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు.

నిరాహార వ్రతులను ఉపాధ్యాయ సంఘ నాయకులు శ్రీ బి. వి. సుబ్బయ్య, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘ కార్యదర్శి శ్రీ కె. అప్పారావు తదితరులు పరామర్శించి ఉద్యమానికి తమ అండదండలు ప్రకటించారు.

కర్నూలు

నేటి ఉదయం యిక్కడ జిల్లాకలెక్టరు కార్యాలయం ఎదుట 10 మంది ఎన్. జి. ఓలు 24 గంటలపాటు నిరాహారదీక్షను ప్రారంభించారు. పట్టణానికి చెందినవారు 6 గురు ఆలూకాల నుంచి వచ్చినవారు 4 గురు నిరాహారదీక్ష ప్రారంభించారు.

నిరాహారదీక్ష శిబిరాన్ని శ్రీ నీలం రామచంద్రయ్య ప్రారంభించారు. జిల్లా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ వై. స్వామిరెడ్డి ప్రసంగిస్తూ ప్రభుత్వోద్యోగులు న్యాయమైన కోర్కెల సాధనకు జరిపే పోరాటానికి తమ పార్టీ అండదండలుంటాయని, పోరాటాలలో నిరాహారదీక్ష ఒక రూపం అన్నారు.

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి యిష్టం వచ్చినట్లు ఉద్యోగులు తయారుగాలేరని, డబ్బుతో నిమిత్తం ఉద్యోగుల కోర్కెలను అంగీకరించాలని అయన హెచ్చరించారు.

నెల్లూరు

నేటి ఉదయం యిక్కడ ఎన్. జి. ఓ. లు ప్రారంభించిన దళాలవారీ నిరాహారదీక్ష కార్యక్రమానికి శాసనసభలో నాయకులు శ్రీ నింగరాజు రామకృష్ణయ్య ప్రారంభోత్సవం చేశారు.

నేటి దళంలో రాష్ట్ర ఎన్. జి. ఓ. అసోసియేషన్ ఉపాధ్యక్షులు శ్రీ ఎ. ప్రకాశరావు. జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ కె. శ్రీహరి. జిల్లా అసోసియేషన్ కార్యదర్శి శ్రీ ఏ. నాగభూషణరావు, మరి 10 మంది ఎన్. జి. ఓ. నిరాహారదీక్షను ప్రారంభించారు.

ఎన్. జి. ఓ. ల స్వేచ్ఛాహక్కును ప్రదేశ్ ప్రభుత్వ విధానాలు సవాలు చేస్తున్నవని, పరిస్థితులు పోరాటానికి పురికొల్పుతున్నవని శ్రీ నింగరాజు రామకృష్ణయ్య ప్రసంగిస్తూ అన్నారు.

ఉద్యోగుల పోరాటానికి తమ అండదండలుంటాయని కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ పరుచూరి రామకోటయ్య, న్యాయవాది శ్రీ సుందరాచారి, కేంద్ర ఉద్యోగుల సంయుక్త కార్యాచరణ సమితి తరపున శ్రీ జయరామారావు, మార్క్సిస్టు ఉగ్రవాద నాయకులు శ్రీ యన్. వి. కృష్ణయ్య తెలిపారు.

ఈ సందర్భంగా జరిగిన సభకు జిల్లా ఎన్. జి. ఓ. అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ కె. శ్రీహరి అధ్యక్షత వహించారు.

నిరాహారదీక్ష ప్రారంభంలో జై జై నినాదాలిచ్చారు.

గుంటూరు

నేటి ఉదయం యిక్కడ జిల్లాకలెక్టరు కార్యాలయం ఎదుట జిల్లా ఎన్. జి. ఓ. అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీయుతులు డి. వెలుగొండయ్య. యన్. దక్షిణామూర్తి నాయకత్వాన 15 మంది ఎన్. జి. ఓ.లు నిరాహార దీక్షను ప్రారంభించారు.

నిరాహారదీక్ష ప్రారంభానికి ముందుగా

(మిగతా 2 వ పేజీలో)

విజయవాడలో ఎన్. జి. ఓ. ల నిరాహారదీక్ష

కేరళ కార్మిక పరిస్థితిపై ఫక్రుద్దీన్ అనుచిత ప్రకటన

రాష్ట్ర శాసనసభలో శ్రీథామస్ విమర్శ

తిరువనంతపురం, అక్టోబరు 24

కేరళలో కార్మిక పరిస్థితి గురించి కేంద్ర పరిశ్రమల అభివృద్ధిశాఖ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీఅహ్మద్ ఇటీవల జరిపిన రాష్ట్ర పర్యటనలో అన్న మాటల గురించి నేడు కేరళశాసన సభలో ప్రస్తావన వచ్చింది.

సభ్యుల ప్రశ్నలకు రాష్ట్ర పరిశ్రమల మంత్రి శ్రీ టి. వి. థామస్ జవాబుచెప్తూ, కేంద్రమంత్రి ప్రకటనలో పేర్కొన్న అంశాలు యథార్థంకావని అన్నాడు.

అనాలోచిత ప్రకటన చేసిన కేంద్ర మంత్రిపై కోర్టు ద్వారా చర్య తీసికోవాలన్న మార్క్సిస్టు సభ్యుని సూచనను శ్రీ థామస్ తిరస్కరించాడు.

రాష్ట్రంలో కార్మిక పరిస్థితిని గురించి కేంద్ర మంత్రి తన అభిప్రాయాలను తాను వ్యక్తంచేశాడు. మా అభిప్రాయాలను మేము వ్యక్తం చేశాం అని అన్నాడు.

కేంద్ర మంత్రి చేసిన ప్రకటన రాష్ట్ర ప్రయోజనాలకు హానికరమని శ్రీ థామస్ విమర్శించాడు.

చాలా రాష్ట్రాలలోకంటే కేరళలో కార్మిక పరిస్థితి మెరుగ్గా వుంది అని శ్రీ థామస్ స్పష్టం చేశాడు.

కేంద్ర మంత్రి ప్రకటన తర్వాత రాష్ట్రేతర సంస్థలు కొన్ని కేరళలో పరిశ్రమలు స్థాపించడానికి సంసిద్ధతను తెలిపాయని అన్నాడు.

కాలికట్ సమీపంలోని రేయాన్ ఫ్యాక్టరీకి ముడిసరుకు లభ్యంగాక యిబ్బందులు ఎదుర్కొంటున్నదని చెప్పాడు.

చక్కెర ధరలపై టారిఫ్ కమిషన్ విచారణ

బొంబాయి, అక్టోబరు 24

చక్కెర పరిశ్రమలో ధరవరల విషయాన్ని గూర్చి టారిఫ్ కమిషన్ బహిరంగ విచారణ అక్టోబరు 31 న బొంబాయిలో జరుగుతుంది.

అంజిరెడ్డి మరణంకేసు ముద్దాయిలకు 7 ఏళ్ళ కఠినశిక్షలు

విజయవాడ, అక్టోబరు 24

దొంతారెడ్డి అంజిరెడ్డి మరణ కేసులో ముద్దాయిలు చేరా అబురారెడ్డి, బందారు పెండరేశ్వరరెడ్డి, అబ్దుల్ సత్తార్ అనే వారికి 7 సంవత్సరాల చొప్పున కఠినశిక్షలు విధిస్తూ. మిగిలిన అయిదుగురిపై నా కేసును తొలగిస్తూ గుంటూరు న్యాయస్థానం తీర్పు నిచ్చింది.

గుంటూరుజిల్లా జాడేపల్లిగ్రామ వాస్తవ్యులైన దొంతారెడ్డి అంజిరెడ్డిని మే 23 న నిందితులు బలంగాకొట్టారు. 25 న శ్రీ అంజిరెడ్డి గుంటూరు జనరల్ ఆసుపత్రిలో మరణించారు. శిక్షలు పడినవారు ముగ్గురూ మార్క్సిస్టుపార్టీకి చెందినవారు. వారిలో మేకా అమరారెడ్డి జాడేపల్లిగ్రామ సర్పంచ్.

భారత్-స్విస్ చర్చలు

న్యూఢిల్లీ, అక్టోబరు 24

భారత్ స్విట్జర్లాండ్ దేశాల మధ్య అదనంగా విమాన సర్వీసులను ఏర్పాటుచేసిన విషయమై రెండు దేశాల మధ్య నేడు సంభాషణలు ప్రారంభమైనాయి. భారత ప్రతినిధివర్గానికి పౌర విమానశాఖ కార్యదర్శి శ్రీ దత్. స్విస్ ప్రతినిధివర్గానికి ప్రభుత్వ ఫెడరల్ ఎయిర్ ఆఫీసు డైరెక్టర్ గిల్డి పేన్‌లు నాయకత్వం వహిస్తున్నారు.

కేరళలో బియ్యం రేషన్ పెంపు

తిరువనంతపురం, అక్టోబరు 24

కేరళలో ఆహారధాన్యాల నిలువల కొరత మూలంగా తగ్గించిన బియ్యం రేషన్‌కోటాను రోజూకు పెద్దవారికి 120 గ్రాములకు పెంచుతూ కేరళ ప్రభుత్వం నిర్ణయించింది.

లోగడ 180 గ్రాములనుండి సెప్టెంబరు 23 న 80 గ్రాములకు తగ్గించిన విషయం పాఠకులకు తెలిసిందే.

పంజాబ్ నుంచి లోక్ సభకు కృష్ణమీనన్ పోటీ

న్యూఢిల్లీ, అక్టోబరు 24

పంజాబ్ రాష్ట్రంలోని హోషియార్‌పూర్ లోక్‌సభ నియోజక వర్గానికి జరిగే ఉప ఎన్నికలో భారత రక్షణశాఖ మాజీ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ పోటీ చేసే అవకాశాలున్నాయి. ఇండిపెండెంట్ అభ్యర్థిగా ఆయన పోటీచేయవచ్చు.

ఈ విషయమై అయన పలు పార్టీలతో సంప్రదింపులు జరిపారు. ఇటీవల శ్రీజ్యోతి దాస్‌తో మీనన్ చూట్లాడాడు. రాష్ట్ర మార్క్సిస్టు పార్టీ నాయకులతో వచ్చించి తమపార్టీ తరపున నిర్ణయం చేస్తుందని జ్యోతిదాస్ అన్నాడు.

జనసంఘ్, స్వతంత్ర పార్టీలకు మిగిలిన ప్రతిపక్ష పార్టీలకన్న మీనన్ అభ్యర్థిత్వాన్ని బలపర్చే సూచన లున్నాయి.

నేపాల్‌రాజు సందేశం

బహుపదినం సందర్భంగా

ఖాట్మండు, అక్టోబరు 24

ప్రపంచం నేడెదుర్కొంటున్న సమస్యలన్నీ కూడా దానా అర్థవ్యాప్త పరస్పర సహకారం, అవగాహన, ప్రేమ, సౌభ్రాతృత్వ విధానాలతో పరిష్కరించబడతాయన్న ఆశాభావాన్ని బహుపద 23 వ వార్షికోత్సవం సందర్భంగా రేడియో ప్రసంగంచేస్తూ నేపాల్ రాజు మహేంద్ర వ్యక్తీకరించాడు.

రక్షణ ప్రతినిధివర్గం మాస్కో పయనం

—శ్రీ స్వరణ్‌సింగ్ నాయకత్వాన

న్యూఢిల్లీ, అక్టోబరు 24

భారత రక్షణమంత్రి శ్రీ స్వరణ్ సింగ్ సోవియట్ యూనియన్‌లో ఏడు రోజులపాటు పర్యటించేందుకు గాను నేటి ఉదయం మాస్కోకు బయల్దేరారు.

శ్రీ స్వరణ్‌సింగ్‌వెంట రెసిడెంట్ జనరల్ జి. జి. జెవూర్, ఎయిర్ మార్షల్ రాజారాం, రక్షణశాఖ అడిషనల్ సెక్రటరీ డి. ఆర్. కాప్రీ, సహాయ కార్యదర్శి కాకర్‌లు కూడ మాస్కో వెళ్ళారు.

రక్షణమంత్రి నాయకత్వాన మాస్కోకు బయల్దేరిన బృందానికి విమానాశ్రయంలో భారత సర్వసైన్యాధిపతి కుమారమంగళం, విమానదళాధిపతి అర్జున్‌సింగ్, సోవియట్ దౌత్య కార్యాలయానికి చెందిన ఉన్నతోద్యోగులు వీడ్కోలు చెప్పారు.

సోవియట్ యూనియన్‌లో ఉండే వారంరోజుల్లోనూ భారత రక్షణ మంత్రి, బృందంలోని యితర సభ్యులూ సోవియట్ యూనియన్‌లోని రక్షణ సంస్థలను సందర్శిస్తారు. భారత రక్షణావసరాలను గురించి చర్చలు జరుపుతారు.

భారత రక్షణ మంత్రి సోవియట్ ప్రధాని కొసిగిన్‌ను కలుసుకుని చర్చలు జరుపుతారని తెలుస్తోంది.

ఈ సంవత్సరారంభంలో భారత రక్షణ మంత్రికి సోవియట్ యూనియనులో సర్వత నకై ఆహ్వానం వచ్చింది. పాకిస్తానుపై సోవియట్ యూనియన్ కీలక అయుధాలను సప్లయ్ చెయ్యబోతోందన్న వార్తలు వచ్చాక యీ ఆహ్వానాన్ని సోవియట్ యూనియన్ పునరుద్ధరించింది.

కేరళ మంత్రి కురుక్కళ్ మృతి

మంజేరి, అక్టోబరు 24

కేరళ పంచాయితీ పశ్యశాఖల మంత్రి శ్రీ ఎం. పి. ఎం. అహమ్మద్ కురుక్కళ్ నేడిక్కడ తన నివాసగృహంలో మరణించారు. అయన లివర్‌వ్యాధితో బాధపడుతున్నారు. అయన వదమస్సు 48 సంవత్సరాలు మృతి తండ్రి, భార్య, నలుగురు కుమారులు, ముగ్గురు కుమార్తెలుఉన్నారు.

అయన మరణించే సమయంలో అయన వద్ద వివిధపక్షాల నాయకులు ఉన్నారు. మధ్యాహ్నం 2-30లకు అయన మరణించారు. మొదట కాలికట్‌లో అయనను వైద్యశాలకు అస్పత్రిలో చేర్చారు. అనంతరం ఆరోగ్యం మెరుగుపడి అయన తిరిగి తన శాఖా కార్యకలాపాలు నిర్వహించారు. అయితే గత ఆదివారంనుండి అయన అస్వస్థకరస్థితిలో పడిపోయారు. మంగళవారంనాడు అయన పరిస్థితి చాలా ఆందోళనకరమని స్పెషలిస్టులు చెప్పారు. వారు చెప్పిన 72 గంటల మేరకు కూడా అయన బ్రతకలేదు.

రాష్ట్ర ఎక్సైజ్‌కు రు. 4 కోట్ల అదాయం

హైదరాబాద్, అక్టోబరు 24

ఆంధ్రప్రదేశ్‌లో ఎక్సైజ్ ఆదాయం గత రెండేళ్ళలోను రు.4 కోట్లకు పెరిగిందని మద్యపాన నిషేధం ఎక్సైజ్ శాఖల మంత్రి శ్రీ దెనిగళ్ళ సత్యనారాయణ నేడిక్కడ చెప్పారు.

తెలంగాణాలో కల్లు అమ్మకాలు, ఆంధ్ర ప్రాంతంలో తినికల్లు అమ్మకాల మూలంగా ఈ అదనపు ఆదాయం లభిస్తున్నదని అయన అన్నాడు. అయితే తాగేవారిసంఖ్య పెరగడం వల్ల ఈ అదనపు ఆదాయం రావటం లేదనీ, చెడ్డపన్ను, వేలంపాటలు అదనంగా చేయటంవల్ల వచ్చిందని అయన అన్నాడు.

హైదరాబాద్, రాజారెడ్డిలో దున్నతెండు ప్రభుత్వ సారా ఫ్యాక్టరీలను దోచుకోవడానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నదని మంత్రి చెప్పారు. అ పరిశీలిస్తున్నదని మంత్రి చెప్పారు. అ ఫ్యాక్టరీలోను స్వయంగా ఒక సారాఫ్యాక్టరీని నిర్వహిస్తున్నారనికూడా అయన చెప్పాడు.

ధర్మసాగర్ ఘటనలపై 'ఆంధ్రప్రభ' తప్పుడు వార్తలు

వరంగల్ జిల్లా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి ఖండన

(విశాలాంధ్ర విలేకరి)

వరంగల్, అక్టోబరు 24

వరంగల్ జిల్లాధర్మసాగర్ గ్రామంలో ఇటీవల జరిగిన ఘటనలపై ఆంధ్రప్రభ ప్రచురించిన తప్పుడు వార్తలను ఖండిస్తూ జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ కొండపల్లి గోపాలరావు ఈ విధంగా తెలియచేస్తున్నారు.

"పోలీసులు గ్రామంలో కొంతమందిపై కేసులు పెట్టారు, వారంతా కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు. "కమ్యూనిస్టు నాయకుణ్ణని చెప్పుకుంటున్న తోకల రాజిరెడ్డి" అని ఒక వాక్యం ఉపయోగించబడింది. శ్రీ తోకల రాజిరెడ్డి వరంగల్ జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సభ్యుడు. "వాళ్ళు, హత్యా ప్రయత్నాలు మున్నగునేరాలు పై కార్యకర్తలపై పోలీసులు లేనిపోనినేరాలుఆపాదించారు. శ్రీ తోకల రాజిరెడ్డి వరంగల్‌లో వున్నారని తెలిసిన విషయంహూడా పూర్తిగా అబద్ధం. శ్రీ రాజిరెడ్డి ధర్మసాగర్‌లోనే వున్నారు.

29 వసూలను బండెలబాడిలో శ్రీ బండా వెంకట్రామారెడ్డి తోలాడు. సర్పంచ్‌గా తన విధి నిర్వహణను శ్రీ గుర్రపు వీరయ్య పాటించారు. అది ఏ సర్పంచ్ అయినా తప్పించుకోలేనిది.

పోలీసులు కేసుకు అనుకూలంగా వాస్తవాలను అవాస్తవంగా చిత్రీకరించటం జరిగింది.

కాబట్టి ఈ వాస్తవాలే తీసుకుని ఆంధ్రప్రభలో ధర్మసాగర్‌గురించి ప్రచురించిన వార్తలు పూర్తిగా అవాస్తవంఅని నమ్మవలసి వస్తుందని శ్రీ కొండపల్లిగోపాలరావు తన ప్రకటనలో తెలిపారు.

జెక్‌కు 16 లక్షల టన్నుల సోవియట్ ఆహారధాన్యాలు

ఉభయ దేశాల మధ్య ఒప్పందంపై సంతకాలు

ప్రాగ్, అక్టోబరు 24

జెకొస్లొవేకియాకు 16 లక్షల టన్నుల ఆహారధాన్యాలను సరఫరా చేయటానికి సోవియట్ యూనియన్ సమ్మతించింది. ఈ మేరకు ఉభయ దేశాలమధ్య కుదిరిన ఒప్పందంమీద సంతకాలు పూర్తయినాయి.

ఇందులో 4 లక్షల టన్నులు డిసెంబరు నెలాఖరులోగా సోవియట్ సప్లయి చేస్తుందని జెక్ వార్తా సంస్థ పేటికా వెల్లడించింది.

సెప్టెంబరులో జెక్ ప్రధాని సెర్నిక్ మాస్కో వెళ్ళినప్పుడు ఈ విషయమై చర్చలు జరిగాయి.

ఆంధ్రప్రదేశ్ రైతుసంఘ అధ్యక్షత్వాన
రైతు నాయకులు శ్రీ వై. వి. కృష్ణారావు
(యం. ఎల్. సి.) సంపాదకత్వాన
"రైతులోకం"
1969 జనవరి 1 న వెలువడుతుంది
— రైతాంగ సమస్యలను అన్ని దృక్కోణాల నుంచి "రైతులోకం" పరిశీలిస్తుంది.
ప్రభుత్వ వ్యవసాయ విధానాలలోని లోపాలను నిష్కర్షగా విమర్శిస్తుంది.
అధికోత్పత్తి, ధరలు, మార్కెటింగు, రైతాంగ దుర్గ్రస్తత, పరపతి మొదలగు సమస్యలపైన, రైతాంగ ఆర్థిక, సాంఘిక పరిస్థితులపైన ప్రత్యేక వ్యాసాలతో, రైతు ఉద్యమ వార్తలతో "రైతులోకం" ప్రతినెలా 1 వ తేదీకి వెలువడుతుంది.
సంవత్సర చందా నాలుగు రూపాయలు, విడిప్రతి 30 పైసలు
చందాలు "ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం"
హిమాయత్‌నగర్, హైదరాబాదు-29 కి పంపాలి.
ఇట్లు
ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం

విజయవాడ — శ్రీ సరస్వతీలో
28-10-68 వరకు ప్రతిరోజూ 5 ఆటలు
ఉదయం 8; మధ్యాహ్నం 2; సాయంత్రం 6; రాత్రి 10; అర్ధరాత్రి 1-30 లకు
నేడే ప్రారంభం
రాజమండ్రి — అప్సర : గుడివాడ — శ్రీ వేంకటేశ్వర



కేరళపై కేంద్రం చర్చలు

ప్రస్తుతానికి ఎటువంటి చర్యలు తీసుకోరాదని ఢిల్లీ పాలకుల నిర్ణయం

న్యూఢిల్లీ, అక్టోబరు 23

కేంద్ర ఉద్యోగుల సమ్మె సందర్భంగా జారీ చేసిన ఆర్డినెన్సును అమలు పర్చడంలో తీసుకున్న వైఖరికి కేరళ ప్రభుత్వంపై తక్షణ చర్య తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వం తలంచనుంటేలేని నే డిక్కడ విశ్వసనీయంగా తెలుస్తున్నది.

కేరళ ప్రభుత్వం. కేంద్ర ప్రభుత్వం మధ్య వివాదాన్ని త్వరితరం చేయాలని హోం మంత్రి శ్రీ వై. బి. చవన్ పూనిన దం లేదని తెలుస్తున్నది.

చవన్, నంబూద్రిపాద్‌ల మధ్య జరుగు తున్న ఉత్తర ప్రత్యుత్తరాలను శ్రీ చవన్ కోరిక పై రహస్యంగా ఉంచుతున్నారు.

శ్రీ చవన్ లేఖపై, శ్రీ నంబూద్రిపాద్ చేసిన విమర్శను గత సమావేశంలో శ్రీ నంబూద్రిపాద్‌లో శ్రీ చవన్ ప్రస్తావించారు. ఆ సమావేశంలో పార్టీల మధ్య చర్చలు చాల సుహృద్భావంగా సాగాయని తెలుస్తున్నది.

నేడు మార్క్సిస్టు నాయకత్వాన జరిగిన కేరళ బంద్‌పై వ్యాఖ్యానించడానికి నిరాకరిస్తూనే, రాష్ట్రంలోని పరిణామాలను కేంద్రం గమనిస్తూ ఉన్నదని ఆ వర్గాలు తెలిపాయి.

మార్క్సిస్టుపార్టీ సాగిస్తున్న కార్యకలాపాలను రాజకీయ స్థాయిలోనే ఎదుర్కోవాలని, తీవ్రమైన చర్య తీసుకోవాలని కేంద్రం పై వత్తిడి చేయవలదని కేరళ కాంగ్రెసు నాయకులకు కాంగ్రెసుపార్టీ అధిష్టానవర్గం సలహా యిచ్చింది.

కేరళలో కేంద్ర వ్యతిరేక ఆందోళన సందర్భంగా ఉత్పన్నమైన పరిస్థితిని గురించి కేంద్ర ప్రభుత్వం నేడు జాగ్రత్తగా పరిశీలించింది.

శ్రీ నంబూద్రిపాద్ ప్రభుత్వం కవ్వింపు ధోరణిని అనుసరిస్తే కేంద్రం ప్రేక్షకుని మాదిరిగా ఉండబోదని విశ్వసనీయవర్గాలు తెలిపాయి.

కేంద్ర మంత్రివర్గం అంతర్గత వ్యవహారాల కమిటీ గతవారంలో సమావేశమై కేరళలోని పరిస్థితిని సమీక్షించింది.



ఎంతకాలం సాగినా బ్రతుకు బాధామయమే గనుక, నాలుగో ప్రణాళికను జీవకారుణ్య దృష్ట్యావంపివేయటం మంచిది.

— కాంగ్రెసు కార్యవర్గం నిర్ణయం.

—byagreement with Sankar's Weekly.

యన్. జి. ఓ. నిరసన దీక్షలు

(1 వ పేజి తరువాయి)

నిరాహారదీక్ష వరుసు, ఇతర ఎన్.జి.వో.లు ఎన్.జి.ఓ. హోంనుండి బయలుదేరి నినాదాలిచ్చుకుంటూ ఊరేగింపుగా శిబిరం వద్దకు చేరుకున్నారు.

ఉద్యోగులు న్యాయసమ్మతమైన కోర్కెల సాధనకు సాగిస్తున్న పోరాటానికి తన అందదండ లుంటాయని ప్రముఖ న్యాయవాది శ్రీ నడింపల్లి నరసింహారావు నిరసన వ్రతులను ఆశీర్వదించారు.

దీక్ష ప్రారంభంలో శ్రీ వెలుగొండయ్య డీమాండ్లను వివరించారు.

జిల్లా కార్యదర్శి శ్రీ డి. సంజీవరావు సభికులకు అధినందనలు తెలియజేశారు.

26 వ తేదీన 25 మంది, 26 వ తేదీన 40 మంది నిరాహారదీక్ష చేస్తారని తెలియ వచ్చింది.

హైదరాబాదు

3 రోజులపాటు దశల వారీగా జరిగే ఎన్.జి.వోల నిరాహారదీక్ష కార్యక్రమంలో మొదటి దశం నేటి ఉదయం ప్రదేశ్ ఎన్.జి.ఓ. అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ ఎ. శ్రీరాములు నాయకత్వాన ప్రారంభమైంది. రాష్ట్ర ప్రభుత్వ సచివాలయం ఎదుట ప్రత్యేకంగా నిర్మించిన షామ్యానాలో దీక్ష ప్రారంభమైంది.

యూనియన్ నాయకుల బదిలీల ఉత్తర్వులను ఉపసంహరించాలని, పూర్తి వేతనంగును పునరుద్ధరించాలని, బస్సుఛార్జీలను తగ్గించాలని ఈ కార్యక్రమాన్ని ఎన్. జి. ఓ. లు తలపెట్టారు.

శాసనసభ్యులు శ్రీ సి. వి. కె. రావు నిరాహారదీక్ష కార్యక్రమానికి ప్రారంభోత్సవం చేశారు.

శ్రీరాములు హెచ్చరిక

ఉద్యోగులపట్ల పరిపాలన యంత్రాంగం అనుసరిస్తున్న నిరంకుశ ప్రవర్తనను ఉద్యోగులు తమ ఐక్య శక్తులద్వారా ఎదుర్కొంటారని శ్రీ ఎ. శ్రీరాములు ఈ సందర్భంగా ప్రసంగిస్తూ హెచ్చరిక చేశారు.

ట్రేడ్ యూనియన్, ప్రజాస్వామిక హక్కులను అణచివేయడానికి ప్రభుత్వ విధానాలను తుడిచిపెడతారని అన్నారు.

శ్రీ సి. వి. కె. రావు మాట్లాడుతూ ప్రజా ఆందోళనలను, ప్రజాస్వామిక హక్కులను ఉద్యోగులు బలపరచాలని, ఉద్యోగుల ఆందోళనను ప్రజాస్వామిక శక్తులు, రాజకీయపార్టీలు బలపరుస్తాయని అన్నారు.

ఎన్. జి. ఓ.ల న్యాయసమ్మతమైన పోరాటానికి తమపార్టీ పూర్తి తోడ్పాటు ఉంటుందని నగర కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ కె. యల్ మహేంద్ర ప్రసంగిస్తూ అన్నారు.

ఎన్. జి. ఓ. అసోసియేషన్‌కు పారిశ్రామిక సంస్థలలోని కార్మికవర్గం హృదయపూర్వక సంఘీభావాన్ని అందజేస్తూ నగర ట్రేడ్ యూనియన్ కౌన్సిలు కార్యదర్శి శ్రీ అమ్‌లోక్‌రాం ప్రసంగించారు.

శాసన మండలి సభ్యులు శ్రీయుతులు వి. రామారావు, వి. సి. రాఘవాచారి ప్రసంగించారు.

శాసన సభ్యులు శ్రీ ఆర్. మహానంద, ఎయిడెడ్ టీచర్సు గిల్డు నాయకులు శ్రీ కె.వి. అయ్యర్ నిరశనవ్రతులను ఆశీర్వదించారు.

నేటి మధ్యాహ్నం విరామం సమయంలో వందలాది ఉద్యోగులు నిరాహారదీక్ష శిబిరం వద్దకు వచ్చి యూనియన్ నాయకులకు పూలదండలు వేశారు.

జెక్ కమ్యూనిస్టు నాయకులపై వదంతులు

హుసాక్ ఖండన

వియన్నా, అక్టోబరు 23

జెక్ కమ్యూనిస్టు నాయకులు డూబ్‌చెక్, సెర్నిక్, జోసెఫ్, స్మర్‌కోవస్కీలు రాజీనామాలు యివ్వాలని సోవియట్ నాయకులు డిమాండ్ చేశారన్న వదంతులను స్లోవాక్ కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి గుస్తావ్ హుసాక్ నేడుఖండించారు. మాస్కోచర్చల్లో యీవిషయం రానేలేదని అన్నారు.

స్లోవాక్ యూత్ డైలీ "స్మిజా" పత్రికకు యిచ్చిన ఇంటర్వ్యూలోయీవిషయంచెప్పారు.

4½ లక్షల టన్నుల ధాన్యం సేకరణ

బెంగాల్ ప్రభుత్వ నిర్ణయం

కలకత్తా, అక్టోబరు 23

పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ ఆహార సేకరణ లక్ష్యాన్ని, బియ్యంరూపంలో 4.5 లక్షలటన్నులకు నిర్ణయం జరిగింది.

రాష్ట్ర గవర్నర్ శ్రీ ధర్మవీర అధ్యక్షతన జరిగిన జిల్లామేజిస్ట్రేట్‌ల సమావేశంలో యీ నిర్ణయం జరిగింది.

ఉత్తరజిల్లాల నుండి కుడుమే జిస్ట్రేట్‌లు తమ జిల్లాల్లో సహాయ కార్యక్రమాల పునరుద్ధరణ కారణంగా యీ సమావేశానికి హాజరు కాలేకపోయారు.

గత సంవత్సరం సేకరణకన్నా, ఉత్పత్తి దాదాపు నుండి, బియ్యం మిల్లులనుండి, హోల్‌సేల్ వ్యాపారుల నుండి ఎక్కువ సేకరణ చేసేందుకు ప్రభుత్వం ప్రతిపాదించిందని ఒక అధికార ప్రతినిధి పత్రికల వారికి చెప్పారు.

పూర్ వ్యాపక జిల్లాల నుండి ఎలాంటి సేకరణను ప్రభుత్వం తలపెట్టలేదని ఆయన అన్నారు.

కేంద్రప్రభుత్వ కార్మికసంస్థల సమిష్టి పోరాటం

జోషి ప్రకటన

జలంధర్ అక్టోబర్ 23

సెప్టెంబర్ 19 సమ్మెలో పాల్గొన్న శాశ్వత కేంద్రప్రభుత్వ ఉద్యోగుల సర్వీసులకు అంతరాయం కలిగించాలన్న కేంద్రప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా సంయుక్తంగా పోరాడాలని కేంద్రప్రభుత్వ కార్మిక యూనియన్ సంస్థలు నిర్ణయించాయని అఖిల భారత సంయుక్త కార్యాచరణ సమితి అధ్యక్షులు శ్రీ యస్. యం. జోషి నేడిక్కడన్నారు.

పఠాన్‌కోటలో సెప్టెంబరు 19 న జరిగిన కాల్పుల సంఘటనపై ప్రత్యక్ష పరిశీలనచేయడానికి వెడుతూ ఆయన పత్రికల వారితో ప్రసంగిస్తూ చెప్పారు.

ఇంద్రప్రస్థ ఎస్టేట్ ఢిల్లీలో జరిగిన పోలీసు కాల్పులకు గురైన వారి కుటుంబాలకు ఒక రోజు వేతనం యివ్వాలని కేంద్ర కార్మిక యూనియన్ సంస్థలు నిర్ణయించాయని అన్నారు. నవంబరు 11 న పార్లమెంటు ముందు ప్రదర్శనలు జరుపాలని నిర్ణయించాయని అన్నారు.

రెండు ఇజ్రాయిల్ విమానాల కూల్చివేత: ఈజిప్టు చే మరొకటి ధ్వంసం

కైరో, అక్టోబరు 23

ఈజిప్టు సైనికులు రెండు ఇజ్రాయిల్ విమానాలను నేడు కూల్చివేశారు. మరో విమానాన్ని ధ్వంసంచేశారు. ఇస్మాయిలియాలో యీ విమానాలను కూల్చివేశారని ఈజిప్టు సైనికాధికారులు తెలియచేశారు.

నేటి మధ్యాహ్నం 2 గంటలకు సూయజ్ కాలువ పైకి నాలుగు ఇజ్రాయిల్ విమానాలు ఎగిరాయనీ ఫలితంగా ఈజిప్టు విమానాలు వాటిని యెదుర్కొని సురక్షితంగా తిరిగి స్థావరాలకు తిరిగి వచ్చాయని తెలిపారు.

కూల్చివేయబడిన రెండువిమానాల పైలెట్లు పారాచూట్లద్వారా సూయజ్ కాలువ తూర్పు తీరంలో దిగారని తెలియ చేశారు.

ఒక ఇజ్రాయిల్ విమానం ఇస్మాయిలియాలో పేలిపోయిందని తెలిపారు.

ఇజ్రాయిల్ బుకాయింపు

ఇదిలా వుండగా టెల్‌అవీవ్‌లో ఒక సైనిక ప్రతినిధి వ్రకుంగిస్తూ తమ జెట్‌విమానాలు యీ రోజు మధ్యాహ్నం ఇస్మాయిలియా ప్రాంతంలో శిక్షణయాత్రపై ఇజ్రాయిల్ ఆధీనంలోవున్న గగనసీమను అతిక్రమించాయని ఆరోపించారు.

ఇజ్వెస్తియా ప్రశంస

మాస్కో, అక్టోబరు 23

అపోలో-7 లో అంతరిక్షయానాన్ని జయప్రదంగా జరిపి భూమికి తిరిగి వచ్చిన అమెరికా వ్యోమగాములను సోవియట్ ప్రభుత్వ పత్రిక నేడు ప్రశంసించింది.

మానవునిపై అంతరిక్ష యాత్రవలన వచ్చే దుష్ఫలితాలకు ప్రాధాన్యతను తగ్గించి నిరూపిస్తున్నదని ఇజ్వెస్తియా తెలియజేసింది.

కెనడాలో శ్రీసంజీవరెడ్డి పర్యటన

అట్టావా, అక్టోబరు 23

కెనడా కామన్సు సభ స్పీకరు అతిథిగా 6 రోజులపాటు కెనడాలో పర్యటన జరుపుతున్న భారత లోక్ సభ స్పీకరు శ్రీ నీలం సంజీవరెడ్డి నేడు కెనడా పార్లమెంటును సందర్శించారు. కెనడా స్పీకరు ఆయనకు విందుచేశారు.

కెనడా ప్రధానిని, గవర్నరు జనరల్‌ను, ఇతర ప్రభుత్వ నాయకులను శ్రీ సంజీవరెడ్డి కలుసుకున్నారు.

మాంట్రియల్ పర్యటన అనంతరం ఆయన అట్టావాకు రేపు తిరిగి వస్తారు. శుక్రవారంనాడు కెనడా పర్యటన ముగించుకొని బాల్టిమోర్‌కు వస్తారు. అక్కడ కామన్వెల్తు పార్లమెంటు సభ్యుల సమావేశంలో పాల్గొంటారు.

4½ లక్షల టన్నుల ధాన్యం సేకరణ

బెంగాల్ ప్రభుత్వ నిర్ణయం

కలకత్తా, అక్టోబరు 23

పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ ఆహార సేకరణ లక్ష్యాన్ని, బియ్యంరూపంలో 4.5 లక్షలటన్నులకు నిర్ణయం జరిగింది.

రాష్ట్ర గవర్నర్ శ్రీ ధర్మవీర అధ్యక్షతన జరిగిన జిల్లామేజిస్ట్రేట్‌ల సమావేశంలో యీ నిర్ణయం జరిగింది.

ఉత్తరజిల్లాల నుండి కుడుమే జిస్ట్రేట్‌లు తమ జిల్లాల్లో సహాయ కార్యక్రమాల పునరుద్ధరణ కారణంగా యీ సమావేశానికి హాజరు కాలేకపోయారు.

గత సంవత్సరం సేకరణకన్నా, ఉత్పత్తి దాదాపు నుండి, బియ్యం మిల్లులనుండి, హోల్‌సేల్ వ్యాపారుల నుండి ఎక్కువ సేకరణ చేసేందుకు ప్రభుత్వం ప్రతిపాదించిందని ఒక అధికార ప్రతినిధి పత్రికల వారికి చెప్పారు.

పూర్ వ్యాపక జిల్లాల నుండి ఎలాంటి సేకరణను ప్రభుత్వం తలపెట్టలేదని ఆయన అన్నారు.

వరంగల్‌లో ఆజాద్ హింద్ ప్రభుత్వ రజతోత్సవం

వరంగల్, అక్టోబరు 22

జిల్లా జనసంబంధకాళు, వరంగల్‌లోని గోవిందరాజులగుట్ట సుభాస్ యువజన అసోసియేషన్ ఆధ్వర్యాన నేడు ఇక్కడ ఆజాద్ హింద్ ప్రభుత్వ రజితోత్సవాలు జరిగాయి.

సభకు ఏట్టగ మున్సిపాలిటీ అధ్యక్షులు శ్రీ పి. ఉమారెడ్డి అధ్యక్షత వహించారు.

ఉత్సవాలను ప్రారంభిస్తున్నట్టు జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ సి. ధర్మారెడ్డి ప్రకటించారు.

సభలో ఇంకా శ్రీయుతులు భూపతి కృష్ణమూర్తి, బందెల్లి నర్సయ్య, చంద్రమౌళి పంతులు, వెలగందుల వైకుంఠం, ఎన్. మురళి, నేతాజీ సుభాస్ నిర్వహించిన వివిధ పట్టాలనువివరిస్తూసంపూర్ణస్వాతంత్ర్య సాధనకు సమస్యలను బట్టగా పరిష్కరించు కోవాలని విజ్ఞప్తి చేశారు.

నవంబరు 1 నుండి 'పేక్లినిక్'లు ప్రారంభం

ప్రభుత్వడాక్టర్ల ప్రైవేటు ప్రాక్టీసుపై నిషేధం అమలులో భాగంగా

హైదరాబాదు, అక్టోబరు 24

వైద్యకళాశాల అస్పత్రులలో పనిచేసే బోధనాస్పెషలిస్టులైనడాక్టర్లునవంబరు ఒకటవ తేదీనుండిప్రస్తుతంఉన్నఉదయపుసర్వీసులలో దాటు సాయంత్రాలలో కూడా బిటో పేషెంట్ సర్వీసులకు హాజరవాల్సి ఉంటుందని వైద్య సర్వీసుల డైరెక్టర్ శ్రీ బి. భూషణరావు నేడిక్కడ పత్రికాగోష్ఠిలో చెప్పారు.

నవంబరు 1 నుండి ప్రభుత్వ డాక్టర్ల ప్రైవేటు ప్రాక్టీసుల నిషేధం అమలు పరిచే విధానాన్ని గూర్చి ఆయన పత్రికల వారికి వివరిస్తూ పై విధంగా చెప్పారు.

డాక్టర్లలో హెచ్చుమంది ఈ విషయంలో హర్షాన్ని వ్యక్తపరిచారని కొద్దిమంది పాత కాలపు ఉద్దేశాలున్న డాక్టర్లు మాత్రంఇందుకు విచారాన్ని వెలిబుచ్చారనీ ఆయన అన్నారు. ప్రైవేటు ప్రాక్టీసును నిషేధించాలన్న ప్రతిపాదన చాలాకాలంగా ఉన్నదేనని ఇందులో కొత్తేమీ లేదనీ ఆయన అన్నారు.

ఇంతకుపూర్వమైనా డాక్టర్లకు ప్రైవేటుగా కన్సల్టేషన్‌మాత్రం అనుమతించబడింది తప్ప అదైనా ప్రాక్టీసు విషయమై అనుమతి లేదని ఆయన అన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రులలో పనిచేస్తున్న డాక్టర్లు రోజూ మామూలుగా డిస్పెన్సరీలను నడుపుతూండటం, కన్సల్టేషన్ సౌకర్యాలను వాడుదుర్వినియోగపరుస్తున్నారనేఅభియోగాలు రావటంధృష్ట్యా ప్రభుత్వం యీ విషయమై చట్టాన్ని తెచ్చిందని ఆయన అన్నారు.

ప్రైవేటు ప్రాక్టీసును మొదట పంజాబ్ రాష్ట్రం నిషేధించిందనీ, ఆ తరువాత మరికొన్ని రాష్ట్రాలు ఆ విధానాన్ని అనుసరించాయనీ ఆయన అన్నారు.

ప్రైవేటు ప్రాక్టీసును నిషేధించటం మూలంగా డాక్టర్లకు నష్టపరిహారం చెల్లించేందుకు ప్రభుత్వానికి ఏటా 60 లక్షల రూపాయలు అదనంగా ఖర్చవుతుందనీ, అయితే అమలు జరిగిన మూడో సంవత్సరం నుండి పేక్లినిక్‌ల ద్వారా వచ్చే ఆదాయం రు.1 కోటి 60 లక్షలుండవచ్చునని భావించబడుతోందని ఆయన అన్నారు.

నవంబరు ఒకటినుండి అన్ని వైద్యకళాశాల అస్పత్రులలోను, జిల్లా, తాలూకా అస్పత్రులలోను పేక్లినిక్‌లు ప్రారంభించబడతాయని ఆయన అన్నారు.

ఈ అస్పత్రులలో కేంద్రప్రభుత్వ ఉద్యోగుల సౌకర్యంనిమిత్తం వేరే ప్రత్యేక క్లినిక్‌లు నిర్వహించబడతాయి. రోగులు కోరినట్లయితే స్పెషలిస్టుల సర్వీసులు లభించజేయటమే ఈ క్లినిక్‌ల ఉద్దేశం అని శ్రీ భూషణరావు చెప్పారు.

ప్రభుత్వ డాక్టర్లలో ఫలానా డాక్టరు తమకు కావాలని రోగులు కోరినట్లయితే ఆ విషయం పరిశీలించబడుతుందనీ అయితే ప్రతి డాక్టరుకు రోజుకు 10 కొత్త కేసులు 15 పాతకేసులకు పరిమితి విధించబడుతుందనీ ఆయన చెప్పారు.

ఈ క్లినిక్‌లు పూర్తిగా ఔట్‌పేషెంట్ క్లినిక్‌లు మాత్రమే నని స్పష్టీకరణ చేయటం తప్ప ఏ ఇతర చికిత్స చేయబడదనీ ఆయన చెప్పారు.

ప్రైవేటు ప్రాక్టీసును రద్దు చేస్తూ ప్రభుత్వ నిర్ణయంమూలంగానీ స్వేచ్ఛవిడ్డయినా రాజీనామా చేశారా అని ఒకరు అడుగగా, నిన్న ఇంటర్వ్యూలలో ఒక్క స్పెషలిస్టు మాత్రం రాజీనామా చేశారనీ అయితే చాలా మంది రాజీనామా చేయక పోవచ్చుననీ శ్రీ భూషణరావు అన్నారు.

మదురైలో కళాశాలల విద్యార్థుల సమ్మె

మదురై, అక్టోబరు 23

తమిళనాడులో ఏకోపాధ్యాయ హిందీ పాఠశాలలను ప్రారంభించాలని కేంద్ర ప్రభుత్వం చేసిన నిర్ణయానికి అసమ్మతిగా నేడిక్కడ దాదాపు 8 వేల మంది కళాశాల విద్యార్థులు ఒకరోజు నిరసన సమ్మె చేశారు.

ఈ సమ్మెలో ఒక్క అమెరికన్ కళాశాల విద్యార్థులు మినహా, పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులతోసహా అన్ని కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

హిందీ వ్యతిరేక విద్యార్థుల ఆందోళనాసమితి యిచ్చిన పిలుపు నందుకొని విద్యార్థులు సమ్మె చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం ద్విభాషా సూత్రాన్ని ఆమోదించిన అనంతరం, తమిళనాడులో హిందీని దొడ్డిదారిన ప్రవేశపెట్టడానికి గాను దక్షిణ హిందీ ప్రచారసభ ఆధ్వర్యాన హిందీ పాఠశాలలను ప్రారంభించడానికి కేంద్రం నిర్ణయం చేసిందని ఆందోళనా సమితి అభిప్రాయపడింది.

రాష్ట్రప్రభుత్వ ద్విభాషా సూత్రానికి వ్యతిరేకంగా పనిచేస్తున్న మదురై విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుణ్ణి తొలగించాలని రాష్ట్రప్రభుత్వాన్ని ఆందోళనా సమితి కోరింది.

ఒరిస్సా ప్రభుత్వంపై శ్రీ మహతాబ్ రిట్ పిటిషన్

కటక్, అక్టోబరు 23

న్యాయమూర్తి మదోల్కర్ నియామకానికి గలహక్కునునవాలుచేస్తూ,మదోల్కర్ ఇచ్చిన నివేదిక న్యాయవిరుద్ధమైనదని ఆరోపిస్తూ ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ ఆర్. యన్. సింగ్‌దేవ్‌పైన, ఒరిస్సా ప్రభుత్వంపైన, న్యాయమూర్తి మదోల్కర్‌పైన ఒరిస్సా జనకాంగ్రెసు నాయకులు శ్రీ హరేకృష్ణ మహతాబ్ నేడు ఒరిస్సా హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు.

(ఒరిస్సా శాసనసభలో కాంగ్రెసు పక్ష నాయకులు శ్రీ నబకిశోర్ త్రిపాఠీ కొన్ని ఆరోపణలతో కూడిన మెమోరాండాన్ని గత యేడాది రాష్ట్రపతికి సమర్పించారు. ఆసందర్భంగా ఆ ఆరోపణలలో సాక్ష్యాధారాలు ఉన్నవా? లేవా? అనే విషయాన్ని పరిశీలించి నివేదిక యివ్వవలసిందిగా మాజీసుప్రీంకోర్టు న్యాయమూర్తి శ్రీ మదోల్కర్‌ను ఒరిస్సాప్రభుత్వం నియమించింది.)

అక్టోబరు 9 వ తేదీన రాష్ట్రప్రభుత్వం జారీచేసిన పత్రికా ప్రకటనను ఉపసంహరించవలసిందిగానూ, శ్రీ మదోల్కర్ నివేదికపై యే చర్య తీసుకోరాదని హోంశాఖ కార్యదర్శిద్వారా ఒరిస్సా ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి సింగ్‌దేవ్‌కు హరేకృష్ణ మహతాబ్ నేడు నోటీసులు జారీచేశారు.

శ్రీయుతులు హరేకృష్ణ మహతాబ్, నవకృష్ణచౌదరిపైన, ప్రస్తుత మంత్రులపైన ముఖ్యమంత్రి శ్రీ సింగ్‌దేవ్‌పైన కాంగ్రెసు సభ్యులు ఆరోపణలు చేశారు.

రుమేనియా - భారతల మధ్య వ్యాపార ఒప్పందం

బుఖారెస్టు, అక్టోబరు 24

రుమేనియా - భారతదేశాల మధ్య 1969 సంవత్సరానికి ఒక వ్యాపార ఒప్పందం జరిగిందని రుమేనియన్ వార్తాసంస్థ అగర్ ప్రెస్ ప్రకటించింది.

మంగళవారం నాడు సంతకాలు పూర్తయిన యీ ఒప్పందం రెండుదేశాల మధ్య యింతకు ముందున్న దీర్ఘకాల వ్యాపారం, చెల్లింపుల ఒడంబడికలో ఒక భాగమని తెలుస్తోంది. ఈ ఒప్పందం ప్రకారం యిరుదేశాలమధ్య వ్యాపారం పెరుగుతుందని తెలుస్తోంది.

గుంటూరు - రేపల్లె రైల్వేలైనుపై ప్రమాదాలు

గుంటూరు, అక్టోబరు 24

నిన్న సాయంత్రం గుంటూరు నుంచి రేపల్లె వెడుతున్న రైలు 6-30 గంటల సమయంలో తెనాలి సమీపంలోని చినరావూరు స్టేషన్‌వద్ద ఇంజనుముందు భాగాన ఉండే బల్లెడ విరిగి స్లీపర్ల మధ్య పడింది.

అదే గనుక పట్టాలపై పడివుంటే పెద్ద ప్రమాదం సంభవించి ఉండేది.

ఇటువంటి ఘటనే 4 రోజుల క్రితం ఒకసారి జరిగింది. గుంటూరు రేపల్లె రైల్వే లైనులో ఎప్పుడు ఎలాంటి ప్రమాదాలు జరుగుతాయో చెప్పలేని పరిస్థితి ఉన్నది.

(వి. వి)

అమెరికా విజయం : ప్రధాని హర్షం

న్యూఢిల్లీ, అక్టోబరు 23

అంతరిక్ష పరిశోధనలో మరో కొత్త విజయాన్ని సాధించినందుకు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి, అమెరికాను ప్రశంసించింది.

అమెరికా అంతరిక్ష నౌకా పరిశోధనలు అద్భుతమైనవి. ఈ వ్యోమ నౌకను తయారు చేసినవారికి, వ్యోమ నౌక యాత్రికులకు నా మనఃపూర్వక అభినందనలు అని శ్రీమతి ఇందిరాగాంధి నేడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

4 అమెరికా విమానాల కూల్చివేత

హాంకాంగ్, అక్టోబరు 23

గత రెండురోజులలో చోదకులులేని హెలికాప్టర్‌తో కలసి మొత్తం నాలుగు అమెరికా విమానాలను ఉత్తర వియత్నాం సైనికులు కూల్చివేశారు.

ఈ విషయాన్ని ఉత్తర వియత్నాం వార్తా సంస్థ నేడు ప్రకటించింది. ఇప్పటివరకు ఉత్తర వియత్నాం సైనికులు 3,224 అమెరికా విమానాలను కూల్చివేశారు.

గ్రామాల్లో సంచార భూసార పరీక్షా కేంద్రాలు

న్యూఢిల్లీ, అక్టోబరు 24

గ్రామీణ ప్రాంతాల్లో సంచార భూసార పరీక్ష లేబరేటరీలను అతిత్వరలో ఆహార మంత్రిత్వశాఖ ఏర్పాటుచేయనున్నది.

అవి ఒకగ్రామంనుండి మరొక గ్రామానికి తరలించబడి అచ్చటచుట్టుపట్టు భూసారపరీక్షలపై వ్యవసాయదారులకు సలహాలనిస్తుంది.

ఈ పరీక్షలు పంటల అధిక రాబడికి సరిపడునంత ఎరువులను వుపయోగించేందుకు వుపయోగపడతాయి.

అగ్రరాజ్యాలు వీటో అధికారం వదులుకోవాలి : మొరార్జీ సూచన

న్యూఢిల్లీ, అక్టోబరు 24

ఐ. రా. స. లో తమకున్న వీటో హక్కును వదలుకోటానికి అగ్రరాజ్యాలు సంసిద్ధం కావాలనీ, కూటములు లేకపోతే యుద్ధమూ ఉండదనీ శ్రీ మురార్జీ దేశాయి నిన్న ఇక్కడ చెప్పారు.

ఐ.రా.స. దినోత్సవ సందర్భంగా నిన్న యిక్కడ జరిగిన సభలో మాట్లాడుతూ శ్రీ మురార్జీ యీ విషయం చెప్పారు.

కూటాలుప్రసక్తి లేకుండా అయా సమస్యలను మెజారిటీ ఓటింగునుప్రకారం పరిష్కరించవలసినదుంటే ఐ.రా.స. శాంతి స్థాపక పాత్ర సఫలమై యుండేదని శ్రీ మురార్జీ అన్నారు.

ఐ. రా. స లక్ష్యాలలో భారత్ విశ్వాసాన్ని శ్రీ మురార్జీ పునరుద్ఘాటించారు.

ఐ. రా. స ఆశయమైన ప్రపంచ సుస్థిర శాంతిస్థాపన కోసమే భారత ప్రభుత్వ అలీన విధానం రూపొందించ బడిందనికూడా శ్రీ మురార్జీ చెప్పారు.

ఈనాడు దేశాలు (అగ్రరాజ్యాలతోసహా) యుద్ధాలు నివారింపబడాలని కోరుతున్నాయి. ప్రజలు శాంతికోసం శాంతికాక, వినాశభయంతో శాంతిని కోరుతున్నారు. ఈ నాటి మారణాయుధాలతో విజేతలూ, విజితులూ కూడా పూర్తిగా రూపుమాసి పోయే ప్రమాదముండటమే యిందుకు కారణం. మానవుల మనసుల్లో శాంతి పట్ల ప్రేమ మొసులెత్తాలని శ్రీ మురార్జీ అన్నారు.

ప్రపంచ ప్రజల్లో శాంతి ప్రచారం జరగవలసిన అవసరాన్ని గురించి శ్రీ మురార్జీ నొక్కి వక్కాణించారు.

యుద్ధ నిర్ణయాలు చేసేది ఎక్కడైనా, ఎప్పుడైనా ప్రభుత్వాలేగాని అవి ప్రజాతంత్ర ప్రభుత్వాలైనా, కాక పోయినా - ప్రజలు కాదనీ శ్రీ మురార్జీ అన్నారు.

అయితే ప్రజలలో శాంతిపట్ల గాఢమైన అభిరుచిని కలిగించినందు వాడు తమ తమ ప్రభుత్వాలపై శాంతి విషయంలో ఒత్తిడి తీసుకురాగలుగుతారని కూడా శ్రీ మురార్జీ చెప్పారు.

విజయవాడ ట్రేడ్‌యూనియన్‌ల సమావేశం

ఈనెల 27 వ తేదీన

విజయవాడ, అక్టోబరు 23

జాతీయ కనీసవేతనం నిర్ణయం కొరకు వివిధ కార్మిక సంఘం సదస్సు జరిపే నిమిత్తం పట్టణంలోని వివిధ ట్రేడ్ యూనియన్‌ల సన్నాహక సమావేశం గాంధీనగరంలోని ఎన్. జి. ఓ. హోంలో ఈ నెల 27 వ తేదీన ఉదయం 9 గంటలకు జరుగుతుంది.

అన్నాదురై ఆరోగ్య స్థితి

మద్రాసు, అక్టోబరు 24

తానింకా పూర్తిభోజనం తీసుకోలేక పోతున్నానసీ, అయినా అలసటగాని, నీరసంగాని తనకు కలగటం లేదనీ మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురై, శ్రీ సి. రాజగోపాలాచారికి వ్రాసిన లేఖలో తెలియజేశారు.

అక్టోబరు 11 న వ్రాసిన లేఖలో యీ క్రొత్త ఆహార పద్ధతికి అలవాటు పడటమైనగాన్నదే ప్రస్తుతంతన నెదుర్కొంటోన్న సమస్యఅని శ్రీ అన్నాదురై తెలియజేశారు.

శ్రీ అన్నాదురైకి ఆపరేషను చేసిన డాక్టర్ మిల్లర్ శ్రీ అన్నాదురైని యీ నెల ఖరు వరకు న్యూయార్కులోనే ఉండ వలసిందిగా సలహా యిచ్చినట్లు తెలుస్తోంది.

తహశీల్‌దారు చే రికార్డుల స్వాధీనం

పెద్దాపురం, అక్టోబరు 24

పెద్దాపురం తాలూకా జగ్గంపేటలో పంచదార హోల్‌సేల్ డీలరు శ్రీ బళ్ళ వెంకన్న గోదామును పెద్దాపురం తహశీల్‌దారు శ్రీ పి. సూర్యనారాయణ చెక్ చేయగా, సీళ్ళు వగైరాలు సక్రమంగా లేనికారణాన రికార్డులు సీల్ చేసినారు.

నంబూద్రిపాద్ తూర్పు జర్మనీ పర్యటనకు ఆలశ్యం

న్యూఢిల్లీ, అక్టోబరు 23

శ్రీ ఇ. ఎమ్. ఎస్. నంబూద్రిపాద్ జర్మన్ డెమొక్రటిక్ రిపబ్లిక్ పర్యటన విషయమై కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ తెచ్చిన కొన్ని సాంకేతిక అటంకాల కారణంగా మరికొన్ని వారాలవరకు ఆలస్యమవుతుందని తెలియవచ్చింది.

ఇటీవల కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ ప్రవేశపెట్టిన నిబంధనలు. కూటమి నిర్బంధాలప్రకారంముఖ్యమంత్రిగాని,రాష్ట్రమంత్రిగాని యితరదేశాల ఆహ్వానాలపై పర్యటించేందుకు అవకాశం వుండదు.

ఇటీవల ఢిల్లీలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీని కలుసుకున్న కేరళ ముఖ్యమంత్రి నంబూద్రిపాద్, యీ విషయమై ఆమె మధ్యవర్తిత్వాన్ని కోరుతున్నట్లు తెలుస్తున్నది.

తన పర్యటన విషయమై సానుకూలంగా ఆలోచించగలమని శ్రీమతి ఇందిరాగాంధీ. నంబూద్రిపాద్‌కు హామీ యిచ్చారు.

కేరళలో పికెటింగ్ మార్క్సిస్టుపార్టీ కార్యకర్తల మృతి

తిరువనంతపురం, అక్టోబరు 23

కేంద్ర ప్

పశ్చిమ గోదావరిజిల్లా సెంట్రల్ బ్యాంకు కుంభకోణం

బ్యాంకు అధ్యక్షుని అనుచరులచే విచ్చలవిడిగా ధనం దుర్వినియోగం

వెలుగులోకివస్తున్న అధీన సొసైటీల వ్యవహారాలతో బయల్పడుతున్న రహస్యాలు

(విశాలాంధ్ర విలేకరి)

ఏలూరు అక్టోబరు 24

ఇటీవల పశ్చిమ గోదావరి జిల్లా సెంట్రల్ బ్యాంకు వ్యవహారాలు వెలుగులోనికి వస్తున్నాయి. బ్యాంకు అధ్యక్షులు, కాంగ్రెసు శాసనసభ్యుడు శ్రీ జివ్వాజి లక్ష్మయ్య నాయుడు అనుయాయులు, సన్నిహితులు వేలకొలది సొమ్మును కైంకర్యంజేయడమూ వెలుగులోనికి రాబడిన అధీన సొసైటీల వ్యవహారాల వలన తెలుస్తున్నది.

పశ్చిమ గోదావరి కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు 'ఏ' క్లాస్ స్థాయిని చేరుకొన్నట్లు, రిజర్వు బ్యాంకునుండి అదనపు నిధుల కేటాయింపబడనున్నవని ఈ మధ్యవచ్చిన ప్రకటనలవల్ల తెలుస్తున్నది.

తన అధీన సొసైటీల నుండి రుణాల వసూళ్ళు నూటికి నూరుపాళ్ళు చేయబడినట్లు చెప్పబడుతున్నదంతా నిజంగాదని దరిమిలా వార్తల వలన రుజువవుతున్నది.

ఈ బ్యాంకుకు కాంగ్రెస్ శాసనసభ్యులు శ్రీ జివ్వాజి లక్ష్మయ్యనాయుడు ప్రెసిడెంట్‌గా వున్నాడు. ఇటీవలనే ఈ బ్యాంకు స్వర్ణోత్సవాలు వైభవంగా జరుపుకొంది కూడాను.

ఇటీవల ఈ బ్యాంకు వ్యవహారాలు ఒక్కొక్కటి బయట పడుతున్నాయి. బ్యాంకు అధ్యక్షుల వారిఅనుయాయులు. సన్నిహితులు వేలకొంది సొమ్మును కైంకర్యం జేయడము, విచ్చలవిడిగా దుర్వినియోగపరచడము జరిగిందని వెలుగులోనికి రాబడిన అధీన సొసైటీల వ్యవహారాలవల్ల తెలియవస్తున్నది.

బ్యాంకు ఎక్కౌంట్సు ఒక్కసారి పరిశీలన జరిపితే నూటికి నూరు శాతం రుణాల వసూళ్ళలో గల అంతరార్థం బోధపడుతుంది. బ్యాంకు ఇచ్చిన రుణాలను రాబట్టుకొనడం కేవలం ఎడ్జస్టుమెంట్సు మాత్రమే నని తేటతెల్ల మవుతుంది. జూన్ 30 వ తేదీన మొత్తం సొమ్ము చెల్లింపబడినట్లు, ఆ వెంటనే తిరిగి రుణాలు మంజూరు చేయబడినట్లుగా ఎక్కౌంట్సులో చూపించడం మినహా, నిజంగా వసూలు చేయబడినట్లు చెప్పబడే సొమ్ము నగదు రూపంలో అందినదిగాదు. కేవలం బూటకపు లెక్కలతో రిజర్వు బ్యాంకు అధికారులను సంతృప్తి పరచేందుకు, కళ్ళు కప్పేందుకు చేయబడిన తతంగమే ఇది.

పెనుగొండ వికాస సహకార పరపతి సంఘం అధ్యక్షులు శ్రీ తనుసంపూడి అప్పిరెడ్డి దాదాపు రు. 81 వేలు తమ స్వంతానికి వాడుకొన్నట్లు, ఇంయో నెత్రకానికి కొంత వాటా వున్నట్లు, మరికొంత మందిడైరెక్టర్లకుకూడాసంబంధమున్నట్లుగా బయటపడింది. డైరక్టర్స్ బోర్డు లో సెంట్రల్‌బ్యాంకు ప్రెసిడెంట్ అయిన శ్రీ జివ్వాజి లక్ష్మయ్య నాయుడు పెద్ద మనుషులు పోకరున్నారు. దీనిని జివ్వాజి ఎస్టేట్ అని అనడం కూడా పరిపాటి.

ఇటీవలనే సొసైటీ సెక్రటరికి ట్రాన్స్ఫర్ జరగడము. కొత్తగా వచ్చిన సెక్రటరీ బాధ్యతీసుకొనడంతో కుంభకోణం బయటపడింది. దీనిని ఏదోవిధంగా మాసీచేయాలని సెంట్రల్ బ్యాంకులో ప్రయత్నాలు జరుపుకున్నట్లు, దీనికి కోఆపరేటివ్ డిపార్టుమెంటు అధికారుల ప్రాపకం కొరకు ప్రాకులాడుకున్నట్లు రూఢిగా తెలుస్తున్నది.

అధ్యక్షులుగావున్న శ్రీ అప్పిరెడ్డి తన కున్నది ఒక యకరం పొలం మాత్రమే నన్నేం జేస్తారని పెనుగొండలో బాహాటంగా అంటున్నట్లుగా చెప్పుకొంటున్నారు. అంతేగాకుండ తన సొమ్ముదుర్వినియోగం గత జనరల్ ఎలక్షన్స్‌లో కాంగ్రెస్‌అభ్యర్థి శ్రీ లక్ష్మయ్య నాయుడుకు అయిన ఖర్చులకుమహా సంబంధం లేక పోలేదని మరి కొందరుధృవీకరించుచున్నారు.

వెంగళేరు క్రెడిట్ సొసైటీలో ఎరువుల అమ్మకం బాపన రు. 40 వేలు అధ్యక్షులుగా వున్న శ్రీ విశ్వనాథం క్రింగివేసిన దుపంతం మరొకటి బయటపడింది. ఈ విషయం గుప్పుమని జిల్లా అంతటా ప్రాకినతరువాత అధ్యక్షులు గగ్గోలుపడి పోతున్నట్లు తెలుస్తున్నది.

మూడోది పంక్కామల క్రెడిట్ సొసైటీ వ్యవహారం. దీనికి అధ్యక్షులుగావున్న శ్రీనివాసరావు సూర్యప్రకాశరావు రు. 15 వేలదాకా సొంతం జేసుకొన్నట్లుగా తేలింది. సొసైటీకి కొత్తగావచ్చిన అధ్యక్షునికి చార్జీ అప్పగించుటలో ఎకౌంటు బుస్సులో ఈ మొత్తము చెప్పక్కోవాల్సివచ్చింది. ఈ సొసైటీ అధ్యక్షులు గలిగేటట్లుగా సరిదిద్దవలసివుంది.

తనవున్న ఆస్తిని ముందే అమ్మివేసి, ఇతర చోట్ల ఆస్తులను ఏర్పరచు కొన్నట్లుగా వదంతులున్నాయి. ఈ పెద్దమనిషి స్వహస్తాలేనిన సొమ్ము రాబట్టుకొనుటకై డిపార్టుమెంటు ప్రయత్నాల్లో వున్నట్లు తెలుస్తుంది.

ఇవి సెంట్రల్ బ్యాంకుకు చెందిన కొన్ని సంఘటనలు మాత్రమే. ఇంకా అధిక సంఖ్యలో ఇల్లాంటి సొసైటీలో సొమ్ము దుర్వినియోగం కావడినట్లు విశ్వసనీయంగా తెలుస్తుంది.

పైమూడు సొసైటీలకు చెందిన అధ్యక్షులు ముగ్గురు మండల కాంగ్రెస్ శాఖల్లో ప్రముఖ స్థానాలు అలంకరించినవారే. కాంగ్రెస్ పెద్దలే.

ఈవిధంగా సెంట్రల్ బ్యాంకు సొమ్ము దుర్వినియోగ పడటం, కేవలం కాగితాలపై కాపల లెక్కలుచూపి 'ఏ' క్లాసు బ్యాంకుగా చలామణిచేసి, అధిక నిధులను పొందాలని జరిపే ప్రయత్నం తప్ప మరేమీగాదు.

వెంటనే రిజర్వు బ్యాంకు ప్రత్యేక అధికారులను నియమించి ఈ బ్యాంకు ఎక్కౌంట్సును సమగ్ర పరిశీలన జరిపించాల్సిన అవసరంవుంది. ప్రభుత్వం వెంటనే తగు చర్యలు తీసుకొని పూర్తి దర్యాప్తు జరపాల్సివుంది. సామాన్య ప్రజాసీకం తమ ద్యాదులవల సరైన ప్రయోజనాలను పొందగలిగేటట్లుగా సరిదిద్దవలసివుంది.

పరుచూరు సమితి ఏరియాలో రు. లక్షా 50 వేలు పంపిణీ

పనుగ్రాసం నిమిత్తం

పరుచూరు, అక్టోబరు 24

గుంటూరుజిల్లా కలెక్టర్ ఉత్తర్వులవనుసరించి అనావృష్టికి గురిఅయిన పరుచూరు సమితి ఏరియా సుమారు ఇరువది గ్రామములలోని పేద రైతులకు పశుగ్రాసం కొనుగోలు నిమిత్తం నావట్ల తాలూకా తహశీలుదారు యిప్పటికి ఒక లక్షా యేభదివేలు పంచిపెట్టారు. త్వరలో మరో లక్షరూపాయలు రైతులకు పంపిణీ చేయనున్నట్లు తెలియచున్నది.

"ఉదర నిమిత్తం" నాటక ప్రదర్శన

హైద్రాబాద్‌లో

హైద్రాబాద్, అక్టోబరు 24

నాచార కర్త ధారాలను సాధ్యమైనంత సన్నిహితంగా నాటకాన్ని ప్రదర్శించడం ఉత్తమ పద్ధతి. కొన్ని అందులో ఎదురయ్యే ఇబ్బందుల దృష్ట్యా ప్రయోక్తలు తమకు వీలైన అస్వయాన్ని ప్రవేశపెట్టి నాటకాన్ని రక్తికట్టించడానికి యత్నిస్తారు. దానివల్ల నాటక కర్తకు న్యాయం జరగదు.

అయితే ఈనెల 14 వ తేదీన నాట్య విద్యాలయ డిన్నర్ సభ సంవత్సరం విద్యార్థి బృందం రవీంద్ర భారతి మినీ థియేటరులో "ఉదర నిమిత్తం" అనే నాటకం ప్రదర్శించి ఒకకొత్తవరవడినిప్రవేశపెట్టారు. బెంగాలీ రచయిత శ్రీ రవీంద్రనాథ మైత్ర రచనకు ఇది శ్రీ చక్రపాణి అనువాదం. తెనిగించడంలో శ్రీ చక్రపాణి మూలాన్ని పూర్తిగా అనుసరించారు. ప్రదర్శనలోకూడా యవా మాతృకంగావుండడం హర్షదాయకం. విద్యార్థులు తమ అధ్యాపకుల సూచనలను ఆచారం చేసుకొని సమైక్య దృష్టితో ప్రదర్శనను ఉత్తమస్థాయినిసంతరింప చేశారు. నటీనటులు ఆయా పాత్రల స్వభావములను చక్కగా అవగాహన చేసుకొని, వాటిని ప్రేక్షకుల ఎదుట ప్రదర్శించ గలిగారు.

నేపథ్య మానేజరుగా శ్రీ ఎ. ప్రభాకరరావు, సహకార్యకర్తత్వం శ్రీ యు. బాలాంజనేయశర్మ ఆధిపత్యం వహించారు. ప్రేక్షకులకు స్వాగతము చెబుతూ నాట్య విద్యాలయ గౌరవ డైరెక్టరు శ్రీ ఎ. అర్. కృష్ణ ఈ నాటకం పూర్తిగా విద్యార్థులే నిర్మించి ప్రదర్శిస్తున్నారనీ, అది వారి శక్తులో ఒక భాగమని వివరించారు.

కొడాలి వెంకటసుబ్బారావుకు సన్మానం

అత్కూరు, అక్టోబరు 24

కృష్ణాజిల్లా అత్కూరు పరిషత్ హైస్కూలులో ఈ నెల 12 వ తేదీన డి. ఇ. ఓ శ్రీ వెంకటస్వామి అధ్యక్షతన రాష్ట్రపతి బహుమతి గ్రహీత శ్రీ కొడాలి వెంకట సుబ్బారావును సన్మానం చేశారు.

ప్రధానోపాధ్యాయులు శ్రీ అన్నే వెంకటప్పయ్య స్వాగతోపన్యాసానంతరం శ్రీ పి. వెంకయ్య, శ్రీ కె. సూర్యనారాయణ, శ్రీ కమేకాబేగం, గిల్టు అధ్యక్షులు శ్రీ ఎం. పి. కృష్ణారావు, శ్రీ వి. సుబ్బవర్మనరావు, శ్రీ ఇ. వెంకటేశ్వరరావు శ్రీ కె. పి. ఎస్. నరసింహారావు, శ్రీ కాన్‌కోటయ్య; శ్రీ ఎ. విష్ణుదాసు, శ్రీ డి. ఆనందరావు శ్రీ ఎ. వి. కృష్ణారావు శ్రీ వై. నాగేశ్వరరావులు మాట్లాడారు. తనకు జరిగిన సన్మానానికి శ్రీ సుబ్బారావు ఉచిత రీతిని సమాధానం చెప్పారు. ఉపాధ్యాయసంఘ కార్యదర్శి శ్రీ యన్. జగన్మోహనరావు వందన సమర్పణతో సభ ముగిసింది.

పేటేరు కుట్టు కేంద్ర ప్రారంభోత్సవం

పేటేరు, అక్టోబరు 24

రేపల్లె తాలూకా పేటేరు గ్రామంలో శ్రీ అగ్నిహోత్రం సత్యనారాయణ గృహంలో సాయంత్రం 5 గంటలకు పేటేరు సర్పంచ్ శ్రీ నారాయణం లక్ష్మీ నరసింహారావుగారి అధ్యక్షతన మహిళా మండలి సమావేశంజరగింది.కుటుంబ కేంద్ర మును రేపల్లె పట్టణ మహిళామండలి అధ్యక్షురాలు శ్రీ వేదాంతం లక్ష్మీదుర్గాంబ ప్రారంభోత్సవం చేశారు. రేపల్లె బ్లాక్ నేచక్ శ్రీమతి వి. అన్నపూర్ణాదేవి శ్రీ సంక్షేమమును గురించి ఉపన్యసించారు.

మహిళా మండలికి కార్యవర్గమును ఎన్నుకొన్నారు.

అధ్యక్షులుగా శ్రీ మతి అగ్నిహోత్రం కమలవల్లి తాయారు. ఉపాధ్యక్షులుగా శ్రీమతి తిరువీధుల కోటేశ్వరమ్మ. కార్యదర్శిగా శ్రీమతి అగ్నిహోత్రం సత్యావతీ దేవి. సహాయ కార్యదర్శిగా శ్రీమతి గుర్రంటి రామలక్ష్మమ్మ. కోశాధికారిగా శ్రీమతి ఎ. ఇందిరాదేవి ఎన్నికయ్యారు.

అంబాజీ పేటలో యువకుని హత్య

అంబాజీపేట, అక్టోబరు 24

తూర్పు గోదావరిజిల్లా అంబాజీ పేటలో గత నెల 24 వ పడవల నరసింహమూర్తి అను దేవాంగ యువకుని మృతకళేబరం ఒక మోటబావిలో వుండగా కనుగొనబడింది. మోకాళ్ళవద్ద, చేతులకు, మెడకు లుంగీతో మెలికవేసి బంధింపబడినట్లు వంటిపై కొన్ని గాయాలు కూడ కనుగొనబడినట్లుతెలుస్తూంది. స్థానిక పోలీసువారు పెద్దల ఎదుట పంచాయితీ జరిపి శవాన్ని పరీక్షనుగాను అమలాపురం పంపారు.

తన కుమారుడు ఆత్మహత్య చేసుకోవలసిన అగత్యం లేదని. అంతకు క్రిందటి రాత్రి (23-9-68) ఒక స్త్రీ కారణంగా తన కుమారునకు, కొందరికి ఘర్షణ జరిగినట్లు తనకు తెలిసిందనీ, స్థానిక పోలీసువారు ఇంతవరకు ఎట్టి చర్య తీసుకొనక పోవడం చూస్తే కేసు హుపీచేసే వుద్దేశ్యంతో వున్నట్లు అనుమానిందబడుతూందనీ, కాబట్టి వెంటనే దర్యాప్తు ప్రారంభించి తనకు న్యాయం చేకూర్చమనీ కోరుతూ మృతుని తల్లి శ్రీమతి పడవల సూర్యమ్మ జిల్లా పోలీసు ఉన్నతాధికారికి తదితరులకు అర్జీలు పంపుకొన్నది.

శ్రీ పి.సి. సర్కారుకు సన్మానం

రాజమండ్రిలో

రాజమండ్రి, అక్టోబరు 24

ప్రపంచ ప్రఖ్యాత ఇంద్ర మాంత్రికుడు శ్రీ ఏ. సి. సర్కార్‌ను యిటీవల శ్రీ చేవత రామమోహనరావు అధ్యక్షతను కళా భారతి సభ్యులు సన్మానించారు.

"తమ ఇంద్రజాల విద్యనైపుణ్యాంచేత భారతీయ ఇంద్రజాల విద్యకు అంతర్జాతీయ ఖ్యాతిని శ్రీ సర్కార్ ఆర్జించారని, అనేక మంది విద్యావంతులైన యువతీ యువకులలో ఈ విద్య పట్ల గౌరవాభిమానాలు రేకెత్తించేటట్టు చేశారని, సన్మాన పత్రంలో పేర్కొన్నారు.

శ్రీ సర్కార్ తనకి చేసిన గౌరవానికి కృతజ్ఞత తెలుపుతూ ఉచిత రీతిన సమాధాన మిచ్చారు.

ముమ్మిడివరంలో యువజన సంఘ కార్యాలయం స్థాపన

ముమ్మిడివరం, అక్టోబరు 24

తూర్పు గోదావరిజిల్లా ముమ్మిడివరం పట్టణ యువజన సంఘ కార్యాలయం అక్టోబరు 18 న ప్రారంభింపబడింది.

యువజన సంఘ పతాకాన్ని శ్రీ జంపన సత్యనారాయణరాజు ఆవిష్కరించారు. శ్రీ రామాడి వీరబ్రహ్మం గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. యువజన సంఘాల ప్రాముఖ్యతపై పలువురు యువజన నాయకులు ప్రసంగించారు.

పండిన పంట అమ్ముడుగాని స్థితి

గోదావరిసెంట్రల్‌డెల్టాలో రైతాంగం అవస్థలు

ముమ్మిడివరం, అక్టోబరు 24

తూర్పు గోదావరిజిల్లా సెంట్రల్‌డెల్టా (కొనసీమ) 3 తాలూకాలలోను ముందుగా పంటకువచ్చే బసంగి, యర్లీ బసంగి. ఐ. ఆర్. 8 మొదలయిన వంట ధాన్యములు పండి సిద్ధముగా యున్నవి. ఈప్పుడు ఊడ్చిన మేటదిబ్బలలో వర్షములు లేక బాధపడగా యిప్పుడు పంట చేతికి వచ్చి మహసూలు చేసుకొనేదశలో విపరీతంగా వర్షములు కురుస్తూ ధాన్యం బబ్బిడి చేసుకొనుటకు యిబ్బంది కలుగుచున్నది. పల్లపు ప్రాంతములలో నీరుదిగక వరిచేలు మునిగిపోయి గింజలు మొలకవస్తున్నవి.

మహసూలుచేయుటయే అవస్థగా వుంటే మహసూలు చేయబడిన ధాన్యంకొనేవారు కన్పించుటలేదు. ధాన్యం ఎక్కువ రోజులు నిలవచేయుటకు వగికిరాదు. ఉప్పుడు బియ్యానికి తప్ప మామూలు పచ్చిబియ్యానికి కూడా పాగుండవు. యిచ్చట ఉప్పుడు ధాన్యం ఆడే మిల్లులు లేనందున నిలవ వుంచుకొనుటకు వీలుకానందున రైతులు తమ ధాన్యాలను అమ్ముకొనుటకు కొనే వ్యాపారి లేక యెవరైనా కొద్ది కొద్దిగా కొనుటకు ముందుకు వచ్చినా డబ్బులివ్వక అరువు తూయవలని వస్తున్నందున చాల నిస్పృహకు లోను కావలసి వస్తుంది.

కాబట్టి ప్రభుత్వంవారు ఆహార కార్పొరేషన్ ద్వారాగాని, లేదా మరొక విధంగా గాని సత్వరమే యీ ధాన్యాలను కొనుగోలు చేయించి ఉప్పుడు ధాన్యం ఆడే మిల్లులకు యిస్తే ప్రస్తుతం బియ్యానికివున్న ధరకంటే తగ్గించి కొంత చౌకగా పేద ప్రజల వినియోగానికి ఉపయోగపడేలా చేయవచ్చు.

ఈ బియ్యం మార్కెట్టులోకి వస్తే పాత బియ్యంపై వత్తిడి తగ్గి ధరకూడా తగ్గగలిగే అవకాశం వుంటుంది. అటు రైతాంగానికి తమ ధాన్యం గురించి ఆందోళన చెందవలసిన పరిస్థితి తప్పుతుంది.

కాబట్టి వెంటనే రైతులు వద్దగల యీ యర్లీక్రాప్పుకి చెందిన ధాన్యాలను కొనుటకు అన్ని చర్యలు గైకొనవలసినదిగా తూర్పు గోదావరి జిల్లా రైతు సంఘ కార్యదర్శి శ్రీ రెడ్డి కొండరావు ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

నూజివీడు తాలూకాలో

కరువు నిధులు మురిగిపోతున్న దుస్థితి

కృష్ణాజిల్లా పరిషత్ ఇంజనీరు అవకతవకలతో

నూజివీడు, అక్టోబరు 24

కృష్ణాజిల్లా నూజివీడు తాలూకాలో గత సంవత్సరం కరువు నివారణపనులయగాను ప్రభుత్వం గ్రాంట్లు అగస్టు నెలలో మంజూరు చేసినది.

కరువుపనులక్రింద (1) రమణక్కపేట-వజవల్లి, (2) రమణక్కపేట - ముసునూరు, (3) నూజివీడు - చెట్టువర్లరోడ్డును కొంతదూరం మెటలింగుచేసుటకు మొత్తి పేట్టు మంజూరుచేయడం జరిగినది. సాధారణ నిబంధనల ప్రకారం అయా పనులను ఆ గ్రామ పంచాయితీలు నిర్వహించగలవేమో తెలుసుకొనుటకు పంచాయితీలకు డిపార్టుమెంటువారు నోటీసు యిచ్చివుండవలసింది. కాని కృష్ణాజిల్లా పరిషత్ ఎగ్జిక్యూటివ్ యింజనీరు మాత్రం యీ సూత్రాన్ని అవలంబించకుండా సెప్టెంబరు 4వ తేదీన టెండర్లు పిలిచారు.

ఈ విషయం తెలిసిన గ్రామ పంచాయితీలు పనులు గ్రామాల్లోని రోడ్డు పనులు తామే నిర్వహిస్తామని తీర్మానాలుచేసి ఎగ్జిక్యూటివ్ యింజనీరుకు పంపడం జరిగినది. పంచాయితీ తీర్మానాలు పంపిన తర్వాతనైనా టెండర్లు రద్దుచేసుకొని పంచాయితీలకు నామినేషన్లు యిచ్చి వుండవలసింది. అలా చేయక టెండర్లను నిర్ణయించి నప్పటికి టెండరు రేట్లకు యీ పనులు చేయుటకు నిర్బంధంగాకుండా కాంట్రాక్టర్లు 20 శాతం హెచ్చురేట్లకు టెండర్లు పెట్టారు. ఈ టెండర్ల విషయం తెల్సుకుండానే మరల రేట్లు రిపైర్‌చేసి సెప్టెంబరు 24 వ తేదీన టెండర్లు పిల్చారు. ఈ టెండర్లకు ముందుగానే పంచాయితీలు 21 వ తేదీన యీపనులు నిర్వహించుటకు తీర్మానాలు చేసి పంపినవి. తిరిగి మరల పంచాయితీలకు యిచ్చక టెండరుదారుకు యిచ్చకుండా 24 వ తేదీన మే నిర్ణయముచేయక, అక్టోబరు 9 వ తేదీ మొదట టెండరుదారు పేర రెండు రోజుకు యెగ్రిమెంటు వ్రాయడం, పాతరేట్లపై 20 శాతం హెచ్చుకు వ్రాయడం జరిగినది. కొత్తరేట్లపై టెండరు పెట్టిన వారికి యిచ్చనని చెప్పిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీయరు నూజివీడు-చెట్టువర్ల రోడ్డును మాత్రం ముసునూరు పంచాయితీకి పాతరేట్లకంటే సుమారు 10 శాతం హెచ్చుకు అగ్రిమెంటు అదేరోజు వ్రాయడం జరిగినది.

ఒకేరోజున ఒకే స్వభావంగల పనులకు రెండురకాల రేట్లు అమలులోకి రావడంలోని అంతర్యం అర్థంకావడంలేదు. అదేరేటుకు మిగతా రెండు పంచాయితీలకు మొదుకు యిచ్చలేవో అర్థంకావడంలేదు.

ఈ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వర్యుల వల్ల రుచిచాధితులకు సమాధానం ఇచ్చిన గ్రాంట్లుదురిగిపోయే అవకాశంగలదు. కరువు పనులన్నీ అక్టోబరు ఆఖరుకే పూర్తికావలసి వున్నది.

ఈవిషయంలో కృష్ణాజిల్లాపరిషత్ ఇంజనీరు చర్యలపై పూర్తి దర్యాప్తు జరిపి తగుచర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు పంచాయితీలు కోరుతున్నారు.

కల్తీ నేతానికి జరిమానా: జైలుశిక్ష

విజయనగరంలో

విజయనగరం, అక్టోబరు 24

విజయనగరంలో మిఠాయి వర్తకుడు, శ్రీ విజ్జపు బుచ్చిదాలు "కాకా"లో కల్తీరంగు చేసినందులకు మున్సిపల్ ఫుడ్ ఇన్‌స్పెక్టరు (శ్రీ)వి. దాబూరావు కేసుపెట్టగా అక్టోబరు 17వ తేదీన ఎడిషనల్ మున్సిఫ్ మేజస్ట్రేట్ వేయి రూపాయలు జరిమానాను 6 నెలలు జైలు శిక్షను విధిస్తూ తీర్పు చెప్పినాడు.

ముద్దాయి హైకోర్టుకు అప్పీలు చేస్తున్నందువలన బెయిల్‌పైన విడుదల అయినాడు.

పిఠాపురంలో విద్యుద్దీకరణ ప్రారంభోత్సవం

కాకినాడ, అక్టోబరు 24

సత్యవేడు తాలూకా పిఠాపురం పంచాయితీ అధ్వర్యమున, వీధి విద్యుద్దీపములకు పార్లమెంటు సభ్యుడు శ్రీ సి. దాసు జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ పి. యన్. నాగిరెడ్డిగార అధ్యక్షతన ప్రారంభోత్సవం జరిపారు.

హర్ష ధ్వానాలమధ్య బస్సు స్టాండుకు శ్రీ తంగల్రాయ నాయుడు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంలో శ్రీ కె. గోపాల నాయుడు (ఎం.ఎల్.ఎ) జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ టి. యన్. నాగిరెడ్డి, శ్రీ వేలు గోపాల రెడ్డి తదితరులు ప్రసంగించారు.

మానవ హక్కులు హరిస్తున్న వైనం

రాజమండ్రిలో సభలో కోకా సుబ్బారావు అభిభాషణ

రాజమండ్రి, అక్టోబరు 24

"మానవ హక్కులు అంటే ప్రకృతి సిద్ధమైన హక్కులేకాక, సాంఘిక, ఆర్థిక, సాంస్కృతిక హక్కులను ఎవ్వడైనా, ఎక్కడైనా తన జాతీయతతో నిమిత్తం లేకుండా మానవులందరూ అనుభవింపగలగాలని అదే ప్రస్తుతం ఈ మానవ హక్కుల చట్టంచేసిన వారే తమ కిష్టంలేనివారు ఈ హక్కులను అనుభవించడానికి అడ్డుపడుచున్నారని మాజీ సుప్రీం కోర్టు చీఫ్‌జస్టిస్ శ్రీ కోకా సుబ్బారావు మొన్న ఇక్కడ లైన్సు క్లబ్బులో మాట్లాడుతూ అన్నారు.

ప్రజల దైనందిన శాంతిమయ జీవితంలో ప్రభుత్వాలు కలుగచేసు కోకుండా వుంటే మానవ హక్కులకు రాజ్యాంగబద్ధం సామాన్య మానవులకిచ్చిన పౌరసత్వ హక్కులను సవరణలద్వారా పార్లమెంటు. న్యాయస్థానాలకు పౌరసత్వ హక్కులను విచారించే హక్కులను రద్దు పరచవచ్చు ప్రజలంతా ఏకకంఠంతో ఎదిరించాలని, అలా ఎదిరించకపోతే దేశంలో ప్రజాస్వామికం సాంఘికన్యాయాలు లుప్తమైపోతాయన్నారు.

కృష్ణాజిల్లా రాజకీయ పాఠశాల ముగింపు

గన్నవరం, అక్టోబరు 24

గన్నవరం తాలూకా దావాజీగూడెంలో అక్టోబరు 13 వ తేదీనుండి 17 వ తేదీ వరకు కృష్ణాజిల్లా కమ్యూనిస్టు సమితి అధ్వర్యాన రాజకీయపాఠాల నిర్వహించబడింది. జిల్లా సమితి సభ్యులు తాలూకా సమితుల సభ్యులు మొత్తం 65 మంది పాఠశాలకు హాజరైనారు. శ్రీ యుతులు వేమూలపల్లి శ్రీకృష్ణ, ఏటుకూరి బలరామమూర్తి, నల్లపనేని గిరిప్రసాద్, దాసరి నాగభూషణరావులు అధ్యాపకులుగా కేంద్ర పార్టీ పంపిన నిలబడ్డ ప్రాతినిధికగా చివరి రోజుకు విచ్చేసి నిర్వహించారు. 17 వ తేదీన అంతర్జాతీయ కమ్యూనిస్టు పుర్వదినంపై చర్చను శ్రీ జె. యస్. ఆర్ ఆంజనేయులు సడిపారు. దావాజీగూడెం పార్టీ శాఖ పాఠశాలకు వర్షాని ఏర్పాట్లుచేసి జయప్రదం గావడానికి తోడ్పడింది.

ప్రజా సేవాదళ్ శిక్షణా శిబిరం

పశ్చిమగోదావరిజిల్లాలో

తాడేపల్లిగూడెం, అక్టోబరు 24

పశ్చిమగోదావరిజిల్లా "ప్రజాసేవాదళ్" శిక్షణా శిబిరం తాడేపల్లిగూడెంలో నవంబరు 3 వ తారీఖునుండి 15 వ తారీఖువరకు నిర్వహించుటకు తుది కార్యక్రమం రూపొందించబడింది.

అయా తాలూకా కమ్యూనిస్టు సమితులు తమకు నిర్ణయించిన కోటాల ప్రకారం శిక్షణపొందేవారిని 3 వ తేదీ ఉదయం 9 గంటలకు తాడేపల్లిగూడెం చందాలవారి జిల్లా కమ్యూనిస్టుసమితి సహాయ కార్యదర్శి శ్రీ ఇందుకూరి సుబ్బరాజు ప్రకటిస్తున్నాడు.

రేడియో

శనివారం అక్టోబరు 26

శక 1890 కార్తీక 4

విజయవాడ

357.1 మీ (840 కిలోసై.)

ఉదయం: 6.00 వందేమాతరం. ప్రసార విశేషాలు; 6.10 భక్తిరంజని: శ్రీ వేంకటేశ్వర సుప్రభాతం-హిందీ భజనలు; 6.40 అం. వా; 6.45 సూక్తిముక్తావళి; 6.50 పొలం పనులు; 7.00 తె. వా; 7.15 సంగీత శిక్షణ - దేశభక్తి గీతం; 7.30 పాలెల్లి; 8.00 అం. వా; 8.15 హిం. వా; 8.30 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు; 12.30 కార్మికుల కార్యక్రమం; 1.00 వాద్యబృందము; 1.30 అం. వా; 1.40 హిం. వా; 1.50 తె. వా; 20.0 వాతావరణ సూచన; ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.55 స్థానిక ప్రకటనలు; 6.00 అం. వా; 6.05 ప్రాంతీయ వార్తలు; 6.15 సంప్రదాయ కీర్తనలు - ఎస్. బాలమురళీకృష్ణ; 6.30 పండిట్ రవిశంకర్ - సితార్; 7.00 తె. వా; 7.15 పంటసీమలు; 7.45 కనువిప్పు - నాటిక; 8.00 కల్పలత; 8.30 రేడియో న్యూస్‌రీల్; 8.40 ప్రాదేశిక సుగం సంగీత్; 9.00 అం. వా; 9.15 ఢిల్లీనుండి రిలే; 9.30 అఖిలభారత సంగీత కార్యక్రమం; 11.00 అం. వా; 14.05 జన గణ మన - ప్రసార సమాప్తి.

హైద్రాబాద్ (ఎ)

405.4 మీ. (740 కిలో సై.)

ఉదయం: 6.30 వందేమాతరం; 6.40 అం. వా; 6.45 భక్తిరంజని - శ్రీ వేంకటేశ్వర సుప్రభాతం, స్తవం, మంగళం; 7.00 తె. వా; 7.15 శ్రీ వేంకటేశ్వరప్రవృత్తి గద్యం; 7.30 లయవిన్యాసం; 7.45 సంకీర్తనం; 7.55 సూక్తిముక్తావళి; 8.00 అం. వా; 8.15 హిం. వా; 8.30 వి. బాలసుబ్రహ్మణ్య భాగవతార్; 9.00 వాతావరణ సూచన - ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.00 ప్రాథమికపాఠశాల ఉపాధ్యాయులకు; 12.25 విరామ సంగీతం; 12.30 కార్మికుల కార్యక్రమం; 1.00 వి. బాలసుబ్రహ్మణ్యం భాగవతార్; 1.30 అం. వా; 1.40 చిత్రసీమ; 1.50 తె. వా; 2.00 వాతావరణ సూచన - చిత్రసీమ; 2.30 బాలానందం; 3.00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.55 స్థానిక ప్రకటనలు; 6.00 అం. వా; 6.00 ప్రాం. వా; 6.15 ఉర్దూలో కార్యక్రమం (హైద్రాబాద్ - కడపలు మాత్రమే); 6.25 ముఖ్య ప్రకటనలు; 6.30 వ్యావసాయిక విషయాలు; 7.00 తె. వా; 7.15 తెలుగుబాట; 7.30 చిత్రసీమ; 7.45 కనువిప్పు - నాటిక; 8.00 షేక్ హుస్సేన్ - క్లారినెట్; 9.00 అం. వా; 9.15 ఢిల్లీనుండి రిలే; 9.30 అఖిలభారత సంగీత కార్యక్రమం - నైనాదేవి - గాత్రం; 11.00 అం. వా; 11.05 హిం. వా; 11.10 వాతావరణ సూచన - జన గణ మన - ప్రసార సమాప్తి.

కడప

883.3 మీ. (900 కిలో సై.)

సా॥ 5.55 నుండి రాత్రి 10.40 వరకు శనివారములు మాత్రము

సా॥ 5.55 నుండి రాత్రి 11.10 వరకు

విశాఖపట్నం

322.6 మీ. (930 కిలో సై.)

సా॥ 5.55 నుండి రాత్రి 11.10 వరకు

హైద్రాబాద్ (బి)

288 మీ. (1060 కిలో సై.)

మధ్యాహ్నం: 2.00 చిత్రపటాలు; 2.10 ఉ. వా; 2.20 కన్నడ కార్యక్రమము; 2.45 మరాఠీ కార్యక్రమం; 3.10 ప్రసారసమాప్తి.

రాత్రి: 8.00 శాస్త్రీయ సంగీత్; 8.30 రేడియో న్యూస్‌రీల్; 8.40 శాస్త్రీయ సంగీత్; 8.50 నగరవాణి; 9.00 చిత్రపటాలు; 9.15 ఉ. వా; 9.30 ఉర్దూలో కార్యక్రమము; 10.00 పాశ్చాత్య సంగీతం; 10.30 జన గణ మన - ప్రసార సమాప్తి.

మద్రాసు - (బి)

2111.3 మీ. (1420 కిలో సై.)

ఉదయం: 6.55 వందేమాతరం, మంగళ ధ్వని; 7.00 తె. వా; 7.15 సంగీతమంజరి - డి. కె. పట్టమ్మాళ్; 7.30 మద్రాస్ ఎ పట; 8.00 అం వా; 8.15 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 1.00 పాశ్చాత్య సంగీతం; 1.40 అం. వా; 1.40 హిం. వా; 1.50 తె. వా; 20.00 ప్రసార సమాప్తి.

211.3 మీ. (1420 కిలో సై.)

[సా॥ 5.30 నుండి 6.05 వరకు 60.78 మీటర్లపై మాత్రమే]

సాయంత్రం: 5.30 పాశ్చాత్యసంగీతం; 6.00 అం. వా; 60.5 ప్రాంతీయ వెంబడి సమ్; 6.30 రసమయి; 7.00 తె. వా; 7.15 పాటల

విశాలాంధ్ర

1968, అక్టోబరు 25 శుక్రవారం

ఐక్యరాజ్య సమితి

ఐక్యరాజ్య సమితి ఏర్పడి 23 ఏండ్లయింది. కాగా ఏ ఆశయాల సాధనకై ఆ సంస్థ ఏర్పడ్డదో, ఆ లక్ష్యం మాత్రం - సామ్రాజ్యవాద దురాక్రమణను ఎక్కడి కక్కడ నిరోధించాలనే లక్ష్యం, నేటికీ నెరవేరలేదు.

రెండో ప్రపంచ యుద్ధానికి కారణం హిట్లర్ నాజీజం యూరప్‌లో జరిపిన దురాక్రమణ. దానికితోడు జపాన్‌లోను ఫాసిస్టుశక్తులు చేతులు కలిపాయి. ఈ దుష్టకూటమిని, మిత్రరాజ్యాలు సమైక్యంగా ఓడించాయి. ఇందులో అపారమైన కష్టనష్టాలు భరించింది సోవియట్ యూనియన్. రెండుకోట్లకు పైగా సోవియట్ పౌరులు ఆత్మ బలిదానం చేసి, నాజీ ముష్కరులను సర్వనాశనం చేశారు.

మూడో ప్రపంచ యుద్ధం తిరిగి రాకూడదనే ఆకాంక్ష ఆనాడు సర్వత్రా వ్యక్తమైంది. కొన్ని నిర్దిష్ట సూత్రాలకు కట్టుబడి, అగ్రరాజ్యాలు, సమైక్యంగా వ్యవహరించటం అందుకు అవసరమని గుర్తించబడ్డది. ఆ ప్రాతిపదికపైననే ఐక్యరాజ్యసమితి ఏర్పడ్డది.

కాని గత 23 ఏండ్లుగా - ముఖ్యంగా గత పది సంవత్సరాలుగా అమెరికన్ సామ్రాజ్యవాదులు తమ తొత్తు రాజ్యాల అండదండలతో ఐ. రా. స. పై పెత్తనం సంపాదించి ఆ సంస్థను నిర్వీర్యం చేశారు.

వియత్నాంలో అమెరికా ప్రత్యక్షంగా దురాక్రమణ యుద్ధం సాగిస్తున్నది. ఇది కూడదని ప్రపంచంలోని పలుదేశాలు అభిప్రాయ పడుతున్నా, అట్టి తీర్మానం ఐ. రా. స చే ఆమోదించబడకుండా అమెరికా అడ్డు తగులుతున్నది. ఐ.రా.స లో మెజారిటీ దేశాలు, వియత్నాంలో అమెరికా దురాక్రమణను ఖండించగలవని ఆశాభావం వ్యక్తంచేసిన ప్రధాన కార్యదర్శి ఊతాంట్‌పై ఒత్తిడి తెచ్చి, తిరిగి ఆ ప్రస్తావనే రాకుండా అమెరికా చేస్తున్నది. ఐ. రా. స ను తన జేబు సంస్థగా మార్చుకోవాలని కుట్రలు పన్నుతున్నది.

ఈ కుట్రలను ఖండించి, ఐక్యరాజ్య సమితిని తిరిగి శక్తివంతంగా రూపొందించటం ఎలా అనేదే నేటి సమస్య. నేటి వార్షికోత్సవ సందర్భంలో ప్రతిశాంతి ప్రియులు ఆలోచించవలసిన అంశం ఇదే.

వియత్నాంలో అమెరికా జరుపుతున్న దురాక్రమణయుద్ధం నేటి ప్రపంచ ఉద్రిక్తతకంతకూ మూలం, కీలకం. ఇది కేవలం వియత్నాంపైన మాత్రమే కాక యావదాసియా పైన తిరిగి తన పెత్తనం స్థాపించాలని అమెరికా సాగిస్తున్న కుట్రలకు తార్కాణం.

కీలుబొమ్మ ప్రభుత్వాలను అధికారంలో నిలబెట్టడానికి వియత్నాంలో అమెరికా జరుపుతున్న పాశవిక హత్యాకాండ చరిత్రలోనే కనీవినీ ఎరుగని దారుణ స్వరూపంలో ఉంది. రెండవ ప్రపంచ యుద్ధంలో మొత్తం ఎన్ని బాంబుదాడులు జరిగాయో, అంతకు రెట్టింపు బాంబులను ఉత్తర వియత్నాంపై అమెరికా కురిపించింది.

ఈ బాంబుదాడులను నిర్నిబంధంగా బేషరతుగా ఆపుచేస్తే శాంతి చర్చలు సాధ్యమని ఉత్తర వియత్నాం ప్రభుత్వం పదేపదే ప్రకటిస్తూ వుంది. అందుకు ప్రాతిపదికగా నూటికి 90 శాతం ప్రాంతంపై బాంబుదాడులను విరమిస్తున్నట్లు అమెరికా ప్రకటించింది. పూర్తివిరమణ విషయమై చర్చించటానికి అంగీకరించింది.

అందుకే ఆరు నెలలుగా పారిస్‌లో శాంతి చర్చలు జరుగుతున్నాయి.

ఐనా అమెరికా తన మాటను ఉల్లంఘించి, బాంబుదాడుల విరమణకు ఎదురు షరతులు విధిస్తున్నది కనుకనే, పారిస్ చర్చలలో ఎట్టి పురోగతి సాధించబడలేదు.

ఉత్తర వియత్నాంపై అమెరికా బాంబు దాడులను బేషరతుగా శాశ్వతంగా విరమించినాడు వియత్నాం సమస్య సైనిక రంగంనుండి రాజకీయ వేదికపై చర్చనీయాంశంగా మారగలదు. ఒక్క వియత్నాంలోనే గాక, యావత్ప్రపంచంలోనూ, ఉద్రిక్తత సడలింపుకు మార్గం సుకరం కాగలదు.

అమెరికా సామ్రాజ్యవాదుల దురాక్రమణ పన్నాగాలను సైనిక రంగంలో వియత్నాం వీరప్రజ ఓడిస్తున్నది. దాంతో పాటు ప్రపంచ ప్రజానీకం, శాంతిశక్తులు, సమైక్యంగా అమెరికాపై ఒత్తిడి తీసుకు రావటంవల్లనే, అసలు పారిస్ చర్చలకు అమెరికా అంగీకరించింది. అదేరకమైన ఒత్తిడి మరింత హెచ్చుగాను, సమైక్యంగాను వ్యక్తం చేయటం ద్వారా, వియత్నాంపై బాంబుదాడుల విరమణకు అమెరికా అంగీకరించేటట్లు చేయటం నేటి కర్తవ్యం.

భారత ప్రభుత్వానికి ఈ విషయంలో ప్రత్యేక బాధ్యత ఉంది. అంతర్జాతీయ కంట్రోలు కమిషన్‌కు భారత దేశం అధ్యక్షురాలు. తటస్థ రాజ్యాలలో పెద్దది. అట్టి భారత ప్రభుత్వం ఎట్టి ఊగిసలాటలు లేకుండా, తన వైఖరిని స్పష్టంచేయాలి.

భారత ప్రజావాంఛను ఐ. రా. సలో ప్రధాని ఇందిరా గాంధి సాధారణ రూపంలో వ్యక్తం చేశారు. కాని అది చాలదు మరింత సమర్థవంతంగా అమెరికా దురాక్రమణ పథకాలను అన్ని రూపాలలోనూ ప్రతిఘటించడానికి భారత్ సంసిద్ధం కావాలి!

భారత ప్రభుత్వం ఆ విధంగా కృషి చేసేటట్లు పత్తిడిచేయవలసిన బాధ్యత భారత ప్రజానీకంపై వుంది.

ఐ రా స వార్షికోత్సవ సందర్భంలో అదే భారత ప్రజ దీక్ష.

'వ్యవసాయ కార్మికుల మాగ్నకార్టా'

నవంబరు 1 ప్రదర్శనలపై ఎల్లమందారెడ్డి వివరణ

(విశాలాంధ్ర విలేకరి)

అంబాజీపేట, అక్టోబరు 24

నవంబరు 1 ఉద్యమాన్ని జయప్రదం చేసేందుకు కోటాలు తీసుకునేందుకై ఈ నెల 17న తూర్పు గోదావరి జిల్లా అంబాజీపేటలో జిల్లా వివిధ ప్రాంతాల నుండి 80 మంది వ్యవసాయ కార్మిక కార్యకర్తలు సమావేశమైనారు. జిల్లాలో 63 గ్రామాల్లో ప్రచారంచేయటానికి, 21 గ్రామాల్లో సంఘ నిధికై వరి కోతల కార్యక్రమాన్ని చేపట్టటానికి నిర్ణయాలు తీసుకున్నారు. ప్రదేశ్ వ్యవసాయ కార్మికసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ గుజ్జుల ఎల్లమందారెడ్డి ఆ సమావేశంలో మాట్లాడుతూ మోగా మహాసభ ఆమోదించిన కోర్కెల పత్రం బ్రిటన్‌లో ఆలివర్ క్రాంవెల్ ప్రకటించిన మాగ్నకార్టా పత్రం వంటిదని, అంతటి విప్లవకరప్రాధాన్యం ఈ పత్రానికి ఉందని ఉద్ఘాటించారు.

వ్యవసాయ కార్మికోద్యమంలో అపూర్వమైన కదలిక వ్యక్తమౌతున్నట్లు సమావేశంలో కార్యకర్తల నివేదికలద్వారా వెల్లడైంది.

తూర్పుగోదావరిజిల్లా వ్యవసాయకార్మిక సంఘ కార్యవర్గ సభ్యుల ముఖ్యకార్యకర్తల సమావేశం అక్టోబరు 17 వ తేదీ అంబాజీపేటలో అమలాపురం తాలూకాసంఘాధ్యక్షుడు శ్రీ సూరన్న గారింటివద్ద జరిగింది. జిల్లా సంఘాధ్యక్షుడు శ్రీ నీతిపూడి గణపతిరావు అధ్యక్షత వహించారు. జిల్లాలోని ఆరు తాలూకాలనుండి 80 మంది ముఖ్య కార్యకర్తలు సమావేశానికి హాజరయ్యారు.

సమావేశంలో ప్రధానోపన్యాసం గావించిన శ్రీ ఎల్లమందారెడ్డి మోగాలో జరిగిన అఖిల భారత వ్యవసాయ కార్మిక ప్రథమ మహాసభ నిర్ణయాలను వివరించారు. వివిధ రాష్ట్రాలలోని వ్యవసాయ కార్మికుల పరిస్థితులను సమీక్షించి వ్యవసాయ కార్మికోద్యమానికి అఖిలభారత స్థాయిలో రాజకీయ రూపంలో స్వభావం, చైతన్యం సంపాందించుకోవాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పారు. ఉత్తర ప్రదేశ్ లాంటి చోట్ల ఇప్పటికీ సాగుతున్న బానిసత్వాన్ని పేర్కొన్నారు. బీహార్‌లోని 'హల్వాయీ' 'పరిస్థితి' బెంగాల్లో నామూల పద్ధతులవల్ల వ్యవసాయ కార్మికుల పరిస్థితి ఎంత నికృష్టంగా వున్నదీ తెలిపారు.

రాజకీయవ్యవస్థపై బ్రిటన్‌లో ఆలివర్ క్రామ్‌వెల్ ప్రకటించిన 'మేగ్నకార్టా'ను పేర్కొని, వ్యవసాయ కార్మికుల నికృష్ట పరిస్థితులను చక్కబడేసేందుకు అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం రూపొందించిన కోర్కెల పత్రాన్నివివరిస్తూ ఇలా అన్నారు.

"వ్యవసాయ కార్మికులు నవంబరు 1 న ప్రభుత్వానికి అందజేసే కోర్కెల పత్రం 'మేగ్నకార్టా' అంతటిది కాకపోయినా అలాంటిదే. నవంబరు 1 ఉద్యమ ప్రాముఖ్యత ముందుగా అర్థం కాకపోవచ్చు. దానికిగల ప్రాముఖ్యతను మనం చెప్పలేక పోవచ్చు. 1926 లో తొలియ పతాకాన్ని కాంగ్రెస్ ఎగురవేసిన తందంగా ఈ పువ్వుమానికిగల ప్రాముఖ్యతను గురించి మనం వివరించలేక పోవచ్చు. వ్యవసాయ కార్మికుల ముఖ్య సమస్యలను ప్రతిబింబించే ఈ కోర్కెల పత్రానికి ఒక ప్రత్యేకత వుంది.

ఇందులో చూపబడిన లెక్కలు, పేర్లొన్న అంతెలు మనకల్పనలుకావు. వూహలూకావు. అవి ప్రభుత్వంచే ప్రకటింపబడినవి. పంపకం చేయుటకు అనువైన భూమి దేశం మొత్తం మీద దాదాపు 90 లక్షల ఎకరాలు, బంజర్లు 10 కోట్ల ఎకరాలు వున్నాయని ప్రభుత్వ లెక్కలే తెల్పుతున్నాయి. కోర్కెల పత్రంలో ఆ వివరాలనే పేర్కొనడం జరిగింది. నవంబరు 1 న ప్రభుత్వానికి అందజేసే కోర్కెల పత్రంలో మిగులు భూమిని, బంజర్లను పంచాలనీ, కూలి రేట్లు పెంచాలనీ, ఇండ్లస్థలాలు ఇవ్వాలనీ, నిరుద్యోగం పోవాలనీ, అప్పులు నామలు నుండి విముక్తి కలిగించాలనీ, ధాన్యం బారగా అందించాలనీ, అంటుదోషం రూపుమాపాలనీ, '72 తో రద్దయే రిజర్వేషన్ పొడిగించబడాలనీ కోర్కెలు వుండగలవు. ఈ కోర్కెల పత్రానికి స్థానికంగా వున్న సమస్యలను కూడా జోడించి అన్ని తాలూకా కేంద్రాలలోనూ ప్రభుత్వాధికార్లకు అందజేయాలి. ఈ ఉద్యమాన్ని గుంటూరు, కృష్ణా, పశ్చిమగోదావరి జిల్లాలలో బాగా కేంద్రీకరించాలని నిర్ణయించాం.

అందుకు అనుగుణ్యంగా గుంటూరు 10, కృష్ణా 9 పశ్చిమ గోదావరి 9 కేంద్రాలలో ఉద్యమాన్ని సాగించడానికి, గుంటూరు 106, కృష్ణా 105, పశ్చిమగోదావరి 100 గ్రామాలలో కేంద్రీకరించి పనిచేయాలని నిర్ణయం చేయడం జరిగింది. గుంటూరుజిల్లాలోని 43 గ్రామాలలో కోతలద్వారా సంఘ నిధిని సమకూర్చుకొనేందుకు నిర్ణయం తీసికొన్నారు. అదే విధంగా ఇతర జిల్లాలలో కూడా నిర్ణయాలు తీసుకొనబడతాయి. వ్యవసాయ కార్మిక వుద్యమం లోపల రాష్ట్ర సంఘం అనుభవరీత్యా సంఘ సభ్యత్వం దృష్ట్యా భారత దేశం మొత్తంగానే మొదటిది. మన రాష్ట్ర సంఘానికిగాను 60 వేల సభ్యత్వముంది. చారిత్రాత్మకమైన కూలి దండను నడిపాం. కనీస కూలి చట్టాన్ని సాధించుకొన్నాం. మనవుద్యమానికి రాజకీయ రూపం ఇచ్చి సమీకృతంగా సుసంఘటితమై పోరాటంనడపాలి. అన్ని తాలూకా కేంద్రాలలోనూ కొర్కెల పత్రాన్నిఅందజేయాలి. పెద్ద ఎత్తున ప్రచారం సాగించాలి, ప్రదర్శనలు చేయాలి. సంఘ నిధికిగాను కొన్ని గ్రామాలను ఎన్నుకొని కోతల కార్యక్రమం చేపట్టాలి. కోర్కెల పత్రానికి స్థానిక సమస్యలను కూడా జోడించాలి" అన్నారు.

అనంతరం జిల్లా సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ దేవదానం మాట్లాడుతూ జిల్లాలోని వ్యవసాయ కార్మిక ఉద్యమాన్ని వివరించారు. రాజోలు, అమలాపురం, కొత్తపేట, రామచంద్రపురం, పిఠాపురం, కాకినాడ తాలూకాలలో నవంబరు 1 ఉద్యమ కార్యక్రమాన్ని నెరవేర్చే అవకాశాలు వున్నాయన్నాడు. రాజోలుతాలూకాలో తీసుకొనే కార్యక్రమాన్ని వివరించారు. ఆయా తాలూకాలలో నవంబరు 1 ఉద్యమం జయప్రదం అయ్యేందుకుగల అవకాశాలను వివరిస్తూ శ్రీయుతులు ఎస్. సత్తిరాజు (రామచంద్రపురం), బొక్కా జనార్దనరావు (అమలాపురం), పడ్డి మోహనరావు (కొత్తపేట), సి. హెచ్. చిన్న (పిఠాపురం), తనుపు చినవీరాస్వామి ప్రభృతులు ప్రసంగించారు.

జిల్లా కమ్యూనిస్టు నాయకుడు శ్రీ అల్లూరి వెంకట్రామరాజు మాట్లాడుతూ జిల్లాలో 4, 5 వందల గ్రామాలలో వ్యవసాయ కార్మిక ఉద్యమం నిర్మించుకోవాలనీ అన్నారు.

చర్చలో పాల్గొన్న ప్రతినిధుల అభిప్రాయాలను సమీక్షించి శ్రీ దేవదానం ఈ జిల్లాలో నవంబరు 1 ఉద్యమ సందర్భంగా 63 గ్రామాలలో ప్రచారం సాగగలదని, 28 గ్రామాలలో కేంద్రీకరణ చేయబడగలదని, సంఘ నిధికై 21 గ్రామాలలో కోతల కార్యక్రమం తీసుకొనబడగలదనీ అన్నారు.

అమలాపురం తాలూకా కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ చింతపల్లి కృష్ణమూర్తి మాట్లాడుతూ దూరభారాన్ని లెక్కించక సమావేశానికి విచ్చేసిన శ్రీ ఎల్లమందారెడ్డికి, ఫ్లూజ్వరాలు మున్నగవాటితో బాధపడుతున్నా సమధికోత్సాహంతో సమావేశంలో పాల్గొన్న కార్యకర్తలకూ ఆహ్వాన సంఘం తరుపున కృతజ్ఞతాభి వందనాలు తెలిపారు. అధ్యక్షుడు శ్రీ నీతిపూడి గణపతిరావు వందన సమర్పణతో సమావేశం జయప్రదంగా ముగిసింది.

లేఖలు

"రేపల్లె తాలూకాకు పంచదార కోటా పెంచాలి"

సంపాదక మహాశయా!

గుంటూరుజిల్లా రేపల్లె తాలూకాకు పంచదార కోట చాలా తక్కువగా వున్నది. రేపల్లె తాలూకాకు సరిహద్దున ఉన్న తెనాలి తాలూకాను పోల్చిచూస్తే చాలా తక్కువ. తెనాలి తాలూకాకు 500 క్వింటాల్సు ఉంటే రేపల్లె తాలూకాకు 198 క్వింటాల్సు యిస్తున్నారు. తెనాలి తాలూకా జనాభా నాల్గులక్షలు. మెయిన్ గ్రామాలు 93 ఉన్నవి. రేపల్లె తాలూకా జనాభా రెండు లక్షల ముప్పయి అయిదు వేలు ఉన్నారు. మెయిన్ గ్రామాలు 61 ఉన్నవి. ఏ నిష్పత్తి ప్రకారము చూసిన రేపల్లె తాలూకాకు రావలసినంత పంచదార కోటా వచ్చుటలేదు.

కోటాలో రేపల్లె మున్సిపాలిటీకి 53 క్వింటాల్సు. భట్టిప్రోలు; అద్దెపల్లి; అయిలవరం అర్బన్ ఏరియాకు 15 క్వింటాల్సు; గ్రామాలకు 114 క్వింటాల్సు; స్టేండింగ్ పర్మిట్లుకు 16 క్వింటాల్సు తహశీలుదారుగారు సప్లయి చేస్తున్నారు.

గ్రామీణ ప్రాంతాలు తాలూకానందు ఉన్న రెండు బ్లాకులలోను దాదాపు 85 పంచాయితీలుగా ఉన్నవి. కావున ఏ పరిస్థితుల లోను, ఏ నిష్పత్తి ప్రకారమైనా యింకా 100 క్వింటాల్సు రావలసివున్నది. ప్రస్తుతం వ్యవసాయ కార్మికులకు పేద ప్రజానీకానికి పంచదార పంచుటలేదు. వారు జ్వరము వచ్చినతహశీలుదార్ పద్దకు రావలసినఅవసరం కలుగుచున్నది. కాన జిల్లాకలెక్టరుగారు జిల్లా కోటాను పెంచుటకు కృషిచేసి మా తాలూకాకు నిష్పత్తిప్రకారం రావలసిన కోటాను కేటాయించవలెనని కోరుచున్నాము.

ఇట్లు

మేకా కోటేశ్వరరావు, కార్యదర్శి తాలూకా కమ్యూనిస్టుసమితి. డా॥ రియాఉద్దీను, తాలూకా కార్యవర్గ సభ్యుడు, రేపల్లె.

నవంబరు 1 న వ్యవసాయ కార్మికుల కోర్కెల దినం

దేశమంతటా వ్యవసాయ కార్మికుల కోర్కెల దినాన్ని 1968 నవంబరు 1వ తేదీన జరపండి.

తహశీల్‌దారు కార్యాలయం వద్దగానీ, సబ్ డివిజన్‌ల వద్దగాని జిల్లా హెడ్‌క్వార్టర్ల వద్దగానీ, అనుకూలాన్నిబట్టి ప్రదర్శనలు ఊరేగింపులు జరపండి.

కోర్కెల పత్రాలను రాష్ట్రాల ముఖ్యమంత్రులకు, అధ్యక్ష పాలనవున్న రాష్ట్రాలలో గవర్నరుకు అందచేయండి.

ఇప్పటినుండే సన్నాహాలు చేయండి.

ప్రదర్శనలు, ఊరేగింపులు, రిపోర్టులను పత్రికలకు ఢిల్లీలోని మన కార్యాలయానికి పంపండి.

గురుప్రసాద్,
ప్రధాన కార్యదర్శి
అఖిల భారత షేత్ మజ్దూర్ యూనియన్
4/7 అసఫ్ అలీరోడ్, న్యూఢిల్లీ.

పాల సేకరణ కేంద్రం స్థాపనకై విజ్ఞప్తి

నూజివీడు, అక్టోబరు 24

నూజివీడుతాలూకాలో పాలసేకరణ కేంద్రాన్ని స్థాపించవలసిందిగానూ, వ్యవసాయమునకుపయోగించు చెరువు లోతట్టులలో ప్రభుత్వం ఖర్చు పై బోరింగులు వేయించాలనీ, మూడు సంవత్సరాలుగా వర్షాభావ ప్రాంతంగావున్న నూజివీడు తాలూకాలో కరెంటు మోటార్లకు కనీస హామీని రు. 35/- లనుండి రు. 50/- లకు పెంచరాదనీ నూజివీడు పంచాయతీ సమితి సర్వసభ్య సమావేశం తీర్మానించింది. అక్టోబరు 14 న సమితి సమావేశం సమితి అధ్యక్షులు శ్రీ ఆళ్ళ అప్పారావు అధ్యక్షతన జరిగింది.

పాలకొల్లు చెరకు రైతుల సమావేశం

నర్సాపురం, అక్టోబరు 24

పశ్చిమగోదావరిజిల్లా పాలకొల్లు సహకార చక్కెర ఫ్యాక్టరీ రైతుల సమావేశం ఈనెల 11 వ తేదీన ఫ్యాక్టరీ ఆవరణలో జరిగింది.

టన్ను చెరుపరేటు రు. 125 లు వుండాలని, కాల్వ మరమ్మత్తుల పేరుతో 1969 మార్చి31 వతేదీని నీటినిబంధ చేసినఅపారమైన నష్టానికి రైతుల్ని గురిచేయవద్దని ప్రభుత్వాన్ని కోర్తూ తీర్మానాలు చేశారు. (వి.వి.)

పట్టాభూమిని కాజేసేందుకు భూస్వామి యత్నం

బూర్గుంపాడు తాలూకా అశ్వాపురంలో సంఘటన: న్యాయం కలుగచేయమని రైతుల అభ్యర్థన

ఖమ్మం, అక్టోబరు 2

ఖమ్మం జిల్లా, బూర్గుంపాడు తాలూకా అశ్వాపురం గ్రామంలో 30 సంవత్సరాల నాడు నైజాం పరిపాలనా కాలంలో గెట్టు నెంబరు 400/32 502 యకరముల మరి తంటల భూమి రైతులు పెట్టుకున్న దరఖాస్తుల ఫలితంగా తలా 10 యకరాల చొప్పున 50 మంది రైతులకు 1348 ఫసలీలో పట్టా అమలు చేయబడింది. అనాడు ఆ ప్రాంతమంతా కీకారణ్యంగా వున్న ప్రదేశాన్ని రైతులు అనేక వ్యయప్రయాసలకోర్చి చెట్టూ, పుట్టా త్రవ్వుకొని సేద్యంచేస్తూ ప్రభుత్వం వారికి శిస్తు దస్తులు చెల్లిస్తూ వచ్చారు. కొంతకాలానికి కొందరు రైతులు చనిపోవడం, మరి కొందరు వెళ్ళిపోగా మిగిలిన వారంతా భూములు అంటిపెట్టుకొని జీవిస్తూవున్నారు. భూములు వదలి వెళ్ళిపోయిన వారి స్థానంలో స్థానిక కోయలు ఇతర చెనుకబడిన కులాలవారు ఆ భూములనే ఆక్రమించుకొని గత 20ఏండ్లుగా బజ్జా కలిగి భూమి శిస్తు చెల్లిస్తూ వున్నారు.

రెవిన్యూ రికార్డుల్లో తప్పుడు సృష్టి

సదరు భూమి మొత్తం గెట్టు నంబరు 502 యకరాల ఏకఖండంగా వున్న ఫలితంగా 50 మంది రైతులకు ఒకేసారి పట్టా అమలు అయినందున ఎవరి భూమిని వారికి పేరుచేసి గ్రామరికార్డులలో నమోదుచేయడానికి బదులు యీ రైతుల్లో పలుకుబడి కలిగిన దొపాటి అనంతయ్య అనే వ్యక్తిపేరు ముందుగా వ్రాసి వగైరా 50మంది పట్టా అని కొన్ని సంవత్సరాలుగాను శ్రీ అనంతయ్యతో పాటుగా మరొక 4-5 రైతులుపేర్లు చూపుతూ వగైరా అని మరికొంత కాలంపాటు పహాణీ రికార్డులో గ్రామ పట్వారీలు నమోదుచేస్తూ వచ్చారు.

వాస్తవంగా శ్రీ దొపాటి అనంతయ్య అనే పేరు కలిగిన రైతు ఆ గ్రామంలో ఏనాడూ లేదు.

వారు ఆ గ్రామానికి 16 మైళ్ళ దూరంలో వున్న రెడ్డిపాలెం గ్రామంలో పలుకుబడి కలిగిన భూస్వామిగా వున్నారు. అనాడు అశ్వాపురం గ్రామంలో రైతులందరితో పాటుగా ఇతని వాటాకు రాబడిన 10 యకరాల భూమిని కూడా వారు ఏనాడూ సేద్యం చేసి ఎరుగరు.

1953-54 సంవత్సరంలో రైతుల భూములు బజ్జాను దృవపరస్తూ తెలంగాణా ప్రాంతంయావత్తు తయారు చేయబడిన "కాసారసహజీ"లోకూడా రైతుల అమాయకత్వాన్ని పురస్కరించుకొని పట్వారీ హక్కుల రికార్డులో నమోదు చేయకుండా దానిలో కూడా దొపాటిఅనంతయ్య వగైరా" అనే పేరుతోనే నమోదు చేయడం జరిగింది. హైదరాబాద్ కౌలుదారీ భూసమతాల చట్టం ప్రకారంగా చూచినప్పటికీ ఒకే వ్యక్తి క్రింద ఇంత భూమి వుంటానికి వీలులేదనే నిబంధనలను సహితం పాటించకుండా అరికార్డును చట్ట విరుద్ధంగా కూడా తయారు చేయబడింది.

అనేక సంవత్సరాలుగా రైతులు శ్రమ చేసిన పరితంగా యీనాడు ఆ భూమి మిక్కిలి సారవంతమయి గొప్ప విలువకలిగి సమృద్ధిగా పంటలు పండుతుండగా కన్నెర్ర అయిన ఈ భూస్వామి రికార్డుద్వారా యీ భూమిపైన తనకు సర్వహక్కులు సంక్రమించాయని అమాయక కోయ రైతులను బెదరించి కొంత భూమిని అమ్మజూపి ఇప్పటికి 10 వేల రూపాయిలు వసూలు చేసినట్లుగా వదంతులు వ్యాపించాయి.

ఏనాడూ యీ భూమి మొగమైనా ఎరుగని యీ భూస్వామి అనాదిగా హక్కు భుక్తంగా అనుభవిస్తూ శిస్తులు చెల్లిస్తున్న రైతులను బెదిరించి డబ్బు కాజేయడం అన్యాయమని రైతులకు తగిన న్యాయం చేకూర్చవలసిందిగా అడ్డీలు పంపుచున్నారు.

అదే భూమిలో బజ్జా కలిగివున్న రైతు శ్రీ మందలపు వెంకటేశ్వరరావు కొత్తగూడెం సబ్‌కలెక్టర్ మరియు బయ్యం కలెక్టరుగారలకు యీ నెల 17 వేదినాడు అర్జీలు పంపుచున్నారు.

విద్యార్థి ఫెడరేషన్ కార్యకర్తల సమావేశం

తాడేపల్లిగూడెంలో

తాడేపల్లిగూడెం, అక్టోబరు 24

ఆంధ్రప్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్ ఇచ్చిన పిలుపు ననుసరించి జరుగుతున్న ఆందోళన వారంలోనూ, ఆ తదుపరి విద్యార్థులెదుర్కొంటున్న తక్షణసమస్యల్ని ప్రచారంచేసి వారిని సంఘటితం చెయ్యాలని, దీనికై విద్యార్థుల్లో విరివిగా కరపత్రాలను పంచాలని, సమావేశాలు చెయ్యాలని నిన్న యిక్కడ జరిగిన తాడేపల్లిగూడెం పట్టణ విద్యార్థి ఫెడరేషన్ కార్యకర్తల సమావేశం నిర్ణయించింది.

ఈ సమావేశానికి రాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ డి. వి. ఎస్. వర్మ, కార్యవర్గ సభ్యుడు శ్రీ యమ్. శ్రీనివాస్ హాజరయ్యారు. శ్రీ వర్మ నిరుద్యోగ సమస్య తీవ్రతను వివరిస్తూ మూసుపంతవర్ష ప్రణాళికలలో అది పెరిగి పెద్దదై విస్ఫోటనమైంటు స్థాయికి చేరిందని దాంతో విద్యార్థుల భవిష్యత్తు నిరాశాజనకంగా తయారైందని, దానికితోడు విద్యార్థులు అనేక సమస్యల్ని ప్రతినిత్యం ఎదుర్కొంటున్నారని వివరిస్తూ ఉజ్వల భవిష్యత్తుకు సంఘటిత ఆందోళన తప్ప మార్గంలేదని. అకర్తవ్య నిర్వహణకు కార్యకర్తలంతా తమశ్రమాహంకారకదలాలన్నారు

చీరాలలో ఆమరణ నిరశన దీక్ష:

అధిక పన్ను వసూళ్ళకు నిరసనగా

చీరాల, అక్టోబరు 24

గుంటూరు జిల్లా చీరాల మునిసిపల్ మార్కెట్టులో పరకులనుండి పన్నులను దారుణంగా వసూలు చేస్తున్నందుకు నిరసనగా అక్టోబరు 25 నుండి ఆమరణ నిరశనదీక్ష ప్రారంభించాలని నిర్ణయించినట్లు చీరాల మార్కెట్లు వ్యాపారస్తుల సంఘ అధ్యక్షులు శ్రీ చిట్రా కోటేశ్వరరావు ఈ క్రింది ప్రకటనలో తెలియజేశారు.

చీరాల మున్సిపల్ కాంట్రాక్టరు పద్ధారావులు గత 7 మాసములుగా తమ ఆమోదమును పొందిన గెజిట్‌లో నిర్ణయించిన రేట్లకంటె అదనంగా దౌర్జన్య వర్యలతో ఈ క్రింద తెలియనరచిన విధంగా వసూలు చేయుచున్నారు.

కూరగాయల షాపు 1 కి 0-50 పైసలు వసూలు చేయవలసియుండగా 0-00 పైసల నుండి రు. 1-00 వరకు వివిధ రకములుగా తన యిష్టమొచ్చినట్లు వసూలు చేస్తున్నాడు.

అదే వ్యాపారస్తుల వద్ద నుండి గేటు వద్ద కూరగాయల మార్కెట్టులోనికి అమ్ముకొనుటకు తెచ్చుకున్నందులకు బస్తా 1 కి 0-30 పైసలు చట్ట విరుద్ధంగా రెండవ పన్ను వసూలు చేస్తున్నాడు.

ఊరుబైట పాటియాకుల పాళములో కూరగాయలు, కారం వగైరా అమ్ముకొనే స్త్రీల నుండి చదరపు గజం 15 0-15 పైసలు వసూలు చేయవలసి యుండగా 0-30 పైసల నుండి 0-50 పైసల వరకు వసూలు చేయుచున్నారు.

చేపలు అమ్ముకొనువారి వద్ద బుట్ట 1 కి 0-25 పైసలు వసూలు చేయవలసియుండగా, 0-50 పైసల నుండి రు. 2-00 ల వరకు వసూలు చేస్తున్నారు. వాస్తవానికి గత 7 మాసములనుండి వారి వద్ద వసూలుచేసిన సొమ్ము గెజిట్ ప్రకారం వచ్చే 3 సంవత్సరముల వరకు సరిపోతుంది.

ఇదే విధముగా గజిట్‌లోలేని ఎన్నో రకముల అక్రమ వసూళ్లను కాంట్రాక్టరు జరుపుచున్నారు. గతములో ఎన్ని అర్జీలను పెట్టుకున్నప్పటికీ చీరాల మునిసిపాలిటీ వారు కాంట్రాక్టరుపై విచారణ జరపడంగాని, చర్యలుగాని గైకొనలేదు. అక్రమ చర్యలు అరికట్టలేదు.

కనీస గెజిట్ రేట్లను తెలియపర్చే నోటీస్ బోర్డు కూడా మార్కెట్టువద్ద వేయలేదు. మార్కెట్టులో లైటింగ్ ఆరోగ్యసూత్రములు పారిశుధ్యము, మంచినీటి సంపుగాని లేవు. గెజిట్ పబ్లికేషన్‌కు ముందే 1968 జనవరి 22 వ తేదీన మునిసిపాలిటీవారికి పాత గెజిట్‌లో వివాదగ్రస్తంగా వున్న అంశములను గూర్చి సదుద్దేశ నివేదనముతో గెజిట్ ప్రకటన చేయవద్దని ఒక అర్జీ పెట్టుకొని యున్నాము. కాని ఈరోజువరకు దానికి సమాధానం లేదు.

లేఖకు మించిన అర్జీలను మునిసిపాలిటీ వారికి పై అధికారులకు పెట్టుచున్నప్పటికీ వీరి వైఖరి చర్యలు లేనందున గత్యంతరము లేని పరిస్థితిలో అక్టోబరు 25వ తేదీరోజున పైకోరినట్లు చట్టప్రకారం మహమ్మదీయులమైన మేము సంఘటిత తరపున అక్టోబరు 25వ తేదీ ఉ॥ 6-00 గంటలనుండి శ్రీ చదలవాడ కోటేశ్వరరావు, బి. వెంకటేశ్వరరావు, పి. బాలిరెడ్డి నాధం ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించాలని నిర్ణయించుకుంటిమి.

ముఖాముఖి

కృష్ణా పుష్కరాలు ముగిశాయి. అధికారులు చేసుకున్న అందనాల మేరకు కాకపోయినా లక్షమంది యాత్రికులు పుష్కరస్నానాలు చేయడానికి వచ్చారు. మొత్తం ఈ పుష్కర ఏర్పాట్లకు కనీసం రు.20 లక్షలైనా అయివుంటుందని ఆనధికార అంచనా ఇందులో పోలీసుశాఖ ఆరోగ్యం, పి. డబ్ల్యు. తదితర ప్రభుత్వ శాఖలకే అత్యధికం ఖర్చుఅయి వుంటుంది. ప్రజలకు సౌకర్యాలు కల్పించడంలో అధికారులు ఆప్రమత్తంగానే పనిచేసినట్లు చెప్పబడుతూంది. ఒకటీ అరా తప్ప ప్రమాదాలు ఎక్కువ ఏమీ జరగలేదు. ట్రాఫిక్ నిబంధనలు, మార్పులు "పిచ్చిపుచ్చిరింది. తలకు రోకలి చుట్టు" అన్నవిధంగా ఉన్నాయను కోండి! ఆర్. టి. సి. బస్‌లు హూనం హూనం అయిపోయాయి.

మామూలు రోజుల్లో, రైలు బళ్ళు క్రిక్కిరిసి పోయి నానా అవస్థలుపడినా, ప్రజలు గోడు వినిపించుకోని రైల్వేశాఖవారు పుష్కరాలకోసం ఎంతో ఉదారంగా అదనపు రైలు బళ్ళు నడిపించారు. అదనపు బోగీలు వేశారు.

పుష్కరం పేరు చెప్పి విజయవాడ నగర పరిశుభ్రత, రోడ్లు బాగుపేత ఇరుగుతుందేమో నని ఆశించినవారికి ఆశాభంగమే కలిగింది.

పుష్కరాలకు ఇంత జనసమూహం వచ్చినప్పుడు పారిశుధ్యం, తదితర శ్రేయస్సులు, వ్యాధులు రాకుండా తగు ముందు చర్యలు తీసుకోవలసింది. సందే

విజయవాడలో 4 గురు ఉద్యోగుల తొలగింపు: వాకౌట్, అసమ్మతి ప్రదర్శన

విజయవాడ, అక్టోబరు 23

నేడిక్కడ విద్యుత్ రివెన్యూ కార్యాలయంలో 4 గురు అత్యవసర లోయర్ డివిజన్ గుమస్తాలను ఉద్యోగంనుంచి హఠాత్తుగా తొలగించినవార తెలుసుకొన్న విద్యుత్ రివెన్యూ ఉద్యోగులు వాకౌట్ చేసి కార్యాలయం ఎదుట అసమ్మతి ప్రదర్శనలు జరిపారు.

ఈ ప్రదర్శన నేటి మధ్యాహ్నం 11.30 గంటల నుంచి 12 గంటల వరకు సాగింది. ఈ వాకౌట్, ప్రదర్శనలో ఎక్సిక్యూటివ్ విభాగం ఉద్యోగులు, స్త్రీలు కూడా పాల్గొన్నారు.

ఈ నెల 19 వ తేదీన కొవ్వూరులో 3 మంది అత్యవసర లోయర్ డివిజన్ గుమస్తాలను ఉద్యోగాల నుంచి పూర్తిగా తొలగించారు.

ఆంధ్ర ప్రాంతంలోని విద్యుత్ రివెన్యూ కార్యాలయాలలోని ఉద్యోగులు సెప్టెంబరు 2 వ తేదీ నుంచి నిబంధనల మేరకే పని ఉద్యమాన్ని సాగిస్తున్నారు. అదనపు పని భారాన్ని తొలగించవలసిందిగా డిమాండ్ చేస్తూ ఉద్యోగులు ఈ కార్యక్రమాన్ని తలపెట్టారు.

విద్యుత్ బోర్డు అధికారులు సమస్యను పరిష్కరించేబదులు, పగసాధింపు చర్యలకు పూనుకొన్నందుకు ఉద్యోగులు తీవ్ర అసమ్మతిని తెలుపుతున్నారు.

భీమవరంలో

భీమవరం, అక్టోబరు 23

గత 55 రోజులుగా నిబంధనల మేర కే పని ఉద్యమం కొనసాగిస్తున్న భీమవరం ఎలక్ట్రిసిటీ ఉద్యోగులు బోర్డు చైర్మన్ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా ఈ నెల 25 నుండి పని నిలుపుదల సమ్మె చేయాలని నిర్ణయించారు. ఉద్యోగుల సమ్మెను పరిష్కరించటంలో బోర్డు చైర్మన్ విఫలమయితే నిరవధిక సమ్మెను చేయాలని ఈరోజు సమావేశమైన ఉద్యోగులు నిర్ణయించారు.

బోర్డు చైర్మన్ చర్యలకు నిరసనగా ఈనెల 25, 26 తేదీలలో తొలగించబడిన ఉద్యోగులు హైదరాబాద్‌లో ధర్నా జరపాలని కూడా నిర్ణయించారు.

పంజాబ్‌లో ఐక్య సంఘటనఏర్పాటుకు జనసంఘ్ విఘాతం

చండీఘర్, అక్టోబర్ 23

పంజాబ్‌లో బలమైన ఐక్య సంఘటనను ఏర్పాటు చేసేవిషయంలో జనసంఘ్ ప్రతిష్టంభన తెచ్చిపెడుతున్నదని రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ విమర్శించింది.

కనీస కార్యక్రమాన్ని రూపొందించుకోకుండ, కమ్యూనిస్టుపార్టీ మినహా మిగతా పార్టీలతో ఏర్పాటుచేసే ఐక్యసంఘటన నిరర్థకమైనదని రాష్ట్రకమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ అవతార్‌సింగ్ మల్‌హోత్రా నేడు విడుదలచేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ఐక్యసంఘటనను రూపొందించేందుకు కమ్యూనిస్టుపార్టీ 3 రకాల సూచనలను చేసిందని కమ్యూనిస్టుపార్టీ నాయకు లొకరు యు. యన్. ఐ. విలేకరికి తెలియచేశారు.

వంజాబ్ జనసంఘ్‌పార్టీ నాయకుడు శ్రీ జగదేవ్‌ప్రకాశ్ నేడు ఐక్యసంఘటన నాయకులు శ్రీ గుర్నా ం సింగ్‌తో చర్చలు జరిపారు. ఐక్య సంఘటన కనీస కార్యక్రమాలను మార్పు చేయవలసిందిగా కమ్యూనిస్టు పార్టీ చేసిన డిమాండ్‌పై ప్రధానంగా చర్చలు జరిగినట్లు తెలుస్తుంది. కనీస కార్యక్రమం ప్రకారం కమ్యూనిస్టు పార్టీతో తమ పార్టీ కలసి పనిచేయదని శ్రీ ప్రకాశ్ యు. యన్. ఐ. విలేకరికి తెలియచేశారు.

ప్రపంచ మార్కెటులో భారతఉత్పత్తులపై పరిశీలన

బొంబాయి, అక్టోబరు 23

భారతదేశ ఉత్పత్తులను ప్రపంచ మార్కెటులోకి ప్రవేశపెట్టేందుకుగల అవకాశాలను పరిశీలించాలని జాతీయ ఆర్థిక పరిశోధన సమితి నిర్ణయించిందని సమితి డైరెక్టర్ - జనరల్ శ్రీ భూత లింగం నేడు తెలియజేశారు.

భారతదేశ ఉత్పత్తులను అధికంగా ఎగుమతి చేయటం ద్వారా నిదేశీహరక్రద్రవ్యాన్ని ఎక్కువగా సంపాదించేందుకుగల అవకాశాలను పరిశీలించేందుకు సమితి మొట్టమొదటిసారిగా ఈ తరహా పరిశీలనను పూనుకున్నదని పత్రికా విలేకరులతో ప్రసంగిస్తూ శ్రీ భూతలింగం అన్నారు. దేశంలోని వివిధ ఆదాయపు గ్రూపుల ప్రజలు ఏ విధంగా వ్యయం చేస్తున్నది కూడ పరిశీలించేందుకు ఆర్థిక పరిశోధన సమితి మరొక పరిశీలన కార్యక్రమాన్ని చేపట్టిందని ఆయన తెలియచేశారు.

హత్యకేసులో నిందితుని మృతి

పోలీసు కాల్పుల ఫలితంగా

హైదరాబాద్, అక్టోబరు 23

అనంతపురం జిల్లా తలుపుల గ్రామంలో పోలీసుల కాల్పుల ఫలితంగా హత్యనేరంలో నిందితుడైన ఒక వ్యక్తి యీ నెల 21న మరణించాడని యిక్కడకు అందిన అధికార సమాచారంద్వారా తెలిసింది.

నిందితుడు మరో 8 మందితోకలసి, శవపరీక్షకు తీసుకొనిపోతున్న కొండయ్య అనే ఒక వ్యక్తి బౌతికకాయాన్ని యెత్తుకొని పోవడానికి ప్రయత్నించగా ఆ బౌతికకాయం వెంటపోతున్న పోలీసులు కాల్పులు జరిపారు, ఫలితంగా ఒకరు అక్కడికక్కడే చనిపోయాడు. చనిపోయినవ్యక్తిపేరు రామన్న.

ఫిలిప్పీన్స్‌తో దౌత్యసంబంధాలు తెగతెంపులు?

మలేషియా నిర్ణయం

కౌలాలంపూర్, అక్టోబరు 23

ఫిలిప్పీన్స్‌తో దౌత్యసంబంధాలు త్రెంచుకోవడానికి మలేషియా నిర్ణయించింది.

సాబావివాదంపై ఉభయ దేశాల మధ్య రగడ సాగుతున్నవిషయం పాఠకులెరిగినదే.

మలేషియా మంత్రివర్గం యీమేరకు నిర్ణయం చేసినట్లు తెలుస్తున్నది.

భీమవరం — అమలాపురంలమధ్య ఆర్. టి. సి. బస్

భీమవరం, అక్టోబరు 23

భీమవరం - అమలాపురంల మధ్య ఆర్. టి. సి. ప్రవేశపెట్టిన నూతన బస్ రూట్‌కు ఈ నెల 16 వ తేదీన భీమవరం మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీ వంపన చంద్రశేఖరరావు ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ప్రసంగిస్తూ ప్రజల సౌకర్యార్థమై భీమవరం - కాకినాడ, భీమవరం - రాజమండ్రిమధ్య అదనంగా బస్సులను ఏర్పాటుచేయవలసిందిగా, ఆర్. టి. సి. అధికారులకు శ్రీ చంద్రశేఖరరావు విజ్ఞప్తి చేశారు.

భీమవరంలో అగ్నిప్రమాదం

భీమవరం, అక్టోబర్ 23

భీమవరం ఒకటవ వార్డులో ఈరోజు అగ్ని ప్రమాదం జరిగి దాదాపు 4000 రూపాయల విలువగల కరెన్సీ, వెండి, బంగారం అగ్నికి ఆహుతయ్యాయి.

ఫైర్ ఆఫీసర్ శ్రీ యస్. అంజనేయులు అధ్వర్యాన అగ్నిమాపక దళాల వారు అగ్ని ప్రమాదస్థలానికి చేరుకుని, మంటలను అదుపులో పెట్టారు.

సమ్మెలను నిషేధించాలట

కార్మిక మంత్రిత్వ కార్యదర్శి ప్రలాపాలు

బెంపెడ్‌పూర్, అక్టోబరు 23

కొన్ని ఇతర దేశాల్లోవలెనే ప్రభుత్వ ఉద్యోగాల్లో నియమింపబడిన వాడు సమ్మె చెయ్యకుండా నిషేధం విధించాలనీ, అదే సమయంలో వివాదాల్ని నిర్ణయం మధ్యవర్తిత్వానికి నివేదించాలనీ కేంద్ర కార్మికమంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ పి. సి. మాథ్యూ నేడు ఒక సూచన చేశారు.

నిబ్బంది నిర్వహణ, పారిశ్రామిక సంబంధాలపై అంతర్జాతీయ కార్మిక సంస్థ ఆసియా ప్రాంత గోష్ఠిని ప్రారంభిస్తూ మాథ్యూ పై సలహా చెప్పారు.

పౌర ఉద్యోగుల సమస్య మాత్రమే కాకుండా, ప్రభుత్వ, ప్రభుత్వ నిర్వహణలో గల పరిశ్రమలలో పనిచేసే కార్మికుల సమస్యను కూడా యిప్పుడు దేశం ప్రధానంగా ఎదుర్కొంటోందనీ కూడా ఆయన అన్నారు.

కొన్ని దేశాల్లో ప్రభుత్వ సంస్థలలో నియమింపబడిన ఉద్యోగుల సమ్మెలపై నిషేధం కలదని, స్వతంత్ర సంస్థలు, పారిశ్రామిక, వాణిజ్య సంస్థలకుఅట్టి నిషేధం వర్తించదనీ ఆయన అన్నారు.

తమ పాక్షిక ప్రయోజనాలను పెంపొందించుకునేందుకుగాను, జనాభాలోని ఒక భాగం చేతిలో మొత్తం జాతి జీవితం నాశనం కాకుండా చూడడం అవసరమని ఆయన చెప్పుకున్నారు.

కేరళలో ప్రభుత్వ ప్రెస్ ఉద్యోగుల సమ్మె

తిరువనంతపురం, అక్టోబరు 23

తిరువనంతపురం, ఎర్నాకులం, పోర్ట్‌నూర్, కన్ననూర్‌లలోని ప్రభుత్వ ముద్రణాలయాలలోని ఉద్యోగులు 1600 మందికి పైగా తమ కోర్కెల సాధనకై నిన్న ఉదయం నుండి నిరవధిక సమ్మె ప్రారంభించారు.

ఇతర కోర్కెలతోపాటు బోనసువెల్లింపు, శనివారం వేతనంపై శెలవును వాడుకోరుతున్నారు.

ఈ విషయాన్ని నిన్న శాసన సభలో లేవనెత్తగా ఉద్యోగుల కోర్కెలపై ప్రభుత్వపై ఖరిని వివరిస్తూ మంత్రి శ్రీ టి. కె. దివాకరన్ ప్రకటన చేశారు.

మంత్రి ప్రకటన తదుపరి ఈ విషయమై చర్చను స్పీకర్ నిరాకరించారు.

పారిస్ శాంతి చర్చలు తిరిగి వాయిదా

పారిస్, అక్టోబరు 23

వియత్నాం శాంతి చర్చలు తిరిగి నేడు జరిగాయి. ఇలా సమావేశం కావడం యిది 27 వసారి. తిరిగి వచ్చే వారం చర్చలు జరుపుతారు.

సమావేశానంతరం అమెరికా ప్రతినిధి హారిసన్ పత్రికలవారితో ప్రసంగిస్తూ దక్షిణ వియత్నాంలోని జాతీయ విముక్తిసంఘటనకు సంబంధించి గత సమావేశంలో ఉత్తర వియత్నాం ప్రతినిధులు ప్రస్తావించిన విషయాన్ని సరిగ్గా వివరించారని అన్నారు.

ఉత్తర వియత్నాం ప్రతినిధి

తదుపరి ఉత్తరవియత్నాం ప్రతినిధి వాన్‌దూయే పత్రికల వారితో ప్రసంగిస్తూ కొత్త ఏమీ లేదని అన్నారు.

జమ్ము శాసనమండలి ఎన్నికల బహిష్కరణకై జనసంఘ్ నిర్ణయం

జమ్ము, అక్టోబరు 23

జమ్ము సంబాయతీ సమితుల నుండి జరిగే జమ్ము, కాశ్మీర్ రాష్ట్ర శాసనమండలి ద్వైవార్షిక ఎన్నికలను బహిష్కరించాలని జమ్ము, కాశ్మీర్ రాష్ట్ర జనసంఘ్ పార్లమెంటరీతీర్మ నిర్ణయించింది.

గత పదిసంవత్సరాలుగా ఎప్పుడూ జరగని సంబాయతీ ఎన్నికలద్వారా పోటీచేయటం వలన పరితం ఏమీపుండదని పత్రికా విలేకరులతో ప్రసంగిస్తూ రాష్ట్ర జనసంఘ్ కార్యదర్శి శ్రీ తిలక్ రాజ్‌శర్మ అన్నాడు. ఓటర్ల జాబితాలను నిజాయితీగ తయారుచేయటానికి ఎప్పుడు ప్రయత్నం జరగని ప్రాంతాల ఎన్నికలలో పాల్గొనటంవలన ఉపయోగం వుండదని అన్నాడు.

భీమవరం — అమలాపురంలమధ్య ఆర్. టి. సి. బస్

భీమవరం, అక్టోబరు 23

భీమవరం - అమలాపురంల మధ్య ఆర్. టి. సి. ప్రవేశపెట్టిన నూతన బస్ రూట్‌కు ఈ నెల 16 వ తేదీన భీమవరం మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీ వంపన చంద్రశేఖరరావు ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ప్రసంగిస్తూ ప్రజల సౌకర్యార్థమై భీమవరం - కాకినాడ, భీమవరం - రాజమండ్రిమధ్య అదనంగా బస్సులను ఏర్పాటుచేయవలసిందిగా, ఆర్. టి. సి. అధికారులకు శ్రీ చంద్రశేఖరరావు విజ్ఞప్తి చేశారు.

మరో అయిదేళ్ల పాటు ముల్కీ నిబంధనల పొడిగింపు: కేంద్రాన్ని కోరటానికి రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం

హైదరాబాద్, అక్టోబరు 24

1969, మార్చి 21 వ తేదీతో రద్దు కాబోతున్న "ప్రాంతీయ నివాసానికి సంబంధించిన 1959, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వోద్యోగ నియమాలను" "ఆఖరి మారుగా" మరో అయిదు సంవత్సరాల పాటు పొడిగించవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరాలని రాష్ట్ర మంత్రి వర్గం నిన్న యిక్కడ నిర్ణయించింది.

పార్లమెంటు చేసిన చట్టం మేరకు మొట్టమొదటి సారిగా 1959 లో అమల్లోకి వచ్చిన యీ నియమాలు అయిదేళ్ళపాటు మాత్రమే అమల్లో ఉండవలసివుంది. అయితే, వాటిని 1964 లో మరో అయిదేళ్ళపాటు పొడిగించటం జరిగింది. ఈ నియమాల ప్రకారం ఉద్యోగానికి దరఖాస్తు పెట్టుకునే ఏ వ్యక్తి అయినా, దరఖాస్తుతేదీకి సరిగా ముందు 15 సంవత్సరాలపాటు తెలంగాణా ప్రాంతంలో నివసించి యుండాలి.

సెక్రటేరియట్‌కు సంబంధించిన ఉద్యోగాల్లోగాని, జంటనగరాల్లోని వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన ప్రధాన కార్యాలయాల్లోగాని ఉన్న ప్రతి మూడు ఖాళీల్లోనూ రెండవ ఖాళీని భర్తీ చెయ్యటానికీ; తెలంగాణా ప్రాంతంలోని నాన్‌గెజెటెడ్ ఉద్యోగాల్లో ప్రతి మూడు ఖాళీల్లోనూ ప్రతి రెండవ ఖాళీని డైరెక్టు రిక్రూట్‌మెంట్ పద్ధతిలోనింపటానికీ; తహశీల్దారుఉద్యోగాలను భర్తీచెయ్యటానికీ, తెలంగాణా ప్రాంతంలో రు. 300/- లకు మించని నెలసరి జీతంగల స్థానిక సంస్థలకు సంబంధించిన ఉద్యోగాలన్నింటికీ-యీ నియమాలు వర్తిస్తాయి.

మంత్రివర్గ సమావేశానికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అధ్యక్షత వహించారు.

మంత్రివర్గ నిర్ణయంపట్ల ఎన్. జి. వో.ల హర్షం

తెలంగాణా ప్రాంత ఎన్. జి. వో. సంఘాధ్యక్షుడు శ్రీ కె. ఆర్. ఆమోస్ మంత్రివర్గ నిర్ణయంపట్ల తన హర్షాన్ని ప్రకటించారు.

తెలంగాణా ప్రాంతానికి చెందిన ఉద్యోగులకు రక్షణ కల్పించే విషయంలో మంత్రి వర్గం అనుకూలనిర్ణయాన్ని తీసుకున్నందుకు మేము సంతోషిస్తున్నాం. మొత్తం ఉద్యోగుల సర్వీసు సమస్యలన్నీ, అందులోనూ ముఖ్యంగా తెలంగాణా ఉద్యోగ సర్వీసులపట్ల ముఖ్యమంత్రి చూపిన ఉదార వైఖరికి మేము హార్దికంగా కృతజ్ఞులం.

"సర్వీసుల సమీక్షణానికి మేము వ్యతిరేకంకాదని తెలియ చెయ్యగోరుతున్నాం. వెనుకబడిన తెలంగాణా ప్రాంతానికి సంబంధించిన సర్వీసు సమస్యలు ఒకమారు పరిష్కారమై పోయాయంటే, అప్పుడిక మేము 1956 లో వలెనే, ఎటువంటి పరిష్కారానికైనా సంసిద్ధులమే. 1956లో గాని, అటు తర్వాతగాని ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల సర్వీసుల ఏరీనానికి మేమెన్నడూ మాట మాత్రంగానైనా వ్యతిరేకత తెలియయుండలేదని ఖచ్చితంగా చెయ్యగోరుతున్నాం. ఆంధ్ర - తెలంగాణా సర్వీసుల సంలీనానికి యీ నాటికీ మేము అనుకూలురమే''.

తెలంగాణాప్రాంత ఎన్. జి. వో సంఘ కార్యనిర్వాహకవర్గం పరిష్కారులను నింహావలోకనం చెయ్యటానికై సమావేశం సమావేశం అవుతుందని తెలుస్తోంది.

ఉద్యోగ నిబంధనల పొడిగింపుకైడిమాండ్

టీచర్సు యూనియన్‌చే

హైదరాబాదు, అక్టోబరు 23

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగ నిబంధనలు (నివాస అవసరాలు) మరో 10 సంవత్సరాల పాటు పొడిగించవలసిందిగా ప్రదేశ్ టీచర్సుయూనియన్ నిన్న నిక్కడ డిమాండ్ చేసింది.

తెలంగాణాలో పనిచేస్తున్న నాన్ ముల్కీ ఉపాధ్యాయుల సమస్యపై యూనియన్ దృక్పథాన్ని వివరిస్తూ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డికి యూనియన్ ప్రతినిధివర్గం ఒక మెమొరాండాన్ని సమర్పించింది. ప్రతినిధివర్గానికి టీచర్సు యూనియన్ ఉపాధ్యక్షులు శ్రీ డి. రాజన్న, ప్రధాన కార్యదర్శి శ్రీ సి. రామప్రహ్మం నాయకత్వం వహించారు.

వివిధ పాఠశాలలలో నాన్‌ముల్కీ ఉపాధ్యాయులను నియమించడం జరిగిందనీ, వారి స్థానంలో క్రమేణా ముల్కీ ఉపాధ్యాయులను నియమించి, నాన్ ముల్కీ ఉపాధ్యాయులను ఆంధ్ర ప్రాంతపు పాఠశాలలలో నియమించాలనీ ఆ మెమొరాండంలో విజ్ఞప్తి చేశారు.

ముసిపాల్టీలకు ప్రభుత్వ సూచన

తిరువతి, అక్టోబరు 24

ప్రభుత్వం మంజూరు చేసిన నిర్దిష్ట ప్రయోజనాలకు కొన్ని గ్రాంటులను మునిసిపాలిటీలు వినియోగించుకోక పోవడమేకాక అలావాడని గ్రాంటులను మంజూరులేని యితర వనులకు మళ్ళించడం కొన్ని యితర సందర్భాలు కూడవున్న సంఘటనలు ప్రభుత్వ దృష్టికి తేబడినవని అట్టిలో పాలు జరగకుండా నివారించేందుకు ఎందుకైతే అయగ్రాంటులు వుద్దేశించబడినవో అందుకు మంజూరైన తేదీనుంచి ఏడాదిలోగా ఖర్చు చేయాలని మునిసిపాలిటీలకు ఆంధ్రదేశ్ ప్రభుత్వం ఆదేశించినది. గడువుపొడిగింపు అవసరమనుకుంటే నిర్ణీత వ్యవధిలోగానే ప్రభుత్వం నుంచి తగు అనుమతి పొందాలని తిరువతి మున్సిపాలిటీకి ప్రభుత్వం సూచించింది.

శ్రీమతి గంగాచలం మృతి

ఏలూరు, అక్టోబరు 24

పట్టణ కమ్యూనిస్టు నాయకులు శ్రీ మధ్యాహ్నపు హనుమంతరావు తల్లి శ్రీమతి గంగాచలం (వయస్సు 81 సం॥) ఈ నెల 16 వ తేదీన మరణించారు.

శ్రీమతి గంగాచలం 1942 సం॥నుండి కమ్యూనిస్టు పార్టీ కార్యకలాపాల్లో సహకరిస్తూ, పార్టీ నడిచ ఎంతో అభిమానాన్ని ప్రదర్శించుతూ వుండేవారు. (వి. వి. (

జాతీయవాది మేకల రాములు అస్తమయం

నూజివీడు, అక్టోబరు 24

కృష్ణాజిల్లా నూజివీడు వాస్తవ్యులు ప్రముఖ జాతీయవాది శ్రీ మేకల రాములు అక్టోబరు 18 న చనిపోయారు. వీరికి భార్య ఐదుగురు కుమార్తెలు కలరు.

సాయంత్రం 6 గంటలకు స్థానిక కళాశాల అవరణలో సంతాపసభ జరిగింది.

సభకు శ్రీ మేకా విద్యుత్‌కుమార్ అప్పారావు అధ్యక్షత వహించారు. సభలో కాంగ్రెసు, కమ్యూనిస్టు, జనసంఘ్ నాయకులు రాములు చేసిన సేవాతత్పరతను ప్రశంసించారు. వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు.

కేంద్ర నాయకులతో శ్రీ జయప్రకాశ్ భేటీ

కాశ్మీర్ సమస్యపై

న్యూఢిల్లీ, అక్టోబరు 23

కాశ్మీర్ ప్రత్యేక ప్రతిపత్తికి కానుచేసిన ప్రతిపాదన భారత రాజ్యాంగ పరిధిలో ఉన్నదా? లేదా? అనే విషయాన్ని పరిశీలించవలసిందిగా కోరుతూ కేంద్ర ప్రభుత్వ నాయకులతో సర్వోదయ నాయకులు శ్రీ జయప్రకాశ్ నారాయణ మొదటిదఫా చర్చలు జరిపారు.

నిన్న ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ, కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నిజలింగప్పతోనూ, నేడు హోంమంత్రి శ్రీ చావన్, ఆహార మంత్రి శ్రీ జగజీవనరాంతోనూ విడివిడిగా ఆయన చర్చలు జరిపారు.

ఈనెల 25 వ తేదీన ఉప ప్రధాని శ్రీమురార్జీదేశాయ్, కాంగ్రెసుఅధ్యక్షులనిజలింగప్పలతో రెండవదఫా చర్చలు జరుపుతారు.

కేంద్ర నాయకత్వం యేమి చేయాలని తాను వాంఛిస్తున్నదీ శ్రీ జయప్రకాశ్ చెప్పలేదు. అయితే శ్రీ షేక్ అబ్దుల్లాతో సంప్రదింపులను పునఃప్రారంభించడానికి కొన్ని చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

కాశ్మీర్‌కు స్వతంత్ర ప్రతిపత్తి కావాలని శ్రీ షేక్ అబ్దుల్లా చేస్తున్న డిమాండును ఆయన వ్యతిరేకిస్తున్నారు. అయితే తాను సదస్సులో వెలిబుచ్చిన అభిప్రాయాలను శ్రీ అబ్దుల్లా అమోదిస్తారనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేస్తున్నారు.

శ్రీ నిజలింగప్ప ప్రకటన

నిన్న శ్రీ జయప్రకాశ్ నారాయణతోతాను ప్రధానంగా జాతీయ సదస్సును గురించి చర్చించామని, తిరిగి ఈ నెల 25 వ తేదీన సంప్రదింపులు సాగిస్తామని కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నిజలింగప్ప నేడిక్కడ పత్రికా విలేకరులతో అన్నారు.

శ్రీ బక్షి గులాం మహమ్మద్‌తోహాడ శ్రీ నిజలింగప్ప చర్చలు జరిపారు.

శ్రీ బక్షి తిరిగి కాంగ్రెసులో జేరే సూచనలు లేవని అయన ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

సోమగూడెం బొగ్గుగని కార్మికుల దురవస్థ

సోమగూడెం, అక్టోబరు 24

వెల్లంపల్లి డివిజన్‌లోని సోమగూడెం గని కాలనీలో సుమారు 4 వందల కుటుంబాల వారు నివసిస్తున్నారు. అడవిమర్యన కంపనీవారు క్వార్టర్లు నిర్మించి సంవత్సరమైనా, యిప్పటివరకు చెట్లు, పొదలు కొట్టించి శుభ్రం చేయించలేదు. మోకాలి ఎత్తున పెరిగిన చెట్లు, పొదలు, పుట్టలు, గుంటలలో విష కీటకాలకు నిలయమై, కుళ్ళి కంపుకొట్టుచున్న చెత్త, పెంటకుప్పలతో పరిసరాలు అనారోగ్యకరంగా వున్నాయి. చిన్న పిల్లలు ఇదుటికి రావడమే దుర్లభం. కార్మికులు, వారి భార్యా పిల్లలు తరచు జబ్బులతో బాధపడుతున్నా వైద్య సదుపాయాలు అందుబాటులో లేదు.

త్రాగడానికి మంచినీటి సదుపాయం లేదు. కాలనీకి కొంత దూరానా పారుతున్న అపరశుభ్రమైన కాలువ నీరు త్రాగవల్సి వస్తున్నది. పొదలు శుభ్రం చేయించాలనీ, తోటి పనివారిని నియమించి నిత్యం కాలనీ పరిశుభ్రం చేయించాలనీ, త్రాగునేటి ఏర్పాటు చేయించాలనీ, ఒక డిస్పెన్సరీ ఏర్పాటు చేయాలనీ, పిల్లల్ చేత్తు నిర్మించి మంచినీరు సప్లయి చేయాలనీ ఏడాది నుండి కార్మికులు మొరపెట్టుకుంటున్నా మేనేజిమెంటు ఇదిగో చేస్తాం, అదిగో చేస్తాం అంటున్నారేగానీ చేసింది ఏమీలేదు. అసంతృప్తి చెందియున్న కాలనీ కార్మికులు ఆందోళనకు సన్నద్ధమవుతున్నారు. పరిస్థితి విషమించకముందే మేనేజిమెంటు కార్మికుల కనీస అవసరాలను తీర్చవలసిన అవసరం వుంది.

దుర్గంధమైన పాలకొల్లు

నర్సాపురం, అక్టోబరు 24

పశ్చిమ గోదావరిజిల్లా పాలకొల్లులో ఇటీవల కురిసిన విపరీతమైన వర్షాలవల్ల పల్లపు ప్రాంతాలన్నీ వర్షపు నీటితో మునిగిపోయాయి. నీరుపోయే స్థితి లేకపోవుటవల్ల పట్టణం అంతా దుర్వాసనతోను, దోమలకు నిలయంగాను, తయారయ్యింది. పాత బస్ స్టాండ్ వద్దవున్న కక్కసు దొడ్లు దుర్గంధపూరితంగా వున్నాయి. కొత్త బస్‌స్టాండ్ పరిసర ప్రాంతం పబ్లిక్ పాయిఖానాగా తయారయింది.

పాలకొల్లు పెద్ద వర్తకవ్యాపార కేంద్రం. ప్రతి శనివారం పెద్ద సంత జరుగుతుంది.

మున్సిపల్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పట్టణంలోని అనారోగ్య పరిస్థితిని మెరుగు పర్చకపోతే అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం వున్నదని ప్రజలు భావిస్తున్నారు.

(వి. వి)

బాణాసంచాల ప్రేలుడువల్ల 183 గృహాల దగ్ధం

విశాఖజిల్లాలో

హైదరాబాద్, అక్టోబరు 23

విశాఖపట్టణంజిల్లా వెంకటేశ్వరపెట్టవద్ద సోమవారంనాటి రాత్రి బాణాసంచాల ప్రేలుడు ఫలితంగా 183 గృహాలు దగ్ధమయ్యాయి.

అగ్నిప్రమాదానికి గురైన వాటిలో సాయుధ రిజర్వు పోలీసుల, సిటీ పోలీసుల గృహాలున్నాయి.

పండుగ కానుకగా ముక్కిపోయిన బియ్యం

దీపావళి సందర్భంలో ఖమ్మం పట్టణ ప్రజల ఇక్కట్లు

ఖమ్మం, అక్టోబరు 24

చౌకడిపోలు పెట్టాలని కె. జి. బియ్యం 76 పైసలకు అమ్మాలని కమ్యూనిస్టు పార్టీ, తదితరులు ఎంతో ఆందోళన జరపడం మహజర్లు, మెమోరాండాలు, నిరసన ప్రదర్శనలు జరిపి కలెక్టరు దృష్టికి తేబడింది. ప్రజల ఆందోళనను యీ జిల్లా కలెక్టరు ఏ మాత్రం చెవిని పెట్టినట్టుగా తోచుటలేదు. రేటు తగ్గించే విషయంలోగాని, రేషన్ పెంచేందుకుగాని ఆయన ఏ మాత్రం ఇష్టగించలేదు. చివరకు చేసిందేమనగా పేదవారు తినే బియ్యం రేటును 80 పైసల నుంచి 90 కి పెంచుతూ, 107 పైసల బియ్యాన్ని 106 చేశారు.

రేషన్ వారాని కొక్కసారి గాకుండా ప్రతి రోజూ యిచ్చే ఏర్పాటు చేశారు. కాని రేషన్ షాపులవారు వారంలో 2, 3 రోజులపాటు యివ్వడం తరువాత స్టాకు లేదనిచెప్పి మిగిలిన బియ్యాన్ని బ్లాక్‌మార్కెట్టులో అమ్మడం పరిపాటైపోయింది. ఈ విషయాన్ని ఎన్ని సార్లు అధికార్లదృష్టికి తెచ్చినా పట్టించుకోనక పోవడంచూస్తే బ్లాక్‌మార్కెటు వ్యాపారంలో సివిల్‌సప్లయి అధికార్లకుకూడా వాటా వున్నట్టుగానే భావించవలసుతున్నది.

కొండనాల్కకు మందువేస్తే

కొండ నాల్కకు మందు వేస్తే ఉన్న నాల్క ఊడిపోయిన సామెతగా బియ్యంరేటు తగ్గించమని ప్రజలు ఆందోళన సాగించగా అది తగ్గకపోగా దీపావళి కానుకగా రేటును 106 పైసలనుంచి 111 పైసలకు పెంచుతూ రేషన్ షాపుల వారికి తాకీదులు పంపారు. ఇలా ఇవ్వబడే బియ్యం కూడా ముక్కిపోయి అనేక కీటకాలతో నిండి వుంటున్నవి. యింకా ముతక బియ్యం విషయం మరీ దారుణంగా వుంది. వాటిని 89 నుంచి 90 పైసలకు పెంచడమేగాక అవి ఏమాత్రం తినడానికి యోగ్యంగాకుండా వుంటున్నవి.

పంచదార పరిస్థితి

పంచదార పరిస్థితి మరీ దారుణంగా తయారైంది. కొందరు వ్యక్తులు తరిగిన కుటుంబానికి సెలకు 2 కేజీలు యిచ్చేట్టుగా రేషన్ కార్డులు యిచ్చారు. కాని పంచదార పైన పాక్షికంగా కంట్రోలును తొలగించిన తరువాత దాన్ని సగానికి తగ్గించి ఒక్కకేజీ మాత్రమే యిస్తున్నారు. మిగిలా సరుకంతా బజారులో కేజీ 3.60 నుంచి 4 రూపాయల దాకా అమ్ముతున్నారు.

హైదరాబాదు, అక్టోబరు 23

ఒక చెన్నుల కంపెనీని వారు తయారు చేసిన ఒక రకం చెన్నులకు అలీబాబా అని పెట్టిన పేరును మార్చివేయాల్సిందిగా భారత ప్రభుత్వం కోరింది. కేంద్ర పారిశ్రామిక కాలివృద్ధి మంత్రి శ్రీ రమునాథరెడ్డి ఈ విషయాన్ని రాజా అభాముజాహిద్ అలీ ఆయనకు ఇక్కడ తెలియజేశారు.

EDUCATIONAL

Account test Andhra Pradesh Questions/Answers; Summaries are available for; - Subordinate officers: Parts: I; II; Executive officers: P.W.D. Zilla Parishad tests; Revenue test Part I; and Criminal judicial tests (All Parts).

Apply ACCOUNT TEST INSTITUTE, MADRAS-8"

టెండరు నోటీసు

పశ్చిమ గోదావరిజిల్లా తణుకు గ్రామ పంచాయితీకి కావలసిన యీ దిగువ సామాన్లు సప్లయిచేయుటకు ది 5—11—1968 తేదీ సాయంత్రం 4 గంటలవరకు, సదరు పంచాయితీ స్పెషల్ ఆఫీసరు వారిచేగాని, వారిచే నియమింపబడిన మరియొకరిచేగాని, పంచాయితీ ఆఫీసునందు, నీటు వేయబడిన టెండర్లు స్వీకరింపబడును. మరియు అదేరోజున హాజరైన టెండరుదార్ల సమక్షమున సాయంత్రం 4.30 గంటలకు టెండర్లు తెరువబడును. మిగిలినవివరములు పంచాయితీ ఆఫీసు పనిచేయు వేళలందు తెల్సుకొనవచ్చును.

వ. నెం.	వివరము	ధరావతు సొమ్ము
1.	1968-69 సంవత్సరమునకు కావలసిన ఎలక్ట్రికల్ లైటింగు సామానులు సప్లయిచేయుటకు	రూ. 100—00
2.	1968-69 సంవత్సరమునకు కావలసిన కిరసనాయిలు దీపములు సామానులు సప్లయిచేయుటకు	రు. 50—00
3.	ట్రాక్టరుకు కావలసిన పైప్లు, ట్యూబులు వగైరా సామాన్లు సప్లయిచేయుటకు	రు. 50—00
4.	డంపి లెవెలింగు ఇన్‌స్ట్రుమెంటు సప్లయిచేయుట	రు. 20—00
5.	ఆఫీసుకు కావలసిన ఫర్నిచరు (గ్రోడెజ్ కంపెనీవి) సప్లయిచేయుటకు	రు. 20

హైద్రాబాద్‌లో అంతర్ రైల్వే ఫుట్‌బాల్ పోటీలు

హైద్రాబాదు, అక్టోబరు 23

ఈ సంవత్సర అంతర్ రైల్వే ఫుట్ బాల్ టోర్నమెంట్స్ దక్షిణ మధ్య రైల్వే అధ్వర్యాన అక్టోబరు 28 వ తేదీ నుండి యిక్కడ రైల్వే రిక్రియేషన్ క్లబ్ గ్రౌండ్స్ వద్ద ప్రారంభమవుతాయి.

ఈ టోర్నమెంట్‌లో పాల్గొనే రైల్వే టీములలో, జాతీయ, అంతర్జాతీయ అగ్రస్థాయికి చెందిన, అటగాళ్లు, అనేక ఒలింపిక్‌లలో ప్రాతినిధ్యం వహించిన అటగాళ్ళు వుంటారని, దక్షిణ మధ్య రైల్వే చీఫ్ అక్కౌంట్స్ అధికారి, జోనల్ స్పోర్ట్స్ కౌన్సిల్ చైర్మన్ అయిన శ్రీ ఎం. ఎ. అహ్రూఫ్ పత్రికలవారితో నేడిక్కడ అన్నారు.

ఈ రైల్వే రిక్రియేషన్ క్లబ్‌లో 5,000 మంది ప్రదర్శకులకు సరిపడు వర్మ నెంట్ గ్యాలరీ, మరి 5,000 మందికి తాత్కాలిక రాతి గ్యాలరీ ఏర్పాటుచేయబడ్డాయని అయన అన్నారు.

క్వార్టర్ ఫైనల్స్ వరకు గ్యాలరీ, కుర్చీలకు ప్రవేశరుసుము 30, 60 పైసలు, క్వార్టర్ ఫైనల్స్ నుండి ఫైనల్స్‌కు 50 పైసలు వుంటుంది.

గ్యాలరీ, కుర్చీలకు సీజన్ టికెట్‌లు, రు. 3, రు. 6 చొప్పున వుంటాయి.

క్రీడాకారులందరకు ప్రత్యేక బస్ సౌకర్యాలను ఎ. పి. ఎస్. ఆర్. టి. సి. ఏర్పాటు చేసింది.

ప్రజాసేవాదళ శిక్షణ శిబిరం

భీమిలి తాలూకా కమ్యూనిస్టు సమితిచే

విశాఖపట్టణం, అక్టోబరు 23

విశాఖజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ నిర్ణయంమేరకు భీమిలి తాలూకాలో నవంబరు 20 న జరిగే ప్రజాసేవాదళ శిక్షణశిబిరానికి ఏర్పాట్లు చేసేందుకు భీమిలి తాలూకా కమ్యూనిస్టు సమితి సమావేశం నిర్ణయించింది. శ్రీ గిడుతూరి నరసింహులు అధ్యక్షతన నిన్న ఈసమావేశం జరిగింది. ఈ కేంద్రంలో 35 మంది వాలంటీర్లకు శిక్షణ యివ్వబడుతుంది. ఈసమావేశంలో జిల్లా కార్యవర్గసభ్యులు శ్రీయుతులు వెలగా వీరభద్రరావు గుడుమూర్తి హాజరయ్యారు. వీరభద్రరావు జిల్లా కార్యవర్గ నిర్ణయాలను వివరించారు. గుడుమూర్తి పార్టీ నిర్వహించబోయే ప్రజాసేవాదళ శిక్షణ ప్రాముఖ్యతను, ఆశయాలను వివరించారు. జెకోస్లొవేకియా ఘటనలను కూడా వివరించారు. తర్వాత తాలూకాసమితి కార్యదర్శి శ్రీ రామానాయుడు కన్వీనరుగా ఆహ్వానితో ఒక కమిటీని, శిబిరం ఏర్పాట్లు చేసేందుకు సమితి ఎన్నుకుంది.

ఒలింపిక్ పతకాల వివరాలు

మెక్సికో, అక్టోబరు 24

11 వ రోజు ఒలింపిక్ పోటీలు ముగిసేసరికి వివిధ దేశాలకు లభించిన స్వర్ణ, రజిత, కాంస్య పతకాలవివరాలు యిలా వున్నాయి :

దేశాలు	పతకాలు		
	స్వర్ణ	రజిత	కాంస్య
అమెరికా	35	22	24
సోవియట్ - యూనియన్	15	18	16
ఫ్రాన్స్	7	1	4
తూర్పు జర్మనీ	5	4	5
హంగరీ	4	6	3
ఆస్ట్రేలియా	4	6	4
బ్రిటన్	4	4	3
జపాన్	4	2	1
జెకోస్లోవేకియా	4	1	1
పోలెండ్	4	0	7
పశ్చిమ జర్మనీ	3	7	7
కీన్యా	3	4	1
రుమేనియా	3	3	0
ఇటలీ	2	4	8
హాలండ్	2	3	1
ఇరాన్	2	1	2
స్వీడన్	2	1	2
టర్కీ	2	—	—
డెన్మార్క్	1	4	2
మెక్సికో	1	2	—
ఫిన్‌లాండ్	—	1	—
ఇథియోపియా	—	1	—
యుగోస్లావియా	—	1	—
న్యూజిలాండ్	1	—	2
బ్యూనిషియా	1	—	1
బల్గేరియా	—	3	1
ఆస్ట్రియా	—	2	1
క్యూబా, కెనడా	—	2	—
మంగోలియా	—	1	3
స్విట్జర్‌లాండ్	—	1	3
బ్రెజిల్, బెల్జియం	—	1	1
నార్వే, జమైకా	—	1	—
తైవాన్, అర్జెంటీనా	—	—	1

పేద సాగుదార్లకే బంచరాయి భూమి

ఖమ్మం రైతు సంఘ డిమాండ్

హైదరాబాదు, అక్టోబరు 23

ఖమ్మంజిల్లా మధిర తాలూకా బుచ్చిరెడ్డి పాలెంలోని బంజరు భూమిని భూమిలేని నిరుపేదలకు పట్టాలకు యివ్వడానికి జిల్లా రెవెన్యూఅధికారి అభ్యంతరం తెలిపినదృష్ట్యా, ఆ భూమిని యిద్దరు రాజకీయ బాధితులకు కట్టబెట్టరాదని ఖమ్మంజిల్లా రైతు సంఘం అభ్యంతరం తెలిపింది. ఆ భూమి నాగార్జున సాగర్ ప్రాజెక్టు ప్రాంతంక్రింద, నిషిద్ధ జాబితాలో వుందనీ, అందుచేత ఆ భూమిని పేదలకు యివ్వడానికి వీలులేదనీ జిల్లా రెవెన్యూ అధికారి లోగడ అభ్యంతరం తెలిపారు.

పై భూమిని రాజకీయ బాధితులకుయిస్తూ జారీచేసిన పట్టాలను రద్దుచేసి, లోగడ నిరాకరించిన బంజరు దరఖాస్తుదారులకు యివ్వవలసిందిగా డిమాండ్‌చేస్తూ జిల్లా రైతుసంఘ అధ్యక్షులు శ్రీ వాసిరెడ్డి సీతాపతి అక్టోబరు 20 న రాష్ట్ర రెవెన్యూమంత్రికి సమర్పించిన మెమొరాండంలో కోరారు.

పై గ్రామంలో 67, 71, 75, 84 నెంబర్ల క్రింద కొంత బంచరాయి భూమి కలదనీ, వాటిని పేద వ్యవసాయ కార్మికులకు యివ్వడానికి జిల్లా రెవెన్యూ అధికారి నిరాకరించారనీ ఆ మెమొరాండంలో తెలిపారు.

కాని వంగాయలపాటి శ్రీనివాసరావు, మైలవరపు సత్యనారాయణ అనే మధిరకు చెందిన యిద్దరు రాజకీయ బాధితులు అహూములపై కన్నుపైన, రాజకీయ పలుకుబడితో 84 నెంబరు క్రిందగల 8 ఎకరాల 12 కుంట్ల భూమిని నిషిద్ధ జాబితా నుండి తొలగించేట్లు చేశారని తెలిపారు.

ఇటీవలనే జిల్లాకలెక్టరు పై భూమిని పై యిద్దరు రాజకీయ బాధితులకు యివ్వడం జరిగింది.

వెంటనే రాజకీయ బాధితులకు పట్టాలు కివ్వబడిన పై బంజరాయి భూమిని స్వాధీనం చేసుకుని, లోగడ దరఖాస్తు పెట్టుకుని సాగు చేసుకుంటున్న పేద వ్యవసాయ కార్మికులకు యివ్వవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

విజయనగరం వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ ద్వితీయ వార్షికోత్సవం

విజయనగరం, అక్టోబరు 22

విజయనగరం నల్లీ వీధిలో వెయిట్‌లిఫ్టింగ్ అసోసియేషన్ ద్వితీయ వార్షికోత్సవం ఈ నెల 15 న జరిగింది. సభకు శ్రీ అప్పసాని అప్పన్నదొర అధ్యక్షత వహించారు.

అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ మద్దిల సూరప్పడు స్వాగతం చెప్పి, అసోసియేషన్ చేసిన కృషి, చేయవలసిన కృషిని వివరిస్తూ, వారికి వున్నటువంటి ఇబ్బందులను వివరించినారు. కార్యదర్శి శ్రీ మద్దిల సూర్యనారాయణ నివేదికను విపులీకరించినారు.

ఫిబ్రవరి 9 న బెంగాల్ ఎన్నికలు

న్యూఢిల్లీ, అక్టోబరు 24

ఫిబ్రవరి 9 లేక 16 తేదీల్లో బెంగాల్ శాసనసభ్యుల ఎన్నికలు జరగవచ్చు.

నవంబరు మొదటివారంలో పోలింగ్ తేదీని ఎంక్వైరీ కమిషనర్ ప్రకటించవచ్చు. అక్టోబరు 28 వ తేదీన పోలింగ్ ఆఫీసర్ల సమావేశం జరుగుతుంది.

సభలు - సమావేశాలు

పశ్చిమ గోదావరి జిల్లాలో నవంబరు 5,6 తేదీలలో జరుగనున్న తాలూకా రైతు విస్తృత సమావేశాల్లో శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు పాల్గొంటారు.

* * *

అనంతపురం జిల్లాలో నవంబరు 9, 10, 11 తేదీలలో జరుగనున్న తాలూకా రైతు విస్తృత సమావేశాలలో ప్రదేశ్ రైతు సంఘం ఉభయ కార్యదర్శులు శ్రీయుతులు పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, పూల సుబ్బయ్య, ప్రదేశ్ రైతు సంఘం కార్యవర్గసభ్యులు శ్రీ సదాశివన్ హాజరుకాగలరు.

* * *

కడపజిల్లాలో నవంబరు 12, 13 తేదీలలో జరుగు రైతుసమావేశాలలో శ్రీయుతులు పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, పూల సుబ్బయ్య పాల్గొంటారు.

* * *

కర్నూలుజిల్లాలో నవంబరు 14, 15, 16 తేదీలలో ఆళ్ళగడ్డ, గిద్దలూరు, ఎర్రగొండపాలెంలో జరుగనున్న రైతు విస్తృత సమావేశాలలో శ్రీయుతులు పూల సుబ్బయ్య, సదాశివన్ పాల్గొంటారు.

* * *

కృష్ణాజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గం అత్యవసర సమావేశం అక్టోబరు 26వ తేదీ వుదయం గం. 11 నుండి విజయవాడ పార్టీ కార్యాలయంలో జరుగుతుంది.

* * *

గుంటూరు ఏకాదండయ్య పంతులు హాలులో అక్టోబరు 26 వ తేదీ సాయంత్రం 5 గంటలకు ఆవుల గోపాలకృష్ణమూర్తి సంస్మరణసభ జరుగుతుంది.

* * *

చల్లపల్లి ఏరియా చెరకు ఉత్పత్తిదారుల మహాసభ ఇదివరలో ప్రకటించినట్లు 25-10-68 న కాక, 28-10-68 న చల్లపల్లి సినిమాహాలులో జరుగుతుంది.

శ్రీ తుమ్మల వెంకటరత్నం అధ్యక్షత వహిస్తారు. శ్రీ వై. వి. కృష్ణారావు ప్రారంభిస్తారు. శ్రీయుతులు చంద్ర రామలింగయ్య, మాలెంపాటి బాలభాస్కరరావు, కంఠంనేని అచ్యుతరామయ్యగారలు ప్రసంగిస్తారు.

ప్రభుత్వ పరిశ్రమల్లో కనీస వేతనాలు

సూత్రప్రాయంగా కేరళ ప్రభుత్వ అమోదం

తిరువనంతపురం, అక్టోబరు 24

కేరళ రాష్ట్రంలోని ప్రభుత్వ పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులకు అవసరాల ప్రాతిపదికపై వేతనాలివ్వాలని రాష్ట్రప్రభుత్వం సూత్రప్రాయంగా ఆమోదించిందని కేరళశాసన సభలో ప్రసంగిస్తూ కేరళ పరిశ్రమలమంత్రి శ్రీ టి. వి. థామస్ నేడు ప్రకటించారు.

కేరళ రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ పరిశ్రమల్లోనూ ప్రస్తుతం అమల్లో వున్న కార్మిక వేతనాల స్వరూపాన్ని పరిశీలించడానికై ఒక ప్రత్యేకాధికారి నియమించబడ్డాడు. ఆయన నివేదిక రాగానే, యిందుకు సంబంధించిన ప్రతినిధుల సమావేశాన్నొకదాన్ని జరిపి, ప్రభుత్వం అంతిమ నిర్ణయం తీసుకుంటుందని కూడా శ్రీ థామస్ తెలిపారు.

ఆర్థిక మంత్రి శ్రీ పి. కె. కుంజూ ఒక ప్రశ్నకు జవాబిస్తూ, ఐక్యసంఘటన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుండీ ఎయిడెడ్ స్కూళ్ళ ఉపాధ్యాయులతోబాటు ప్రభుత్వోద్యోగుల వేతనాలను, కరువు భత్యాన్ని పెంచినవలితంగా రు. 13.94కోట్లు అదనంగా ఖర్చయిందని చెప్పారు.

రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు అవసరాల ప్రాతిపదికపై కనీస వేతనాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయిస్తుందా అన్న ప్రశ్నకు శ్రీ కుంజూ జవాబిస్తూ యీ సమస్య అఖిలభారత స్థాయిలో పరిష్కరింపబడవలసినదని చెప్పాడు. ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించగలిగిన నీతిలో కేరళ ప్రభుత్వం లేదనికూడా అయన చెప్పారు.

రాష్ట్ర కార్మిక నాయకుడు ఆర్. టి. సి. నేషనల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సంఘ మాజీ అధ్యక్షుడు, సుప్రసిద్ధ రంగస్థల నటుడు శ్రీ ముమ్మినేని కుటుంబరావు కేన్సర్ వ్యాధితో మొన్న ఉదయం మృతిచెందారు.

అహారధాన్యాల దొంగ రవాణాకు సి. ఐ. వత్తాసు

కల్యాణదుర్గం తాలూకాలో

కల్యాణదుర్గం, అక్టోబరు 23

అహారధాన్యాలు నెలరోజులనుండి దొంగతనంగా లారీలపై, ఎద్దులబండ్లపై మైసూర్ రాష్ట్రానికి తరలించబడుతుండగా కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు, వాటిని ఆపగా, దురుద్దేశంతో కళ్యాణదుర్గం పోలీసు సర్కిల్ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్, కళ్యాణదుర్గం సబ్‌జైలు, ఉపసర్‌జైలు, సబ్‌జైలను తాలూకా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శిని అక్రమ నేరారోపణపై అరెస్టు చేశారు.

ఈ నెల 21వ తేదీ రాత్రి 15, 20 మంది రౌడీలు పూర్తిగా త్రాగి, కర్రలతో సాయుధులై, దొంగతనంగా ధాన్యాన్ని బండ్లపై రవాణా చేస్తున్నప్పటికీ వారిపై చర్యతీసుకోనలేదు.

కానీ అక్రమంగా రవాణాను అరికట్టేందుకై కాపలాకాస్తున్న 4 గురు వాలెంటీర్లను మాత్రం కళ్యాణదుర్గం పోలీసు సర్కిల్ యిన్‌స్పెక్టర్ అరెస్టు చేశారు.

ఈ వ్యవహారాలలో కళ్యాణదుర్గం సర్కిల్ యిన్‌స్పెక్టరు చేయి వున్నట్లున్నట్టు అయిందని టెలిగ్రామద్వారా, అర్జీద్వారా కలెక్టరుకు, సూపరింటెండెంట్‌కు తెలియజేశారు. అయినా యిప్పటివరకుఏలాంటిచర్య తీసుకోలేదు.

రోజురోజుకీ యీ సర్కిల్ యిన్‌స్పెక్టర్ చర్యలు శాంతిభద్రతలకు ప్రమాదకరంగా వున్నవి. ఈ సర్కిల్ యిన్‌స్పెక్టర్ చర్యలను వెంటనే విచారించనిచో తీవ్రమైన పరిస్థితులకు దారి తీయగలదు.

తూర్పు పాకిస్తాన్‌కు స్వతంత్ర ప్రతిపత్తి

పాక్ ప్రజల్లో బలపడుతున్న ఉద్యమం

న్యూఢిల్లీ, అక్టోబరు 24

పాకిస్తాన్ నుండి విడిపోయి, ప్రత్యేక స్వతంత్ర ప్రతిపత్తిగల రాష్ట్రంగా ఏర్పడాలన్న అభిప్రాయం తూర్పు పాకిస్తాన్ ప్రజల్లో నానాటికీ బలపడుతోంది.

ఢాక్కాకు చెందిన మాజీ శాసన సభ్యుడు శ్రీ పురిన్‌దే యీ విషయాన్ని వెల్లడించారు. 1964లో తూర్పు పాకిస్తాన్ అవామీలీగ్ ప్రకటించిన ఆరు కోర్కెల్లో ఒకటైన యీ కోర్కెపట్ల విశేష ప్రజాభిమానం కనిపిస్తోందని ఆయన వివరించారు.

1932 దరిమిలా మొత్తం 13 ఏళ్ళపాటు జైళ్ళలో మ్రగ్గిన శ్రీ దే పాకిస్తానుకు శాశ్వతంగా సలాంకొట్టి కొద్దివారాల క్రితం భారతదేశానికి వచ్చేశారు.

స్వతంత్ర ప్రతిపత్తిగల తూర్పు పాకిస్తాన్‌ను గురించి ప్రజలు బహిరంగంగా చర్చలు జరుపుతున్నారని ఆయన చెప్పారు.

అవామీలీగ్ ప్రధాన కార్యదర్శి షేక్ ముజీబుర్ రహ్మాన్ ప్రభృతులపై తూర్పు పాకిస్తాన్‌కు స్వతంత్ర రాష్ట్ర ప్రతిపత్తిని కోరుతున్నారన్న నేరంపై అగర్తలా కుట్ర కేసును నడుపుతున్న కారణంగా ప్రజల్లో యీ భావానికి విశేషవ్యాప్తి లభించిందని ఆయన అన్నారు.

తన దేశంపట్ల, ప్రజలపట్ల 20 ఏళ్ళపాటు భక్తి విశ్వాసాలతో మెలగిన తర్వాత భారత దేశానికి వచ్చేయ్యవలసి రావటం "విధీ వైపరీత్యం" కాక మరేమీకాదని ఆయన చెప్పాడు. "యుక్తాయుక్త పరిజ్ఞానం లోపించిన చోట అంధకారంలో తడుమాడుతూ కాలం గడపటం వృధా శ్రమ తప్ప మరేమీకాదు. ఆ దేశంలో యిప్పుడు యుద్ధం శాంతిగాను, స్వాతంత్ర్యం దాసిత్వంగాను, అజ్ఞానం బలంగానూ చలామణీ అవుతున్నాయి" అన్నారాయన.

శ్రీ దే ప్రధానమంత్రి ఇందిరా గాంధీని, తదితర కేంద్ర నాయకులనూ కలుసుకొని, పాకిస్తాన్‌లో అమల్లోవున్న అర్డినెన్సు ఫలితంగా తమ ఆస్తిపాస్తులను అమ్ముకోవాలని అల్పసంఖ్యాకుల దుస్థితిని గురించి తెలియజేశారు. పాకిస్తాన్‌లో అల్పసంఖ్యాక వర్గానికి చెందిన వారికి పాస్‌పోర్టులు కూడ లభించటంలేదని ఆయన వివరించారు.

తగిన సమయం అనన్నప్పుడు యీ సమస్యలను గురించి భారతదేశం పాకిస్తాన్‌తో సంప్రతింపులు జరుపుతుందని భారత ప్రధాని తనకు హామీయిచ్చిందని శ్రీ దే తెలిపారు.

మొత్తం 5.24 కోట్ల తూర్పు పాకిస్తాన్ జనాభాలో 90 లక్షలమంది హిందువులు -అంటే 20శాతం-ఉంటారని శ్రీ దే అంచనా వేశారు.

మైనారిటీలపట్ల వివక్ష

తూర్పు పాకిస్తానులో జీవిత రంగాలన్నింటిలోనూ అల్పసంఖ్యాక వర్గాలపట్ల ఘోరమైన వివక్ష ప్రదర్శింపబడుతోంది. పోలీసుశాఖ ఉన్నత పదవుల్లో అల్పసంఖ్యాక వర్గాలవారికి ప్రవేశమేలేదు. వారు చేసిన ఆరోపణలను పోలీసుశాఖ పట్టించుకోనే పట్టించుకోదని కూడా అయన వెల్లడించారు.

"అల్ప సంఖ్యాక వర్గాలు శత్రువులు ఏజెంట్లుగానూ, పాక్ శత్రువులుగానూ పరిగణింపబడుతున్నారు. ఈ నాడు హిందువులను బెదరగొట్టడానికి మత కలహాల అవసరం లేదు. పాకిస్తానులో బాటికన్న బాలానున్నతమైన ఉపాయాలనే మైనారిటీ వర్గాలను బెదరించడానికీ, పీడించడానికీ వాడబడుతున్నాయి, అని శ్రీ దే అల్పసంఖ్యాక వర్గాలవారి దుస్థితిని అభివర్ణించారు.

"ప్రస్తుత పాక్ ప్రభుత్వం, తూర్పు పాకిస్తాన్ గవర్నరూ కూడా హిందువులను తరిమెయ్యాలనే వాంఛిస్తున్నారు. తూర్పు పాకిస్తాన్ వేర్పాటు ఉద్యమానికి హిందువులు వెన్నెముకగా ఉండటమే ఇందుకు కారణం" అని శ్రీ దే చెప్పారు.

"తూర్పు పాకిస్తాను ప్రజల్లో కాశ్మీరు సమస్య అనే బూచి ఆసక్తి కలిగించటం మానివేసే సరికి, వారిలో ఉద్రేకాలను రెచ్చగొట్టేందుకై వరాకా బ్యారేజి బూచిని లేవనెత్తారు" అని కూడా శ్రీ దే చెప్పారు.

తూర్పు పాకిస్తానులో సంఘ సేవకులైనా, రాజకీయకార్యకర్తలైనా నిరంతరం నిఘా ఉంటోంది. "స్వతంత్ర ప్రతిపత్తికోసం జరిగే ఉద్యమం వేర్పాటు ప్రమాణాన్ని అందుకుంది" అని శ్రీ దే వివరించారు.

అవామీలీగ్ ఆరు కోర్కెలు

షేక్ ముజీబుర్ రహ్మాన్‌పై నేరారోపణ చెయ్యటానికి దారితీసిన పరిస్థితులను గురించి చెపుతూ అవామీలీగ్ ఆరు కోర్కెలను తూర్పు పాకిస్తాన్ గవర్నరు సహించలేక పోవటమే యిందుకు కారణమని శ్రీ దే చెప్పారు.

తూర్పు, పశ్చిమ పాకిస్తాన్లకు వేర్వేరు ద్రవ్య విధానాలుండాలి వేర్వేరు కరెన్సీ విధానాలుండాలని అవామీలీగ్ కోరుతోంది.

ఒకే కరెన్సీ ఉండాలన్నట్లయితే తూర్పు పాకిస్తాన్‌నుండి పశ్చిమ పాకిస్తాన్‌కు పెట్టుబడి ప్రవాహాన్ని అరికట్టాలని అవామీలీగ్ కోరుతోంది.

వయోజన ఓటింగు పద్ధతిపై ఎన్నికలు జరగాలనీ, పార్లమెంటరీ పద్ధతి ప్రభుత్వం ఏర్పడాలనీ అవామీ లీగ్ కోరుతోంది.

అవామీ లీగ్ ఆరు కోర్కెల ప్రకారం రక్షణ, విదేశాంగ వ్యవహారాలు మాత్రమే కేంద్ర ప్రభుత్వాధీనంలో ఉండాలి.

తూర్పు పాకిస్తాన్ సంపాదించుకున్న విదేశీ మారక ద్రవ్యంపై తూర్పుపాకిస్తాన్‌కే పెత్తన ముండాలి.

గాంధీ ప్రబోధనలద్వారా సమకాలికసమస్యలపరిష్కారం

రాజధానిలో సదస్సు ప్రారంభం

హైదరాబాదు, అక్టోబరు 23

గ్రామీణ స్థాయిలో సామాజిక సమైక్యత సాధించాలన్న గాంధీజీ ఆదర్శం ఇంకా మనకు ధ్యేయంగానే మిగిలి ఉన్నదని గుర్తించటం అత్యవసరం అని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ అన్నారు.

గాంధీజీ ప్రబోధాలు, నేటి సమస్యలకు వాటి ద్వారా పరిష్కారం అనే విషయంపై రెండురోజుల సదస్సుకు ప్రారంభోత్సవం చేస్తూ అయన పై విధంగా అన్నారు. రాష్ట్ర శత జయంత్యుత్సవ కమిటీ అధ్వర్యాన ఈ సదస్సు జరుగుతోంది.

సామాజిక పరివర్తనకై సమకాలీన సమస్యల పరిష్కారానికి గాంధీజీ ప్రబోధనలను నిర్మాణాత్మకంగా అవరణలో పెట్టాలని ముఖ్యమంత్రి ఉద్బోధించారు. సాధారణంగా మహాత్ములందరికీ ఆపాదించినట్టుగా 'దైవత్వాన్ని' అధిభౌతికత్వాన్ని గాంధీజీ ప్రబోధనలకుకూడా ఆపాదించకుండా వాటిని ఆచరణలో నిరూపించాలని ముఖ్యమంత్రి అన్నారు.

హరిజన సమస్యను ప్రస్తావిస్తూ నేడు కులాలమధ్య ఏర్పడుతున్న ఉద్రిక్తతకు గ్రామాలలో అభివ్యక్తితోబాటు పెరుగుతున్న సామాజిక అనైక్యతే కారణమని అయన అన్నారు.

ఈ ఉద్రిక్తతల వెనుకనున్న రాజకీయ శక్తులను జాగ్రత్తగా పరిశీలించాలని ఆ సమస్య పరిష్కారాన్ని గాంధీజీ సూక్తి అహింస ద్వారానే సాధించాలనీ అయన అన్నారు.

రాష్ట్ర విద్యామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు, ఉస్మానియా విశ్వవిద్యాలయానికి చెందిన రాజకీయశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ రషీదుద్దీన్‌ఖాన్, చరిత్ర విభాగాధిపతి డాక్టర్ జితేందర్‌సింగ్‌లు వివిధ విషయాలపై తమ అభిప్రాయాలను వెల్లడిచేసే వ్యాసాలను చదివారు.

8 ప్రభుత్వ కంపెనీలకు రు. 24 కోట్లు నష్టం

1966-67 సంవత్సరంలో

బొంబాయి, అక్టోబరు 23

ఎనిమిది బడా ప్రభుత్వ కంపెనీలలో 1965-66 లో పన్నులు మినహాయించగా రు. 4 కోట్లు లాభం రాగా, 1966-67 లో 23 కోట్లు నష్టం వచ్చిందని రిజర్వు బ్యాంకు సెప్టెంబరు బులిటెన్‌లో తెలియ జేసింది.

రిజర్వు బ్యాంకు గణాంక విభాగం, 73 ప్రభుత్వ కంపెనీల పనిని గురించి జరిపిన పరిశీలనలో పై విషయం వెల్లడైంది.

73 కంపెనీలలో 38 కంపెనీలు కేంద్ర ప్రభుత్వానికి, 35కంపెనీలు రాష్ట్ర ప్రభుత్వాలకు చెందినవి.

1966 - 67 కాలంలో ఈ బడా కంపెనీల ఉత్పత్తి విలువ, మొత్తం అమ్మకాలు గత దేడాదికన్న పెరిగాయి. అయితే గతంలో పెరుగుదల రేటు 25.7 శాతం ఎక్కువగా నున్నది.

బెంగుళూరులో పుస్తక ప్రదర్శన

బెంగుళూర్, అక్టోబర్ 24

నేషనల్ బుక్ ట్రస్ట్ అధ్వర్యాన జరిగే వారం రోజుల పుస్తక ప్రదర్శనకు మైసూర్ ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్రపాటిల్ నేడిక్కడ ప్రారంభోత్సవం చేశారు.

సంస్కృతిని, నాగరికతను, దూరానికి త్రోసివేసే హీనమైన అనాగరిక పుస్తకాలపై మోజుచూపే యిప్పటి యువకుల పై భారి చాలా భయంగా వుందని శ్రీ పాటిల్ అన్నారు.

3వ వారం ★ విజయవాడ - శ్రీనివాస్
2వ వారం ★ పాలకొల్లు - గజలక్ష్మి

పద్మకళ్.ఫిలింస్
రామరాజు
కంస్టమనకలర్
నేటి నుండి ఉదయం ఆటతో
విశాఖపట్టణం .... సరస్వతి
గుంటూరు .... శ్రీనివాస

ఆంధ్ర: జ్యోతి పిక్చర్స్ సీడెడ్: నవభారత్ కన్నడ: దివ్యదత్త మైసూరు: సుధాచిత్ర

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ఎడిటర్, ప్రింటర్ అండ్ పబ్లిషర్ : కాట్రగడ్డ రాజగోపాలరావు. ప్రధాన సంపాదకులు : వేమూలపల్లి శ్రీకృష్ణ. ముద్రణ : స్వతంత్ర ఆర్టు ప్రింటర్స్, విజయవాడ-4.